మూడవది గౌరవసభ్యులు చెప్పిందేమంటే dissent noteలో mainly calling attention అనేది Clause No 28 (1)లో పెట్టారు దానిలో ఏముందంటే పిలిచి మీరు ఈ పని సరిగా చేయటం లేదు ప్రజలకు ఉపయోగకరమయిన కార్యక్రమాలు తీసుకోవడం లేదని చెబుతే సరిపోతుందని, తర్వాత ఏమీలేదని చెప్పిన వారి మాట చాలా సబబుగా వుందని అంగీకరిస్తాను దానికైన Regional Committeeలో, Legislative Council Membersతో చర్చించుటకు అంగీకరించామని మనవిచేస్తూ దానికి ఏమన్నామంటే ఎట్లానూ Assemblyలో గౌరవసభ్యుడు calling attention notice ఇచ్చినప్పుడు దానికి సంబంధించిన మంత్రిగారు ఒక statement ఇవ్వాలి Statement అనేపదం ఇక్కడ చేసినటువంటి amendmentలో లేదు కాని explanation తప్పనిసరిగా ఇచ్చుకోవలసివుంటుందని మేము amendment చేశాము గౌరవసభ్యులు చెప్పిన note of dissentలో వున్న పదాన్ని, వారి అభిప్రాయాన్ని ఈ విధంగా స్వీకరించకలిగినందుకు నేను కూడా సంతోషిస్తున్నానని మనవి చేస్తున్నాను అయితే వారు ఏమన్నారంటే note to abide by it అన్నారు. ఒక suggestion చేసినంతమాత్రాన abide కావాలంటే కష్టం, abide చేయడం కాదుకాని – But to explain – ఆ పని చేయలేదు ఎందుకు చేసినాడు, ఆ రోడ్డు ఆట్లా ఎందుకు వేసినాడు, explain చేయడం జరుగుతుంది, next meetingలో – అయితే ప్రతి memberకు చెప్పడం అంటే practicalగా సాధ్యం కాదేమోనని next meetingలో తప్పనిసరిగా explanation executive authority ఇవ్వవలసి వుంటుందని clause provide

చేస్తున్నాము ఇది గౌరవ సభ్యులను తృప్తి పరుస్తుందని ఆశిస్తున్నాను ఇంకో సలహా వారు చెప్పారు - చాలా బాగుంది - ఏమన్నారంటే Clause 28 (2) లో - ఇప్పుడు 39 లో కూడా ఒక provision ఉంది ఎవరైనా record కావాలంటే ఇవ్వడానికి, నిరాకరించడానికి Executive Authority కి అధికారం వుంది Act లో ఉండేటటువంటి Page 50 లో Clause 39 లో ఏ మీటింగు అయినా ఏ సబ్-కమిటీ అయినా - పంచాయితీది - ఆనాడు వారి ఎజండా విషయాలకు సంబంధించి ఏ documents అయినా అడగడానికి, చర్చించుకోడానికి సంపూర్ణ అధికారము ఉందని చెప్పారు ఆది ఒకటి - ఆదీగాక, ఎవరైన మామూలుగా record అడిగినప్పుడు - మీటింగుకు పోయి ఆఫీసులో అడిగినప్పుడు - ఇది నేను చూపించనని Executive Authority అంటాడు దానికి ఇప్పుడున్న provision లో 28 (2) లో ఏమన్నామంటే writing లో కారణాలు చూపించి ఇందులో తప్పులేదనే మాట చెప్పారు, ఇది సరిపోతుందా అని వారు ప్రశ్నించారు ప్రభుత్వము ఆలోచన చేసినప్పుడు - తర్వాత వివిధ consultations లో ఈ విషయం మళ్లీ ఆలోచించాము నిజమే - ఇది సరిపోదు- ఇది మామూలుగా Executive Authority. కొన్ని పర్యాయాలు అన్యాయంగా అప్పుడు, పొరపాటున reject చేస్తే! నిజమే ఇది సరైన spirit కాదు, మా ఉద్దేశ్యం కాదు – దానికికూడా అతనికి అవకాశం ఇప్పించడానికి, Executive Authority ఏ కారణము అయినా చెబుతే అతను writing లో కారణాలు ఇవ్వాలి అడిగిన member పంచాయితీ Extension Officer కు, అయ్యా! ఈయన ఈ విధంగా చెప్పాడు ఇవి సరైన కారణాలు అనుకోవడంలేదని ఒక appeal పెడితే పంచాయతీ Extension Officer decide చేయవలసిన అవకాశంకూడా ఒకటి ఏర్పాటు చేయబడింది కాబట్టి ఇది immediate గా available గా ఉండేటటువంటి ఆఫీసరు ఎవరు అనిచెప్పి practical దృష్టితో చేసినటువంటి సవరణ - దీనివల్ల గౌరవ సభ్యులకు సంతృప్తి కలుగుతుందని ఆశిస్తున్నాను - మరొకవిషయం - Power to recall off members అనిచెప్పారు వారు చెప్పిన పదాలు అంత సంతృప్తికరంగా లేవు

"Once the Panchayats get themselves elected they develop an utter negligence" etc etc

మంచి పదజాలం, మంచి ధోరణి కాదేమోనని నాకుఅనిపిస్తుంది ఆమాటలు మనను గురించి ఎవరైనా అనగలుగుతారేమోననే భయంకూడ నాకువుంది అందుకని ఇవి అన్నీ మనము చెప్పుకోవడం అంత మంచిదికాదు పాపం వారు చాలా కష్టపడ్డారు - కాబట్టి వారిని ఆభినందిస్తున్నాను Western Germany Federation Article, Ice land Article, ఇవన్నీ వారు పాపం quote చేశారు ఇవన్నీ పెద్ద సిద్ధాంతాలకు సంబంధించినవి. వెనుకటికి కొన్ని పార్టీలు వీటిని ప్రధాన issuesగా చేసుకొని వారు recall of

సలహాలు ఇచ్చిన ఆలోచించడానికి చాల టైమ్ ఉన్నది. వారు ఇచ్చేటటువంటి సలహాలు practical గా చెబితే తప్పకుండా స్వీకరిస్తామనికూడ మనవి చేస్తున్నాను ఈ రకంగాచేసి ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి 20 వ మే వరకు కాక మే చివర వగైరా మనము పంచాయతీ ఎన్నికలు రాష్ట్రమందంతటా జరుపుకోడానికి అవకాశా లున్నా యని మనవి చేస్తున్నాను 1 వ జూన్ నుంచి 20 వ జూన్ వరకు, 20 వ జూన్ నాడు మనము రాష్ట్రములోని పంచాయతీ సమితుల ఎన్నికలు జరుపుకోవచ్చు జిల్లాలో 10, 12, 20, 30 పంచాయతీ సమితులు ఉండినచోట్లు మనకు తెలుసును దానినిబట్టి జిల్లా కలెక్టర్ డేట్ల సౌకర్యాలను దృష్టిలో పెట్టుకొని చేసుకోవడానికి బాగుంటుంది ఆరకంగా చేసుకొనేటప్పుడు 1 - 20 వరకు పంచాయతీసమితి ఎన్నికలన్నీ పూర్తి కావాలి 29 వ జూన్ - ఆనాడు - డైరీకూడా చూశాను ఆ డేట్ బాగున్నది సోమవారం అవుతుంది 29 వ జూన్ 29 వ జూన్ నాడు మనకు రాష్ట్రములో అన్ని జిల్లాపరిషత్తుల ఛైర్మన్ల ఎన్నికలు - ఛైర్మన్, డిప్యూటీ ఛైర్మన్ వగైరా ఎన్నికలు జరుపుకోవలసిన అవసరం ఉన్నది ఇదివరకు మీరు మంజూరు చేసినటువంటి ఆక్టులో 1-7-1964 వరకు ఉండేటటువంటి ఏ షరతులైతే పెట్టారో ఆపైన సీలింగ్ లోపలనే ఈ కార్యక్రమము అంతా నిర్వహించుకోవాలనే అభిప్రాయ ప్రభుత్వానికి ఉన్నదని నేను మీతో మనవి చేస్తున్నాను అందులో మీరు ఆ సలహాలిచ్చి సంపూర్ణముగా సహకరించి మీకువుండే పలుకుబడిని, ఉపయోగించి సహకారం చేస్తారని కూడ నేను విశ్వసిస్తున్నాను ఇక ఇందులో ఈ ఎన్నికలు జరిగేటప్పుడు దానికి ఎలక్షన్ మెషినరీ ఎట్లా ఉండాలనేదికూడ మనవిచేశాను R D. O ఆందరినికూడ ఎలెక్షన్ అధారిటీగా పెట్టాలి ఆ డివిజనల్ డిస్ట్రిక్టులలో ఎన్ని రెవిన్యూ డివిజన్స్ ఉన్నవో, ఆ డివిజన్స్‌ను యూనిట్స్‌గా పెట్టుకోవాలి వాటిలో ఈబ్లాక్స్ ఉంటాయి ప్రతిచోట ఒక ఎలక్షన్ ఆఫీసరు, 4 గ్రామాలకు, 4 పంచాయితీలకు, 8 పంచాయితీలకు సంఖ్యను బట్టి ఉంటుంది అక్కడవుండే Extension Officers ను పెడతారు అతనే కంప్లీట్‌గా ఎలెక్షన్ పనిచూస్తాడు నామినేషన్స్ రిసీవ్ చేయడం, scrutiny చేయడం ఇవన్నీ అతని అసిస్టెంటుగా అతనిక్రింద పనిచేయడానికి పోలింగ్ ఆఫీసర్స్ సంఖ్యను బట్టి అవసరమైతే క్లార్కును, లేక అసిస్టెంటును, ఇంకొకరినికూడ ఇవ్వడానికి ప్రయత్నం జరుగుతుంది సక్రమంగా ఎన్నికలు జరుపుకోవడానికి అవకాశముంటుందని అను కొంటున్నాను

ఇంక గ్రామసభ విషయము ఇదివరకు తెలంగాణ ఆక్టులో ఉన్నది దానిని ఈ బిల్లులో కూడ పెట్టుకోవాలి ఆ గ్రామసభకు కూడ ఏమి అధికారాలు ఇస్తున్నారు అనే మాటమీద నేను ఒప్పుకుంటున్నాను నిజముగా ఈ నాడు అధికారాలు ఇస్తుండడం లేదు. పంచాయతీ ప్రెసిడెంటును రిమూవ్ చేసే అధికారం ఆయనకు ఈయమన్నారు, ఆట్లా యివ్వడం ఇప్పుడే సాధ్యంకాదు. అందుకని వారి

ఇచ్చేటటువంటి సలహాలు వారిబడ్జెట్, వారిప్రోగ్రామ్స్, అన్నీ దృష్టిలో పెట్టుకొని చేయాలి 'The panchayat shall give due consideration' అనే పదాలు ఆ క్లాజులో పెట్టుకోవడం జరిగింది

తెలంగాణ కౌన్‌కమిటీస్ గురించి మనకు తెలుసు తెలంగాణ కౌన్‌కమిటీస్ ఎన్నికలను కూడ 5 వేలనుంచి 15 వేల జనాభావరకు ఉన్నారు కాబట్టి ఆంధ్రలో ఉండేటటువంటి మేజర్ పంచాయతీలకు ఒకరకంగా సమానముగా ఉంటాయనే భావనలో ఇవన్నింటిని పంచాయితీలుగా రూపొందించుకొనే అవసరమున్నదని ఈ ఆక్టులో ఆ విషయం కూడ చేర్చబడినది కాని కొన్ని ప్రాంతములలో ప్రత్యేకమైన పరిస్థితులుంటాయి దేవస్థానములు కావచ్చు, కొన్ని యూనివర్సిటీ ఏరియాస్ కావచ్చు, ఇండస్ట్రియల్ ఏరియాస్ కావచ్చు. ఇప్పటికి కొత్తగూడెం వంటి పెద్ద ఇండస్ట్రియల్ ఏరియాలో పంచాయతీగాని, మునిసిపాలిటీగాని ఏమి లేకుండా ఉన్నది అటువంటి పరిస్థితులలో ఇవ్వడానికి అవకాశాలుండాలని చెప్పి మనము సెలెక్ట్ కమిటీలో చాలవివరంగా చర్చలు జరిగిన తరువాత కౌన్‌షిప్ కొరకు ఒక ప్రొవిజన్ ఏర్పాటు చేసుకొన్నారు అనేసంగతి కూడ నేను మీ దృష్టికి తెస్తున్నాను దానిలో RDO, తప్పనిసరిగా అధ్యక్షుడుగా ఉండాలనే క్లాజు మొట్టమొదట డ్రాప్ చేయండి, అవసరం లేదు అనేమాటతో అంగీకరించారు

ఇక removal of panchayat president, supersession, disso'ution vote of no-confiidence వీటన్నింటిని గురించి వివరాలు గౌరవసభ్యులందరు చూచే ఉంటారు వానిలో వీలైనంతవరకు ఒకటొకటిగా అందరిని కన్‌షల్ట్ చేసి తయారు చేయడానికి ప్రయత్నం చేశాము ఆ విషయం సందర్భములో మీరు అంగీకరిస్తారని నేను ఆశిస్తున్నాను

ఇక general గా కొన్ని విషయాలు మనవి చేయదలచుకొనవలసియున్నది మన రాష్ట్రంలో ఇప్పటికి major పంచాయితీలలో మాత్రమే మనము పంచాయితీ executive officers ను పెట్టుకున్నాము. ఈ officers ఉండడంవల్ల పనిచేయడానికి సులభంగా ఉంటుంది ప్రెసిడెంటు స్వయంగాపోయి తానే పన్నులన్నీ వసూలుచేసుకొనే కార్యక్రమంగాని, వ్రాసేటటువంటి కార్యక్రమంగాని office ను maintain చేసే కార్యక్రమంగాని చేయాలంటే, నిజంగా ఆయనమీద అధికభారాన్ని వేసినవారం అవుతామని చెప్పవలసియున్నది చాలామంది ప్రెసిడెంట్లు ప్రజాభిమానముతో సేవచేస్తున్నారుగాని వారికి ఏదో మనము ఇస్తామనికాదు వారికి మనం ఇచ్చే జీతాలు, బత్యాలుఏమీలేవు అటువంటప్పుడు, వారు ప్రజాసేవ దృష్ట్యాచేస్తున్నంగకు మనం అంతా వారికి కృతజ్ఞులుగా ఉండాలని చెప్పవలసియున్నది, వారు నిజంగా selfless గా పనిచేస్తున్నారు

కాని వారి పనులు రోజురోజున పెరిగిపోతూ ఉన్నాయి, నేను ఈ మధ్యనే నిజామాబాదు జిల్లాలో ఒక పంచాయితీ చూచాను 1959–60లో, దాని ఆదాయం 420 రూ లు ఉంటే, ఇప్పుడు 1963–64, మొదటి 7 నెలలలోనే 20 వేలు దాకా పెరిగింది ఈ రకంగా మన రాష్ట్రంలో అన్ని పంచాయితీలకు ఆదాయాలు పెరిగి, కార్యక్రమాలు పెరిగిపోతూ, వారి activities విస్తృతం అయిపోతున్న విషయము మాకు తెలుసు జనాభాను, పీటన్నింటిని లెక్కపెట్టకుండా ఏమైనాసరే వారికి executive officers ఉండాలని చెప్పేటటువంటి ఒక enabling clause అందులో ఎవ్వబడిందని మనవిచేస్తున్నాను ఇక ఈ పంచాయితీ executive officer ఎట్లా ఉండాలి, ఆతను above the panchayat గానా, independent of the panchayat గానా, లేక subordinate to the president or the panchayat గానా అనే విషయం మీద కొంత చర్చలు జరిపి, అతను వేరుగా ఉండడం కొంతమందికి, పంచాయితీ ప్రెసిడెంటుకు subordinate గా ఆతనిని ఉంచాలనే సలహాకూడా అంగీకరించాము అందుచేత ఆయన confidential report ను ప్రాసే అధికారం కూడా పంచాయితీ ప్రెసిడెంటుకు ఇవ్వడం జరిగింది అయితే అది Act లో లేదనుకోండి Rules లో పెట్టడానికి కూడా ఆనాడు చర్చల సందర్భంలో సభ్యులందరికి మేము హామీ ఇచ్చాము ఇప్పుడు ఇక్కడ కూడా నేను మనవి చేస్తున్నాను. తరువాత, మూడు నెలల వరకు meetings జరగకపోతే, దానివలన వచ్చే ఇబ్బందులు గురించి, meetings జరగడంలేదు అందుకనే తీసివేస్తాము అని చెప్పినప్పుడు, meetings జరగవలసిన అవసరం గురించి ప్రత్యేకంగా చెప్పబడింది తరువాత మూడు meetings కు వరుసగా రాకపోతే, meetings disqualification అయ్యే విషయంలో, ఆతను చెప్పకుండా ఉంటే, దానిని ఉపయోగిస్తున్నారంటే, ఎక్కడైనా 3 meetings కు వరుసగా రానటువంటి సభ్యులు ఉంటే, అక్కడ ఉండే Executive Authority, ప్రెసిడెంటు కావచ్చు, executive officer కావచ్చు, వెంటనే ఆ concerned member కు తెలుపాలి పంచాయితీ సమితిలో, జిల్లాపరిషత్తులో, member ఎవరైనా మూడు meetings కు వరుసగా రాకపోతే B D O గాని లేక జిల్లాపరిషత్తు Secretary గాని ఎట్లా తెలుపాలో, అట్లాగే అక్కడ కూడా తెలిపేటటువంటి నిర్బంధము పెట్టాము ఆవిధంగా నోటీసు ముట్టిన 30 రోజులలో అతను తెలుపుకుంటే అతను automatic గా revive అవుతున్నాడనేటటువంటిది మనం పంచాయితీ సమితి విషయంలో అంగీకరించిందే దీంట్లో ఇది కూడా చెప్పడం జరిగింది.

తరువాత call attention by members గురించి నేను మనవిచేశాను. Call attention ఆన్నప్పుడు, explanation ఇవ్వాలని to be given by the executive authority అనేది మేము అంగీకరించాము Showing of records గురించి అంగీకరించిన సంగతి నేను మనవిచేశాను ఇక appeal విషయంలో, appeal to the exe-

cutive authority అని second appeal to the prescribed authority అని clause 131 (2) లో amend చేసినటువంటి సంగతి తిరిగి మీ గుర్తుకు తెస్తున్నాను.

ఇక encroachment of all roads గురించి అనేకసార్లు గౌరవనీయ సభ్యులు ప్రశ్నలు వేయడం జరిగింది అధికారము ఎవరికి ఉండాలి? P W D వారికి ఉండాలా, పంచాయతీకి ఉండాలా, జిల్లాపరిషత్తులకు ఉండాలా అనే సమస్య ఉన్నది బోలెడు చిక్కులు ఉంటాయి వీటన్నింటిని కూడా సమగ్రంగా ఆలోచించి, except National High Ways, all other roads కు encroachment control చేసి దానిని తీసివేయడానికి ఉంచేటటువంటి బాధ్యత పంచాయతీలకు అప్పజెప్పబడింది ఇక minute of dissent చర్చ జరిగినప్పుడు శ్రీ సీతారామస్వామిగారు చెప్పారు అయ్యా మీరు note of dissent ను District Panchayat Officer కు మీ proceedings లో పంపిస్తున్నారు కాని ఎవరైతే note of dissent ఇస్తున్నారో అతనికి రావడంలేదు, అది రావాలని అన్నారు అదికూడా మేము instructions లో ఇవ్వడానికి అంగీకరించాము అట్లాగే, కొలగారం tax చేసేటటువంటి విషయంలో ఇది ఎవరిదగ్గర వసూలు చేస్తున్నారు, ఆమ్మేవాని దగ్గరనా, కొనుక్కునేవాని దగ్గరనా అని వారు అడిగినప్పుడు, ఇవి purchaser దగ్గర ఉన్నదని చెప్పతూ, అది కూడా మేము rules లో clarify చేస్తామని అంగీకరించినాము

ఇక removal of Surpurch విషయంలో, Commissioner కు ఉండే టటువంటి powers ను remove చేసి R D O కు ఇచ్చినది సరి అయినది కాదు, న్యాయంకాదని చాలమంది గౌరవ సభ్యులు చెప్పారు దీన్నిగురించి గౌరవనీయ విశ్వనాథంగారు నాకు అనేక పర్యాయాలు ఉత్తరములు వ్రాశారు ఈ విషయం నాకు తెలుసు కాని ఈ power delegate చేయవచ్చునా కూడదా అనేది court లో ఉన్నవి కాబట్టి, నేను ఎక్కువగా చెప్పను అది కూడా ఆలోచనలోకి వచ్చింది. వాటన్నింటిని దృష్టిలో పెట్టుకొన్నప్పుడు, ఈ చర్చవచ్చి not lower than district Collector కు మీరు ఇవ్వకూడదు అని చాలామంది చెప్పారు అదికూడా ప్రభుత్వము అంగీకరించి delegation of powers నిర్ణయం చేస్తాము అన్నాము తరువాత ఒక High Power Committee ఏర్పాటు చేసిన సంగతి గౌరవ సభ్యులకు తెలుసు నేను మళ్ళీ ఒకసారి తమ దృష్టికి తెస్తున్నాను Chief Secretary అధ్యక్షతలో, ఒక Committee ఏర్పాటు చేయబడింది దాంట్లో Planning Secretary, Panchayat Raj Secretary Revenue Board Member, State Chamber President వీళ్ళందరిని పెట్టి మొత్తము delimitation ఎట్లా జరగాలి అనేటటువంటిది ఆలోచన చేయబడింది దానితోపాటు, districts లో, ఈ పంచాయితీ రాజ్ కు సంబంధించి ఉద్యమం వచ్చిన తరువాత, administration లో reorganisation మనం ఎట్లా

చేసుకోవలసియుంటుంది, ఇప్పుడు district level లో ఎట్లా ఉన్నది, పంచాయితీ level లో ఎట్లా ఉన్నది, village level లో ఎట్లా ఉన్నది అనే విషయం ఉన్నది ఇప్పుడు రెండు institutions వేరుగావున్నాయి Village officials వేరుగాను, పంచాయితీ administration వేరుగాను ఉన్నవి ఇది కలపడాని కేమైనా వీలున్నదా సాధ్యమా, అది ఉపయోగపడుతుందా ? ఏమైనాసరే, గవర్నమెంటుమాత్రం open mind తో ఈ కమిటీవారు అభిప్రాయాలు ఇవ్వాలని వారికి ఇది అప్పజెప్పాము ఈ కమిటీముందు మేము చెప్పేటప్పుడు, R D O కు అధికారం ఇవ్వాలనా లేదా, అనే విషయంలోకూడా, lower than district Collectorకు ఇది ఇవ్వకూడదనేటటువంటి మాట తప్పకుండా మేము దృష్టిలో పెట్టుకొంటామని నేను చెప్పినాను తిరిగి ఇక్కడ అది మాగుర్తుకు తెస్తున్నాను ఈ కమిటీ గురించికూడా 1, 2 విషయాలు మనవి చేయాలనుకొంటున్నాను పంచాయితీ సమితిలో delimitation ఏవిధంగా జరుగుతున్నదనేది ఈ కమిటీకి అప్పజెప్పాము దీన్నిగురించి అనేక సందర్భాలలో మనమందరం చర్చలు చేసుకొన్నాము నేరుగా ఒక తాలూకా, ఒక constituency, ఒక పంచాయితీ సమితి ఉంటే బాగుంటుందనే అభిప్రాయాలు లేకపోలేదు తాలూకా బోలికి మీరు పోకండి, constituency పంచాయితీ సమితిమాత్రం పెట్టండని అన్నారు పంచాయితీ సమితిని దృష్టిలో పెట్టుకొని చేయండని అన్నారు అన్ని అభిప్రాయాలు గురించి, ఒక questionnaire గౌరవనీయ సభ్యులందరికి పంపించడం జరిగింది నేను ఆ కమిటీ పక్షాన మీ అందరిని అభ్యర్థిస్తున్నాను మీరందరు జాగ్రత్తగా ఆలోచించి మీ అభిప్రాయాలను, మీ సలహాలను వ్రాసి పంపించండని కోరుతున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — ఆ High Power Committee అనేది Recommendato y Committee యా, లేక Mandatory Committee నా అని అడుగుతున్నాను

డా ఎం. చెన్నారెడ్డి — అది Recommendatory Committee అనే అనవలసియుంటుంది. వారు చెప్పినవన్ని అంగీకరించడం కాదుగాని, వారిని recommend చేయమని చెప్పాము గోపాలకృష్ణయ్యగారి ప్రశ్నకు నూటికి నూటిగా సమాధానం చెప్పడం కొంతకష్టం అది అచ్చంగా recommendatory గా ఉండదు కాని నూటిగా చెప్పాలంటే recommendatory అనే అనవలసివస్తుందని వారు మరొక session లో మళ్లీ అడగడానికి అవకాశం ఉంటుందనే భయముతో చెప్పాను కాని ఒకటి మాత్రం నేను మనవి చేస్తున్నాను వారు చెప్పిన సలహాలు పిలైనంతవరకు పాటించాలని ప్రభుత్వము ఆలోచిస్తున్నదనేది నేను మనవి చేస్తున్నాను అందుకనే గౌరవసభ్యులు తమసలహాలు ఇవ్వాలని కోరుతున్నాను వారు 2, 3 జిల్లాలకు వెళ్లి

అక్కడ పంచాయితీసమితి సభ్యులతోను, అధ్యక్షులతోను, మిగతా non-official తోను, people's representatives తోను సంప్రదించి వారి సలహాలు తీసుకోవాలనే ఆలోచన ఉన్నది ఆ ఉద్దేశంతో, ఆ కమిటీ వారిని అక్కడికి పంపుతున్నాను ఆ రిపోర్టు డిసెంబరు 15 తేదీ లోపల చూకు వస్తుందని నేను విశ్వసిస్తున్నాను

శ్రీ పి సుందరయ్య — ఆ High Power Committee అనేది recommendatory అని constitutional గా చెప్పినా, దాదాపు ఆ సూచనలన్ని ప్రభుత్వము అంగీకరిస్తుందని అన్నారు అదే అయినట్లయితే, అది అంతా officials తో కూడిన High Power Committee అవుతుంది అది న్యాయంగా లేదని ఆసంద ర్భంగా ఆ కమిటీకి వ్రాసినా కూడా ఏమైనా అదంతా ఉపయోగం ఉంటుందా అనే సమస్యవస్తుంది అందుచేత High Power Committee చేసిన సూచనలను మేము దాదాపు అంగీకరిస్తామని ప్రభుత్వము చెప్పిన తరువాత, ప్రభుత్వపు officers కు వేసి మా సంఘాలు వారికి పంపే పరిస్థితి ఉండడంబేనికి దానికి బదులు మంత్రిగారికే వ్రాయవచ్చు, లేక వ్రాయకుండా ఉండవచ్చు ఇది కూడా మంత్రిగారు ఆలోచించాలని మనవి చేస్తున్నాను

డా. ఎం చెన్నారెడ్డి — గౌరవనీయ opposition leader గారు చెప్పినట్లు, వారు సలహాలు ఇవ్వడం అంత నిరుపయోగం అవుతుందని నేను అనుకోవడం లేదు. అందులో ఒక State Chamber, పంచాయితీ రాజ్ యొక్క ప్రెసిడెంటును మాత్రమే మేము పెట్టాము కనుక ఇది non-official committee అయిపోయిందని నేను అనడం లేదు కాని మీరు ఇచ్చిన సలహాలు వారు తప్పకుండా దృష్టిలో పెట్టుకొంటారు వాటన్నింటిని పరిశీలనచేస్తారు లేక, మరొకరకంగా, వీలైనంత వరకు అందరికి అంగీకారయోగ్యంగా చేసేటటువంటి ప్రాతిపదిక చేసుకోవాలనేది ఆలోచనలో ఉన్నది అయితే, ఇప్పుడు ఈ విషయం సుందరయ్యగారు raise చేశారు కాబట్టి ఇప్పుడు నేను ఏమీ చెప్పడానికి సాధ్యం కాదు కాని వారి consultations కు అవకాశాలు ఉండగలుగుతాయని, తరువాత నేను వ్యక్తిగతంగా గౌరవసభ్యులతో మాట్లాడతానని, అందరికీ ఆంగీకారయోగ్యంగా ఉండే బాగుంటుందనే ఆలోచన కూడా ఉన్నది కొంతకాలం మనకు దీనిని అనుభవంగా తీసుకొని తగిన విధంగా చేసుకొంటామనే ఆలోచన ఉన్నదని మనవి చేస్తున్నాను అయితే నేను commit చేస్తే బాగుండదేమోనని నేను commit కావడం లేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాధం — ఈ High Power Committee అనే టటువంటి దానిని expand చేయడానికిగాని reconstitute చేయడానికిగాని ఆలోచిస్తారా? అప్పుడు కొంచెము నిజమైన High Power Committee అవుతుంది

డా॥ యం చెన్నారెడ్డి – నాకు ఉండే అనుభవాన్నిబట్టి ఆ కమిటీవారు చేసేదంతాచేసి, ఏకీభంగా expand చేస్తే నిజంగా High Power Committee అవుతుందని గౌ॥ విశ్వనాథంగారు చెలవిస్తున్నారో, ఆవిధంగా కొంతమంది పెద్దలను ఇంకా consult చేసే పరిస్థితులలో దానిని అట్లా చేయమని తిరువాత ఆలోచిస్తామని మనవి చేస్తున్నాను ఇప్పుడు దానికి expand చేయడానికి procedure పెట్టితే ఎక్కువకాలం ఆలస్యం అవుతుందేమో, అంతకాలానికి అత్యవసరమైన – మండలి మా పంచాయితీ సమితి ఎట్లావుంటుంది, ఎట్లా వ్యవహారాలు సాగిస్తారో, ఎటువంటి ఆలోచనలతో నన్ను అడుగుతున్నారు, ఉత్తరాలుకూడ వ్రాస్తున్నారు

శ్రీ జి లచ్చన్న (సోంపేట) – ఆలోచన చేయాలని ప్రభుత్వానికి ఉద్దేశం ఉంటే High Power Committee proposals finalise కాకముందే చేస్తే ఉపయోగంగా ఉంటుందేమో, దానిని గురించి విచారిస్తారా?

డా॥ యం చెన్నారెడ్డి – ఆ ప్రపోజల్సు రాకపూర్వమే ప్రభుత్వం ఆలోచిస్తే ఆ వివరాలు ఏమివున్నవో తెలుసుకొనుటకు వీలుండదుకదా? గవర్నమెంటు తుదినిర్ణయం తీసుకొనక పూర్వం consultation తీసుకొంటే ఉపయోగంగా ఉంటుంది కొంతమంది గౌ॥ సభ్యులు అడిగారు — యస్ కె డే గారు ఆ స్టేట్ మెంట్ ఇచ్చారు, మీరు ఈ మాట అంటున్నారు – అని అన్నారు యస్ కె డే గారికూడ మా కమిటీముందు అభిప్రాయం చెప్పమని కోరాము, వచ్చి వారి అభిప్రాయాలు చెప్పారు కనుక మీరు (సభ్యులు) ఏమిచెప్పినా నిరుపయోగం అవుతుందనే నిరాశ లేకుండా చెప్పాలి వివరాలు వచ్చిన తరువాత cabinet లో పెట్టకపూర్వం ఏవిధంగా consult చేయాలో ఆలోచిస్తాను. పార్టీ లీడర్సుతో సంప్రదించి ఎట్లా వ్యవహరించాలనేది తప్పకుండా ప్రయత్నిస్తాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య – All India Planning Ministers' Conference లో ఇప్పుడు ఉన్నది ఉండాలని నిర్ణయించారా?

డా॥ యం చెన్నారెడ్డి – యస్. కె డే గారు చెప్పిన స్టేట్ మెంటు context అర్థంచేసుకొనుటలో కొంత భేదంవుంది వారు general గా చెప్పారు మహారాష్ట్రలో, మైసూరులో ఈనాడు వారు అనుకొన్న 60,000 జనాభా బేసిస్ మీద లేదని చెప్పారు అప్పుడు జనరల్ స్టేటుమెంటు చేశారు దానికి out of context చేసి, తుదినిర్ణయం చేశారని చెప్పడానికి అస్కారంలేదేమో, కనీసం ఆ stand ఈ స్టేటు గవర్నమెంటు అంగీకరించడానికి సిద్ధంగాలేదని మనవి చేస్తున్నాను. వారితో

మాట్లాడాము, చర్చించాము, వారికి ఉండేది ఒకటే anxiety – చిన్న యూనిట్సు పిల్లై నంతవరకు కాపాడుకొని వ్యవహారం చేస్తే బాగుంటుందని కాని మనవద్ద densely populated areas లో పదిమైళ్ళలో నాలుగు పంచాయితీ ప్ర తీ కార్యాలయాలు ఏర్పాటుచేస్తూ, నాలుగు జీప్సు గిర్రున తిరుగుతుంటే, అది ప్రజాభిప్రాయంమీద ఎట్లా ప్రతిబింబిస్తుందో అదికూడ గుర్తుపెట్టుకోవాలనీ, ఒక నిర్ణయం అనికాకుండా దానిడబ్బు మిగిల్చి development activities మీద పెట్టాలనే ఆలోచన ఉన్నది అందువల్ల ఈ అభిప్రాయాన్ని గురించి గౌ॥ సభ్యులు ఓపికతో సలహాలు ఇవ్వాలని కోరుతున్నాను.

Acquisition of land గురించి ప్ర త్యేకంగా క్లాజు 216 లో ఉన్నది Rule making power గవర్న మెంటుకు ఉన్నది అందులో private lands acquire చేసేటప్పుడు మామూలు ప్రొసీజర్ సులభం చేయడానికి అటువంటి రూల్సు చేసే అధి కారం గవర్న మెంట్ తీసుకుంటుంది ప్రభుత్వం ఒకటి అంగీకరించింది Private గా negotiate చేసి settle చేసుకొనేటప్పుడు ధరలలో తేడా వచ్చివుంటే ఆయన అన వసరంగా ఎక్కువ ఇచ్చాడు, తక్కువ ఇచ్చాడు, అనే చిక్కులు వస్తాయని జాగ్ర త్తగా చూడాలని ప్రభుత్వం అంగీకరించింది న్యాయ విచారణ గురించి క్లుప్తముగా మనవి చేస్తాను క్లాజులు 171, 194 లో ఉన్నది సివిల్ కేసులు, క్రిమినల్ కేసులు వేరు వేరుగా ఉన్నవి సివిల్ కేసెస్‌లో అప్పీలు అంగీకరించాము, క్రిమినల్ కేసెస్‌లో అంగీకరించలేదు అంగీకరించనిచోట evidence record చేయుట గురించి క్లాజు 194 లో wording "they need not record any evidence" అని మొదలుపెట్టారు ఆ wording happy గా లేదని పరశురాంనాయుడుగారు చెప్పారు సెలెక్ట్ కమిటీ మీటింగులో (రిపోర్టు పేజీ 219, schedule I లో) "evidence of each witness should be kept" అన్నారు అది సివిల్ కేసెస్‌కు వర్తిస్తుంది క్రిమినల్ కేసెస్‌లో ఒక సమ్మరీ brief evidence record చేసే క్లాజు అమెండ్ చేయడానికి అంగీకరించాము, official amendment పెడుతున్నాము

Formation of major Panchayats లో ఎన్ని మార్పులు వచ్చాయో గౌ॥ సభ్యులు గమనించి ఉంటారు 7 వరకు ఉన్నదితగ్గించి 5 వరకు పెడతామన్నారు పంచాయితీ ప్రెసిడెంటు దానిలో ఉండి ఇంకెవరినో ఎన్నుకోవాలనేది బాగుండదు, పంచాయితీ ప్రెసిడెంటును exclude చేసి ఆయనను డెవలప్ మెంట్ వర్క్ చేయనిచ్చి, మిగతావారు ఈ పనిచేస్తే బాగుంటుందనే ఆలోచనతో మార్పుచేశాము దానికి సంబంధించిన వివరాలు గల క్లాజు గమనించిఉంటారని ఆశిస్తున్నాను Conciliation Board ఉన్నది లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులతో మాట్లాడినప్పుడు సుధాకరరావుగారు ఒక సలహాచెప్పారు ఒక పార్టీనుండి ఒక మెంబరును, రెండవపార్టీనుంచి ఒక మెంబరును – ఇద్దరినే పెట్టారు అన్నారు అయితే ఒక పార్టీనుంచి ఒక మెంబరే

members కావాలని election programmes పెట్టుకున్న విషయాలు మనందరికీ తెలుసు ఆ సిద్ధాంత వివరాలకు పోదలుచుకోలేదు ఈ పంచాయితి ఎన్నికల సందర్భములో సాధ్యము కాదేమో అనే దృష్టితో ఆంగీకరించ జాలనని చెప్పడానికి విచారిస్తున్నాను క్లాజు 128 (2)లో వారు చెప్పారు

"The finality attached to the Panchayat decision is in all its possibility likely to cause great hardships"

Executive authority ఏమైనా decision ఇస్తే దానిమీద appeal పంచాయితికి ఇవ్వాలని, పంచాయితి మాత్రమే చేస్తే సరిపోతుందని వారు అన్నారు అది కూడా మేము అంగీకరించాము Licence ఉందనుకోండి - House permission ఉందనుకోండి - వారు కావాలని rej ct చేస్తారు - కొన్నిచోట్ల సాధ్యం అవుతుందని చెప్పేదానికి సిద్ధంగా వున్నాము వారి suggestion ఏమంటే Munisiff Courtకు ఇవ్వాలన్నారు అది Munsiff Court కు వెళ్ళి litigation లో పడడము అంత మంచిదా? లేకపోతే ఇంకేమైనా ఉందా అని ఆలోచన చేస్తామని చెప్పి సంప్రదించిన తర్వాత గౌరవ సభ్యుల అభిప్రాయాన్ని దృష్టిలో పెట్టుకొని Prescribed Authority ఈ second appeal ఇవ్వాలనే ఆలోచన వుంది ఆ విషయం సంతృప్తి పరుస్తుందని ఆశిస్తున్నాను

Sri Ramachander Rao Deshpande -Mr Speaker, Sir, can I just know what will be the prescribed authority that is going to be introduced under this ?

డా॥ యం చెన్నారెడ్డి - Prescribed Authority general గా పంచాయతి extension ఆఫీసర్లా? లేక Divisional పంచాయతి ఆఫీసర్లా? అవే కాని పైన ఇంకా మేము ఒక నిర్ణయానికి రాలేదు - ఇది కోర్టులోకి వెళ్ళితే తగాదాలోకి పోతుంది వారు ఇచ్చినటువంటి స్పష్టమైన సలహా ఏమంటే మీరు Courtsకు ఒప్పుకొమ్మన్నారు - ఆమాట సాధ్యము కాదేమో - పీలైనంతవరకు - ఏరకంగా పెట్టామో గౌరవ సభ్యులు అడిగినదానికి నూటికి నూరు జవాబు చెప్పే పరిస్థితిలోలేనని మనవి చేస్తున్నాను Rules పెట్టేటప్పుడు గోపాలకృష్ణయ్యగారు సరైన సమస్యను చాలా పర్యాయాలు Houseలో లేవదీశారు మేము ఈ rules చేసేప్పుడు House Members కమిటీ వుండాలని వారు మొన్నటి పర్యాయం చెప్పినప్పుడు దానిని వెంబడే పరిశీలన చేస్తూ వున్నాను. ఆలకంగా చూసినప్పుడు ఆ కమిటీ విషయములో కూడా మిమ్ములను సంప్రదించడానికి అవకాశముంటుంది ప్రభుత్వం కూడా ఈవిషయములో ఎవరువుండా

లనేది యింకా నిర్ణయం చేయలేదని మనవి చేస్తున్నాను తర్వాత Civil Court Jurisdiction Clause పాత 142 కొత్త 146 ఉంది దానిలో Civil Court Jurisdiction ఉండడం చాలా అవసరమని చెప్పిన మాట – ఎన్నికల సందర్భములో మాటిమాటికి Civil Court నుంచి – నేను మనవి చేసేదేమంటే ఒక పర్యాయం జిల్లా పరిషత్తు ఎన్నికలు జరుగుతూవుంటే ఒక చోట Civil Court నుంచో, Munsiff Court నుంచో Session Court నుంచో stay orders తేవడం జరిగింది అయితే Courtను, Lawను, Constitutionను మేము ఎప్పటికి reject చేసి చిన్నబరచడం కాదు. High courtకు ఎల్లప్పుడు సంపూర్ణమైన అధికారాలున్నాయి అయితే మాటిమాటికి చిన్న చిన్న వాటికి తగాదాలు రాకుండా ఉండాలి దానివల్ల ఆలస్యం కాకూడదనే ఉద్దేశ్యం తప్ప Law మీద respect గాని, court మీద విశ్వాసంగాని తగ్గిపోయింది సన్నగిల్లింది కాబట్టి ఇట్లా చేస్తున్నాము అనేమాట న్యాయంకాదని మనవి చేస్తున్నాను. తర్వాత వారు ఇంకొకమాట అన్నారు – ఈ కోర్టు procedure న్యాయ పంచాయతీలో జరిగేప్పుడు complete గా fundamentals of law, equity and good conscience etc etc అని వారు చాలా చెప్పారు ఏమైనా దీనిలో Civil Law, Civil Code, Criminal Code ఇవన్నీ వరాలకపోయి pleaders ను పెట్టకుంటే కష్టం ఈన్యాయ పంచాయతీ simplified గా గ్రామీణ ప్రజానీకానికి అందుబాటులోవుండి వారుమాత్రమే వ్యవహారాలు చూసుకోగలిగి, వారుమాత్రమే వివరాలు చెప్పుకోగలిగే పరిస్థితులు కల్పించాలని అనుకుంటున్నాము Complications తగ్గించుకోవాలనుకుంటున్నాము – దీనిని దృష్టిలో పెట్టుకున్నప్పుడు మళ్ళీ ఇది ఒప్పుకుంటే ఇది glorified చిన్న Munsiff court క్రింద తయారుకాకూడదనే ఆలోచన తప్ప మరొకటి కాదని మనవిచేస్తున్నాను – మరికొందరు గౌరవ సభ్యులు శ్రీ రమణ గారు శ్యామసుందర్ గారు మొదలగు అయిదుగురు చిన్న note of dissent ఇచ్చారు – వారు తమ నివేదికలో ప్రభుత్వము చేసిన అనేకమైన మార్పుల గురించి హర్షాన్ని ప్రకటించినందుకు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలను తెలుపుకుంటున్నాను గ్రామాలలో ప్రజలు శ్రామికంగా పనిచేసుకోడానికి సంబంధించి ఉపయోగపడే clause ఏదైతే వుందో దానికి ఆక్షేపణ తెలిపారు – వారు సామాన్యంగా, చెప్పిన ఆక్షేపణను ఆంగీకరించడం నిజంగా అంతమంచిది కాదేమో కాని దానికి చాలా కట్టుదిట్టాలున్నాయి గ్రామసభ మొత్తము వారి అభిప్రాయము తీసుకోవాలన్నారు – రెండవది ప్రభుత్వము వారి అనుమతికూడా పొందాలన్నారు – ఎవరైనా శాశ్వతాలని కక్ష తీర్చుకోవాలనుకున్నా, గ్రామసభయొక్క majority అభిప్రాయాన్ని దృష్టిలో పెట్టుకున్నప్పుడు, తర్వాత అది మంచిదా కాదా అని ప్రభుత్వంకూడా కమిషనరుగారి permission తీసుకునే పరతుకూడా వున్నప్పుడు, వారు అనుకున్నటువంటి ఇబ్బందులు కలుగకుండా ఉంటాయని ఆశిస్తున్నాను – వారు ఆంగీకరిస్తారని మనవి చేస్తున్నాను – రెండవది

న్యాయ పంచాయతీకి సంబంధించినది Clause 165 లో వారు ఒక సలహా చెప్పారు

శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ (మంగళగిరి) — గ్రామ సభ అమమతించడానికి ముందు ఓటింగుగాని, మెజారిటీఅభిప్రాయంగాని లేదుగదా? అప్పుడు conflict of opinion మాత్రం తీసుకోవటం ఎట్లా సాధ్యం అవుతుంది?

డా యం చెన్నా రెడ్డి —సరిగ్గా ఆ wording ఇట్లా ఉన్నది

'Subject to such rules as may be prescribed and with the previous permission of the Commissioner and in consultation with the Gram Sabha, a Panchayat may by order in writing require "

కాబట్టి ఇది previous permission of the commissioner and his consultation with the Grama Sabha శ్రీ కృష్ణగారు శలవు యిచ్చినట్లు ప్రత్యేకంగా ఓట్లు తీసుకొని మెజారిటీ అంటే మెజారిటీకాకుండా consensus of opinion బట్టి తీసుకోవటం జరుగుతోంది అందుకని ఆ hardships ఉండవని నేను ఆశిస్తున్నాను ఇక direct elections గురించి న్యాయపంచాయితీల గురించి చెప్పారు Clause 105లో వారు amendment కోరారు న్యాయపంచాయితీ సభ్యులందరిని direct గా ఎన్నుకోవలసి ఉంది ఈ direct elections ను సమగ్రంగా, సర్వత్రా, సర్వవ్యాపకంగా ఆచరణలో పెట్టడానికి అవకాశాలు సాధ్యం కావు ఆవన్నీ మనసమాజంలో ఉన్నటువంటి పరిస్థితులను బట్టి ఒక నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది గౌరవనీయ సభ్యులు చెప్పిన అభిప్రాయం తప్పని నేను అనడంలేదు మనకు direct elections పెట్టుకోడానికి వీలువుంది కాని ఇప్పుడే మనం న్యాయ పంచాయితీలను మొదలుపెట్టే అనుభవంలో వున్నాం ఇంకా కాస్త అనుభవం వచ్చిన తర్వాత చేసుకుంటే బాగుంటుందని ఆశ కొంటున్నాను కాని ఇప్పుడు ఉండే పరిస్థితులు, ఇంకా న్యాయ పంచాయితీలు రాక పూర్వమే, మామూలుగా పంచాయితీ ప్రెసిడెంటులను direct election లో ఇంకా ఎన్నుకోవటంలేదే, అటువంటప్పుడు న్యాయ పంచాయితీ మెంబ్లందరు ఒక ప్రత్యేక మైన category అనిపించుకుంటుందేమో! వారు పనిచేసేటప్పుడు, మరలవెళ్ళి direct election లో పాల్గొనడానికి వీలుండదని ఆశకొంటున్నాను. ఆ విషయాన్ని ఇప్పుడే ఇందులో ప్రత్యేకమైన amendment ద్వారా, గాని మరొక రకంగాగాని రూపొందించడానికి వీలుపడలేనందుకు నేను చింతిస్తున్నాను మిగతా Clauses ను గురించి, వాటిలో కొన్ని క్లుప్తంగా House ముందు ఉంచుతాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య – Council ఇచ్చిన వాటిలో 26 suggestions ఇచ్చినట్లు ఉన్నాయి అందులో కొన్ని ఒప్పుకొన్నాం అన్నారు అవి ఏవి ఒప్పుకొన్నారో ఆ వివరాలు మాకు అందచేసినట్లయితే — —

డాా॥ యం చెన్నా రెడ్డి – మేము ఒప్పుకున్నవన్నీ మీకు అందజేశాము

శ్రీ తెన్నేటి విశ్వనాధం –.అసలు ఒప్పుకోనివి ఏవి ?

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య – మీరు పంచిపెట్టినది అదిగాదే! అక్కడ ముందే ఏమైనా నిర్ణయించుకొన్నారా ? మాకు ఇబ్బంది ఏమిటంటే clauses as reported by the joint Select Committee, clauses as amended by the Sub-Committee of the Regional Committee ఈ Regional Committee Chairman గారు మాకు present చేశారు అయితే ఇది internal గా జరిగిన విషయమని చెబుతున్నారా లేక ఇది final గానా ?

డాా॥ యం చెన్నా రెడ్డి –అంకెలలో పొరపాటు వుంటే తరువాత సవరించుకోవచ్చు అంకెల మీద పట్టుదలతో చెప్పడంలేదు వీలయినంతవరకు అభిప్రాయాలను adjust చేసి ఇందులో పొందుపరచడానికి ప్రయత్నం చేశాం – అని నేను మనవి చేశాను ఇక ఇందులో ఉన్న కొన్ని ముఖ్యమైనటువంటి విషయాలు మీకు మనవి చేస్తున్నాను ఎంతసేపు ఈ బిల్లుపై మాట్లాడినా తీరదు ఇది ఎంతో సమగ్రంగాను విశాలంగాను ఉంది అందుచేత కొన్ని క్లుప్తంగా మాత్రమే చెబుతాను మిగిలినవి ముఖ్యంకాదు అనే ఉద్దేశ్యం కాదు గౌరవనీయ సభ్యులు చెప్పినట్లు మరల చర్చలలో పొల్గొన్నపుడు ఇంకా ఏమయినా clarification ఇవ్వవలసివుంటే ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాను. Village Panchayat అనే title బాగాలేదు ఎందుకు తెలుగుపదం వాడరు village అనేది ఎందుకు వాడారని అన్నారు Legislative Council సభ్యులలో ఒక teacher representative, informal discussions లో ఒక సలహా ఇచ్చినప్పుడు, అది బాగా వుందని అనిపించింది దానిని మీరు కూడా అంగీకరిస్తారని ఆశిస్తున్నాను ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయితీ అని సవరణ చేశాం దానిని final amendment గా మీ ముందు ప్రవేశపెడుతున్నాం ఈ పంచాయతీలు ఏ రకంగా తేవాలి అనే దానిలో అనేక పర్యాయాలు Select Committee లో చర్చలు చేసుకొన్నాం. ప్రతి Select Committeeలో కూడా దానిపైన రకరకాల అభిప్రాయాలు కూడ వచ్చినవి ఇప్పుడు వచ్చినటువంటి స్వరూపం Select Committee వారి అంగీకారంతో for any part of the Revenue Taluk అనేటటువంటిది జనరల్ గా పెట్టబడ్డది దానిని దృష్టిలో పెట్టుకొని ఇదంతా చేసినసంగతి సభ్యులు అందరికీ తెలుసు వారి అభిప్రాయాలు అన్నీ

తెలుసుకొని ఎట్లా దానిని reconstitute చేయటం, బిల్లు పాస్ అయిన తర్వాతి final స్వరూపం ఇచ్చేముందు data అంతా collect చేసే ఉద్దేశ్యంతో అన్ని జిల్లాలవారికి circulars పంపించాం ఏ విధంగా దానిని reconstitute చేయాలి అనేదానినిగురించి వారు ఆవిధంగా చేస్తున్నారు దాని term 3 సంవత్సరాలకు ఎదులు 5 సంవత్సరాల వరకు పొడిగించిన విషయం మీకు అందరకి తెలుసు అది మీ అందరి అంగీకారంతో చేయబడ్డది ఒక ప్రత్యేకమయిన rational approach పెట్టుకొనటం కష్టం 100 ఓటర్లకు ఒక సీటుయిస్తాం అంటే అన్నిచోట్ల అది వీలుపడలేదు కాబట్టి ఏమనుకున్నాం అంటే minimum 5, maximum 17 మాత్రం ఉండాలి 15000 వరకు ఉంటే 15 మెంబర్లు, 15000 and above ఉన్న గ్రామ పంచాయితీలు చాలా తక్కువగా వుంటాయి వాటికి 17 మాత్రమే యివ్వడానికి వీలవుతుంది కాబట్టి proportion కి ఎంత population అనేది ఒక yardstick అనేది పెట్టలేం అని మీ దృష్టికి తెస్తున్నాం ఇక reservation of seats గురించి హరిజన సీట్ల విషయంలో – హరిజనులకు ఎన్ని సీట్లు ఇవ్వాలి అనేదానిలో మనం జనరల్ గా Representation of the People Act లో ఉన్న principles ను basis గా పెట్టుకోవడం జరిగింది Population basis లో వారి సంఖ్య ఎంత? ఆ సంఖ్యనుబట్టి హరిజనులకు సీట్లు యివ్వడం జరుగుతోంది ఏమైనా ఒక్క సీటుమాత్రం తప్పకుండా యివ్వాలి దానినిబట్టి minimum 50 population ఓట్లు అనుకొంటే కొన్ని కొన్ని ఎక్కువ అయిపోతుందిగదా, అప్పుడు కొన్ని కొన్ని చోట్ల Harijan representative కి స్థానం లేకుండా పోవడం జరుగుతుంది కాబట్టి 50% population పెట్టుకోవాలంటే అంగీకరించాము 50లో Scheduled Castes ఉంటారు Scheduled Tribes ఉంటారు అప్పుడు ఆయిద్దరిలో ఎవ్వరికి ఇవ్వాలి అనేది సమస్య ఎవరి సంఖ్య ఎక్కువవుంటే వారికి ఇవ్వవచ్చు అనేది ఒకటి వుంది ఇద్దరూ సమానంగా వుంటే ఏమి చేయాలి? అని అడిగినప్పుడు – ఆఇద్దరూ సమానంగా వుంటే ఆ area ఎవరికి సంబంధించిందో ఆలోచించి యిస్తాం ఇటువంటి cases చాలా తక్కువగా వస్తూవుంటాయి సాధారణంగా population ను బట్టి హరిజనులకు tribes వారికి సీట్లు ఇవ్వడం జరుగుతూ వుంటుంది ఇక స్త్రీల రిజర్వేషన్ గురించి కూడా మనం క్రొత్తగా ఒకటి అంగీకరించాం Co opt చేసుకొంటే మరొక రకం ఇప్పుడు co opt కూడా లేదు Direct Election లోనే women member లను పెట్టుకోవాలి 7 or less ఉన్నాకూడ ఒక women member వుండాలి ఇదివరలో 7 వుంటేనే ఒక women member ఉండాలని అంగీకరించాం కాని ఇప్పుడు 5 వున్నాసరే ఒక women member ఉండాలని అంగీకరించాం ఎక్కువ వుంటే యిద్దరు మెంబర్లు, లేకపోతే ఒకటి అంటే – ఈ యిద్దరు మెంబర్లను constituency లో ఎక్కడ పెట్టాలి? దానిలో కూడా కొన్ని చిక్కులు రావడానికి అవకాశం ఉన్నదేమోనని అనుమానం, భయం కూడా ఉంది. వీటన్నింటిని దృష్టిలో

పెట్టుకొని అందరూ అంగీకరించే ధోరణిలో ఏమనుకున్నాం అంటే delimitation చేసిన తరువాత number of votes చూచి ఆ number of votesలో, ఆ constituency లో ఎవరు ఎక్కువ ఉంటే వారికి యివ్వాలనుకున్నాం 7 constituencies వున్నాయి 7 constituencies లో percentage of votes 50 3%, 50 25%, 50 4%, అనేటటువంటిది ఎంతో జాగ్రత్తగా తీసుకొని దానిలో highest ఏది అయితే ఉందో దానికి యివ్వాలని అంగీకరించాం కాబట్టి ఇది women member లకి ఇచ్చినప్పుడు ఏమైనా చిక్కులు కలగడానికి వీలులేకుండా ఉండేందుకే యిది చేయబడ్డది. ఇది గౌరవనీయ సభ్యులందరికి సంతృప్తికరంగా ఉంటుందని ఆశిస్తున్నాను ఆతరువాత ప్రధానమైనది delimitation ఎట్లా జరుగుతుంది ? సామాన్యంగా territorial regions లో ఈ localities ని ఇక్కడపెట్టి, అక్కడపెట్టి ఏదేదో చేస్తున్నారని కొందరికి అనుమానం, భయంకూడా ఆవిధంగా జరిగిందా లేదా అంటే వ్యక్తిగతంగా నాకు ఏమీ అనుభవంలేదు అట్లు జరగడానికి అవకాశం లేకుండా pure y on electoral voters list basis మీద శాసనసభ, పార్లమెంటు constituencies కి ఉండే existing list మీద base అయి చేసుకుంటున్నాం

ఒక డొరికి 500 ఓటర్లు ఉన్నారనుకోండి 500 ఓట్లు ఉంటే 7 సీట్లువున్నాయి 500/7 అది ఎంత nearest గా వుంటుందో చూడండి అపుడు nearest 72 అవుతుంది. ఒక్కొక్క constituency కి 72 allot అవుతుంది ఆ constituency లో మాత్రం ఒకే యింటిలో వున్న family members కొందరు అటు కొందరు ఇటు పడే పరిస్థితి వచ్చినప్పుడు, ఆ యిద్దరిని adjust చేసుకోడానికి మనం కొంత మార్జిన్ ఇచ్చుకోవాలి లేకపోతే ఏమవుతుందంటే భార్య ఈ con tituency లో, భర్త ఆ constituency లో ఉండటం సంభవిస్తుంది అది అంత బాగుండదు అందుచేత మనం వీలైనంతవరకు 3, 4, 5గురు ఎక్కువ అయినా సరే, సరిచేసుకోడానికి వీలుగా వుండేటట్లు చూడాలి

ఈ సందర్భంలో ఒక గౌరవసభ్యుడు ఒక సలహాచెప్పారు ఎవరైనా కొత్తగా ఏన్‌లిస్టు అవుతారు వోటర్‌గా 21 వ సంవత్సరం వచ్చి వోటర్‌గా చేరిన తరువాత కొత్తగావస్తారు చేరేటందుకు రూల్సు ఉన్నాయి ప్రొవిజన్స్ ఉన్నాయి పీపుల్స్ రిప్రజెంటేషన్ ఆక్ట్ క్రింద అటువంటప్పుడు ఎవరైనా చేరితే ఫస్టుకాన్‌స్టిట్యుయన్సీలో ఇల్లుఉన్నప్పటికి ఆయన నంబరు 503 అని పడితే అతనిని లాస్ట్‌లో పడవేస్తారు అని చెబితే నేను కూడా చెప్పాను-రూల్సులో కార్డినల్‌గా చేస్తామని ఎవరైనా కొత్తగా వోటర్ అయితే వారు ఉంటూఉన్న కాన్‌స్టిట్యుయన్సీలోనే కొంత ఎక్కువ అయినాసరే అక్కడ చేర్చుకోవడం ధర్మం న్యాయం ఆవిధముగా చేర్చుకుంటామని కూడ నేను రూల్స్‌లో పెడతామని చెప్పాను ఇది డిలిమిటేషన్

ఇక సీక్రెట్ వోటింగ్ సీక్రెట్ బాలెట్‌కు ఆంధ్రలో ఇదివరకు ఉండేటటువంటి ప్రకారంగా మేజర్ పంచాయతీలలో సీక్రెట్ బాలట్, మైనర్ పంచాయతీలలో ఓపెన్ బాలట్ ఓపెన్ బాలట్ పెట్టడంవల్ల మంచిచెడ్డలు సీక్రెట్ బాలట్ పెట్టడం వల్ల మంచిచెడ్డలు దానిపై చర్చలు ఇవన్నీ ఉంటాయనుకొండి జనరల్‌గా సీక్రెట్ బాలెట్ పెట్టాలనే నిర్ణయానికి ప్రభుత్వం అంగీకరించి దానిని ఆమోదించినదని మనవి చేస్తున్నాను మార్కింగ్ సిస్టమ్ కూడ ప్రభుత్వం అంగీకరించినది మన అసెంబ్లీ ఎన్నికలప్పుడు ఈ మార్కింగ్ సిస్టమ్ పెట్టుకోవడానికి మన ప్రజలు తయారై మనకు కూడ మంచి అనుభవము కలిగినప్పుడు మనము ఇందులో పెట్టుకోడానికి ఇబ్బంది ఉండదని దానిని కూడ అంగీకరించామని మనవి చేస్తున్నాను

ఇంకొక విషయము అది మీరు అంగీకరిస్తారని నేను ఆశిస్తున్నాను మనము ఈ పంచాయతీ ఎన్నికలు జరిపినాడు, అదేరోజు ఈమధ్య మన పంచాయతీ సమితుల జిల్లా పరిషత్తుల ఆక్టును ఎమెండు చేసేటప్పుడు మనము కొన్ని సవరణలు ఒప్పుకున్నాము ఆ సవరణలు ఏమైనావుంటే కో ఆప్షన్ అయిన పంచాయతీలకు ఎన్నికలు కో ఆప్షన్ జరిగిననాడు అదేరోజు మధ్యాహ్నము ప్రెసిడెంట్ పంచాయతీబోర్డు ఎన్నికలు జరిగితే బాగుంటుందని మనము ఆక్టులో పెట్టుకున్నాము ఆరకంగానే మనము పంచాయతీ ఎన్నికలు జరిగిననాడు అదేరోజు సాయంత్రం పంచాయతీ అధ్యక్షుని ఎన్నుకొనేటటువంటి కార్యక్రమము పెట్టుకుంటే అన్నిరకములుగా బాగుంటుంది రాజకీయంగా అనండి, గ్రామాలలోని పరిస్థితులనుబట్టి అనండి అడ్మినిస్ట్రేషన్ ను బట్టి ఆనాడు అక్కడకు పోయిన ఎలక్షన్ స్టాఫ్, ఆ స్టాఫ్ ఆంతా తప్పకుండా దానిని ఆచరణలోపెట్టి ఆనాడు సాయంత్రం ఎన్నికలు జరపడానికి వీలుంటుందని చెప్పి కొంతమంది మిత్రులు చెప్పినారు. చర్చలో వచ్చినది అటువంటప్పుడు ఇదిపెట్టాము ఏమైనా ఇదివరకు అసెంబ్లీలో ఒక సందర్భంలో ఒక ప్రశ్నకూడా అడిగారు ఈ పంచాయితీ ఎన్నికలు 1964 లో జరపడానికి ప్రభుత్వం సిద్ధముగా ఉన్నదా, సంసిద్ధులు అవుతున్నారా, ఏమి ఏర్పాట్లు చేస్తున్నారని అడిగినారు నేను హౌస్ ముందు మనవి చేస్తూవున్నాను తప్పనిసరిగా ఏప్రిల్, మే, 1964 లో పంచాయతీ ఎన్నికలు రాష్ట్రం ఆంతటా జరుపుకోవాలని చెప్పేటటువంటి తీర్మానము రాష్ట్ర ప్రభుత్వంముందు రాబోతున్నదనేది నేను తిరిగి మనవి చేస్తున్నాను అయితే ఈ డేట్స్ ఫైనల్ కావ ఒక పెంటేటివ్‌గా హౌస్ ముందు ఏమైనా చెబుతే ఒక ఐడియా వస్తుంది అనే ఉద్దేశంతో నిన్న ఈరోజు రేపు జరిగే డిస్ట్రిక్ట్ కలెక్టర్స్ కాన్ఫరెన్సులోకూడ చెప్పడానికి నిన్న మధ్యాహ్నము అక్కడకూడ చర్చించి స్థూలముగా వారికి ఒక ఐడియా ఇవ్వడానికి చెప్పబడ్డది. ఆ వివరాలు మీ ముందుకూడ మనవి చేస్తువున్నాను. పబ్లికేషన్ ఆఫ్ ఎలక్టరల్ నోటీసెస్ 1—4—1964 జరగాలమకున్నాము గౌరవసభ్యులందరు అసెంబ్లీలో, కౌన్సిల్‌లో బడ్జెట్టు సెషన్ సందర్భంగా ఉంటారు కనుకను వారు తిరిగివెళ్లి పోయే

టంత వరకు wait చేస్తే తిరువాతనే ఈ కార్యక్రమం ప్రారంభించాలనే ఉద్దేశముతో 1—4—64 పబ్లికేషన్ పెట్టాలనుకొన్నాము 1—4—64 పెట్టాలని కాన్‌స్టిట్యూషన్‌లోగాని లేక మన ఆక్టులోగాని చిక్కేమిలేదు మన కందరకు సౌకర్యముగా ఉండాలనే ఉద్దేశముతో 1—4—64 publication of list, receipt of nominations 9—4—64 scrutiny, 10—4—64, last date for withdrawal of nomination 13-4-64, date of publication of valid nominations, if there is no appeal, 14—4—64 if there is an appeal 18—4—64 last date for withdrawal of nominations 24—4—64, date of polling for the first batch of panchayats 10—5—64 జరగాలనుకున్నాము first batch of panchyats అంటే ఏమిటో అది కూడా నేను మనవి చేస్తున్నాను మేము ఏమనుకున్నామంటే ఈసారి ఎన్నికలు జరిగేటప్పుడు అసెంబ్లీపార్లమెంటు ఎన్నికలుగానే బ్రహ్మాండంగా, తీవ్రంగా జరగటానికి అవకాశాలున్నాయి గ్రామగ్రామాలలో ప్రతి ఓటర్‌కు ఒక విధమైన కదలిక వచ్చి అతని స్వేచ్ఛ వ్యక్తపరచుకొనే అవకాశాలున్నాయి అవసరం కూడా ఉన్నది దానిలో యెవరికి యేవిధమయిన బాధా లేదు సంతోషమే ఇది పెద్ద ఎత్తున జరుగుతున్నప్పుడు జాగ్రత్త తీసుకోవాలి అందువల్ల మేము అనుకున్నాము – బ్లాకులో వుండే పంచాయతీల సంఖ్యను దృష్టిలో పెట్టుకొని 40 అనుకొంటే – 30, 40, 50 చాల చిన్న చిన్న గ్రామాలుండేటప్పుడు 50కి పైగా ఉంటాయి కృష్ణాజిల్లాలో 20, 25, 26 పంచాయితీలలో కూడా పంచాయతీ సమితి ఏర్పాటు చేయడం జరిగింది Average 40 అని తీసుకొంటే 40 పంచాయితీల ఎన్నికలు జరపడానికి ఒక బ్లాకుయూనిట్‌గా పెట్టుకుంటే ఇప్పుడు మనకు ఉండేటటువంటి Extention Officers 7గురు దానిలో కూడ ఒక Deputy Tahasildarను తీసుకోవచ్చు లేక ఆ కెడర్‌కు సంబంధించినటువంటి ఒక ఆఫీసర్‌ను సేల్స్‌టాక్స్‌వారినో లేక మరో డిపార్టుమెంటు వారినో తీసుకుంటే పదిమందిని మేము అప్పజెప్పి ఒక్కొక్కనికి నాలుగు పంచాయితీలను అప్పజెప్పితే – కొన్ని చోట్ల 8 కావచ్చు కొన్ని చోట్ల 5 కావచ్చు కాని ఏవరేజ్‌గా 4 పెడితే వారు 10th Mayన ఒక బ్లాక్‌కు ఎత్తక్షను చేస్తారు 12th of May యింకొక ఊరికిపోతారు, దగ్గరదగ్గరగానే వుంటాయి. 10th చేసుకొని 11thన అక్కడకు సిబ్బందిని మార్చుకొని 12th నాడు అక్కడ ఎన్నికలు జరిపించి 13thన సిబ్బందిని మార్చుకొని, 14th మరొకచోట చేసి 16th ఇంకొక చోట చేస్తే వరుసగా వారం రోజులలో ఆ బ్లాకులో ఎన్నికలు జరుగుతాయి అంటే రాష్ట్రమంతటా జరుగుతాయి. కాని ఒక డిస్ట్రిక్టువారిని ఇంకొక డిస్ట్రిక్టుకు ఆ టీచర్లను ఆ పోలింగు ఆఫీసర్లను, ఆ క్లార్కులను వీళ్ళందరిని మార్చాలంటే బోలెడంత ఇబ్బంది ఖర్చు అవుతుంది Polling stations కొద్దిగానే ఉంటాయి కాబట్టి ఇది బాగుంటుందని చెప్పి ఆలోచించి చేసి నటువంటిది దీనిలో ఎవరైనా

ఉంటే దుడుక్కున అటుపోయి పప్పులో కాలువేస్తాడేమోనని భయం ఉండవచ్చు. ఇద్దరు ఈ పార్టీవారిని, ఇద్దరు ఆ పార్టీవారిని పెట్టితే నలుగురుంటారన్నారు ఇదివరకు ఉండేచట్టంలో Conciliation Boardకు సర్పంచ్ ప్రెసిడెంటుగా ఉండాలని ఉన్నది అది సరైనది కాదనిపిస్తోంది ఒకప్రక్క పంచాయితీ ప్రెసిడెంటును న్యాయపంచాయితీనుంచి రడదీసి వేరుగా పెట్టాలని ఉన్నది మా అనుభవంలో political workers ప్రతిచోట స్వంతంగా cases నిర్ణయించడానికి పోతుంటే అనవసరంగా చిక్కులవస్తాయి అట్లాకాకుండా అటు ఇద్దరు ఇటు ఇద్దరు వచ్చి, నలుగురూ unanimous గా ప్రెసిడెంటును ఎన్నుకుంటే సంతోషం ఎన్ను కొనడానికి fail ఆయితే దానితో ఆ chapter close చేస్తే మేలుగాని అనవసరంగా పంచాయితీ ప్రెసిడెంటును అక్కడ పెట్టితే చిక్కులుంటాయి, పంచాయితీ ప్రెసి డెంటుకు చిక్కులు కలిగించడానికి అవకాశం ఉంటుంది

న్యాయపంచాయితీ రిజిష్టరుపెట్టాలి Oral గా application ఇవ్వవచ్చు, ప్రాతపూర్వకంగా కేసుపెట్టాలని లేదు Oral గా ఇచ్చినా, రిజిష్టరు maintain చేసే బాధ్యత న్యాయపంచాయితీకి ఇచ్చారు న్యాయపంచాయితీ సభ్యుల Oath taking గురించి ఉన్నది రూల్సుచేయాలి వీరు చేసే పనులు — భార్యా భర్తల తగాదాలు విడాకుల తగాదాలు, maintenance తగాదాలు వస్తాయి గౌ మల్లా రెడ్డిగారు ప్రత్యేకంగా చెప్పారు దానిని దృష్టిలో పెట్టుకొని ఈ పనులుకూడ న్యాయపంచాయితీలకు వప్పజెప్పడం జరిగింది

Taxation and Finance గురించి క్లుప్తంగా మనవిచేస్తాను Taxation sources ఎన్నైతే పన్నులు వేసుకొనుటకు వీలుంటుందో, ఆంధ్రలో ఉండేపన్నులు అన్నింటిని తెలంగాణాలో లేనివి వేసుకొనుటకు discretionary powers వప్పజెప్పబడ్డాయి Duty on transfer of property గురించి — ఇదివరకు mortgage మీదకూడ తీసుకునేది ఉన్నది Mortgage లో — with possession and without possession అనేది ఉన్నది Without possession గురించి ఇదివరకుండే ఆంధ్ర ప్రొసీజరులో ఏమీలేదు Without possession వైన 5% పెట్టుటవలన industrial development పనులలో ఇబ్బందులు కలుగుతున్నాయి Without possession కు ఆంధ్ర ప్రొసీజరు పెట్టుకోవాలని అనుకొన్నాము ఇప్పుడు ఉన్నదానిని ఈ చట్టం అమెండ్ అయ్యేలోగా abeyance లో పెట్టాలన్నాము. ఈ చట్టం అమెండ్ కాగానే రెండు ప్రాంతాల్లో ఒకే పద్ధతి వుంటుంది

Land Cess, Education Cess పెట్టినప్పుడు కొన్ని రేట్సు రెండు ప్రాంతా లలో వేరువేరుగా పెట్టాము ఆ విధంగా తెలంగాణాలో without possession, or

with possession కూడా mortgages మీద యివ్వటానికి చేసేటప్పుడు 2% వరకు పెట్టితే బాగుంటుందని ఉన్నది అది rulesలో పెడతారు ఆక్టులో రాదు.

Unreserved forests, పంచాయితీలకు vest కావాలనేది ఉన్నది. దానిలో సాధకబాధకాలు ఉన్నవి As a principle యిబ్బందిలేదు రెవిన్యూ డిపార్టుమెంటు, ఫారెస్టు డిపార్టుమెంటు ఆలోచించిన తరువాత తెలంగాణా ఆక్ట – enabling clause ఇందులో పెట్టితే బాగుంటుందని అనుకొన్నాము Unreserved forestsలో కూడా categories ఉన్నవి Blanketగా ఒకటే క్లాజు పెట్టితే practical difficulties వస్తాయని అది రూల్సులో పెట్టుటకు వీలుగా enabling clause పెట్టబడింది.

Irrigation works - banks మీద చెట్లు పెట్టడానికి, fishing చేసుకోనడానికి ferries గురించి కూడా ఉన్నది పోరంబోక్కు గురించి అధికారాలు పంచాయితీలకు వప్పజెప్పడానికి అంగీకరించ బడింది

ఈ బిల్లుకు బిజినెస్ అడ్వైజరీ కమిటీలో ఆరు రోజులు కేటాయించారు గౌరవ సభ్యుల సలహాలు తీసుకొని యిన్ని మార్పులు చేసిన తరువాత అంత సమయం పట్టదని అనుకుంటాను

ఏమయినప్పటికి యిక్కడ చర్చలో పాల్గొనే గౌరవ సభ్యులు చెప్పే విషయాలు వినాలని, తెలుసుకోవాలని ప్రయత్నం చేస్తానని మనవిచేస్తూ ఈ బిల్లును ప్రవేశపెడుతున్నాను

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య —Revenue tank bunds మీద చెట్లు యిదివరకు రెవిన్యూవారు వేలంపాడితే ఆడబ్బు రెవెన్యూకు పోయేది ఇప్పుడు దానిలో పంచాయితీలకు యివ్వడానికి ఆలోచించారా ?

డా॥ యం. చెన్నా రెడ్డి — వేలంవేసే అధికారం, ఆడబ్బు పంచాయితీలకు వప్పజెప్పుతాము

(శ్రీ) వి శ్రీకృష్ణ — అధ్యక్షా ! ఆర్గనైజేషన్ ఆఫ్ విలేజ్ పంచాయత్స్ గురించి 1950లో మన కాన్‌స్టిట్యూషన్‌లో (Article 40) "The State shall take steps to organise village panchayats and endow them with such power and authority as may be necessary to enable them to function as units of self government"

అని సూచించటం జరిగింది ఇప్పటికి 13, 14 ఏండ్లు అయిన తరువాత ఆలాంటి పద్ధతిలో మన విలేజ్ యూనిట్స్ ఏర్పాటు చేసుకోటానికి ప్రయత్నం జరుగుతున్నది. మన కాన్‌స్టిట్యూషన్ లో పేర్కొన్న ప్రొవిజన్ ఆచరణలో తీసుకరావటానికి 13,14 ఏండ్లు తీసుకున్నామనే విషయం మనం ఈ సందర్భంలో గుర్తుపెట్టుకోవాలి మంత్రి గారు చెప్పినట్లు యీ బిల్లు మొదట 1959 అక్టోబరులో గత శాసనసభలో ప్రవేశ పెట్టడం జరిగి సెలెక్ట్ కమిటీకి పంపబడింది 1960–61 సంవత్సరాలలో కొంత పని జరగటం, 61 లో కొన్ని సూచనలు అమెండ్‌మెంట్స్ యివ్వడం 1962 జులై 18 న యీ శాసన సభలో ప్రవేశపెట్టబడి మళ్ళి సెలెక్ట్ కమిటీకి పంపటం జరిగింది మొత్తంమీద నాలుగు సంవత్సరాల తర్వాత 63 నవంబరులో యీ హౌస్ ముందుకు యీ బిల్లు వచ్చింది ఈ బిల్లుకు చాలామంది చాలా రకాలుగా సలహాలు, సూచనలు ఇవ్వటం జరిగింది లాకమిషన్ వారు, లామినిస్టర్స్ కాన్ఫరెన్సులో వివిధ రాష్ట్రాలమినిస్టర్స్ హైకోర్టువారు ఖద్దుఅధ్యక్షతన కాంగ్రెస్ పార్టీవారు ఏర్పాటుచేసిన కమిటీవారు, లోకల్ సెల్ఫ్ గవర్న్‌మెంటు మినిస్టర్సు కాన్ఫరెన్సులో వివిధ రాష్ట్రాల లోకల్ సెల్ఫ్ గవర్న్‌మెంటు మినిస్టర్సు, రాజస్థానుకు వెళ్ళి పరిశీలించి వచ్చిన స్టడీటీమ్‌వారు, పంచాయతీ ఆర్గనైజేషన్స్ – వీరందరు అనేక మంచి సూచనలు, సలహాలు ఇచ్చినారు. వారందరి సూచనలు, సలహాలు తీసుకోవటం జరిగింది అవన్నీ పరిశీలించిన తరువాత, ఇంత శ్రమ అయిన తర్వాత, ఇంత ప్రసవవేదన అయిన తర్వాత ఒక బిడ్డ మన ముందుకు వచ్చింది. ఆ బిడ్డ కురూపి మాత్రం కాదని నేను అంగీకరిస్తున్నాను వారందరు సూచించిన, సలహా లిచ్చిన కొన్ని మంచి ప్రజాస్వామిక పద్ధతులను మాత్రం ఇందులో తీసుకరావటానికి కృషిచేసిన సెలక్టకమిటీ మెంబర్సును, ఆ సలహాలు, సూచనలు యిచ్చిన ఇతరులను అందరని అభినందించవలసి యున్నది అయితే ఆ ప్రజాస్వామిక పద్ధతులను ఇంకా పటుతరం చేయాలి అందుకు ప్రభుత్వం యీ డి – లిమిటేషనుకుగాని, గ్రూపింగుకుగాని, ఏర్పాటు చేసినటువంటి హైపవర్ కమిటీవారు ఇతరులయొక్క, నాన్ –అఫిషియల్స్ యొక్క, సలహాలు తీసుకునే ఏర్పాటు చేస్తే ఇంకా యెక్కువ ఉపయోగకరంగా ఉంటుంది అందుకు ప్రభుత్వం తక్షణమే ఆలోచించాలని మంత్రి గారికి మనవి జేస్తున్నాను, ఇదివరకు చట్టంలో లేనటువంటి కొత్త విషయాలు ఈబిల్లులో ఉన్నవి ఆల్ ఇండియా కాన్ఫరెన్సు ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్న్‌మెంటు మినిస్టర్సు యిచ్చిన సూచనలను బట్టి రాజస్థాన్ వెళ్ళి వచ్చినటువంటి స్టడీ టీమ్‌వారు యిచ్చిన సూచనలనుబట్టి – గ్రామసభ ఒకటి ప్రవేశపెట్టారు ఇది మంచి పద్ధతి అటువంటిసభ ఒకటి తప్పకుండా వేయాలని రిజినల్ కమిటివారి సవరణకూడా ఉంది సంవత్సరానికి రెండుసార్లు గ్రామసభను సమావేశపరచి మొత్తం ప్రజలముందుకు బడ్జెట్ పరిశీలనకు పెట్టటం, ఎడ్మినిస్ట్రేటివ్ రిపోర్టును వారి పరిశీలనకు పెట్టడం అవసరమని యీ బిల్లులో పేర్కొన్నందువల్ల – ఆ ఏర్పాటు చేస్తున్నందువల్ల పంచాయితీలు ప్రజలను దృష్టిలో

పెట్టుకొని, కొన్ని హద్దులకు పరిమితులకు లోబడి పనిచేయటానికి ఉపయోగ పడుతుంది గ్రామసభ ఆ విధంగా ప్రజలను ఎడ్యుకేట్ చేయడానికి వారిలో రాజకీయ చైతన్యం కలిగించడానికి, తమ గ్రామవ్యవహారాల్లో బోక్యం కల్పించుకొని మంచిపనులు వారు చేసుకోడానికి తోడ్పడుతుంది ఈ అవకాశం కలుగజేసినందుకు చాలా సంతోషము న్యాయపంచాయితీ, కన్సీలియేషన్ బోర్డు ఏర్పాటు చేయటానికి నిర్ణయం తీసుకొన్నాము కన్సీలియేషన్ బోర్డును యొక్క ప్రాధాన్యత చాలా వున్నది సాధ్యమయినంతవరకు లా కోర్సుకు గ్రామస్థులు అంతా గురి అయ్యే పనిలేకుండా చేయటానికి, గ్రామాలలో లిటిగేషను తగ్గించేదానికి యీ కన్సీలియేషన్ బోర్డు చాలా ప్రాధాన్యత వహిస్తుందని లా మినిస్టర్సుకాన్ఫరెన్సులో చెప్పటం జరిగింది ఆలక్ష్యం నెరవేరాలంటే కన్సీలియేషన్ బోర్డును, న్యాయపంచాయితీలను తగువిధంగా కాన్స్టిట్యూట్ చేయటం చాలా అవసరం కన్సీలియేషన్ బోర్డులో ఇద్దరు పార్టీస్ ఇద్దరిద్దరిని నామినేట్ చేసుకోటానికి అవకాశం ఉంటుందన్నారు నలుగురు అయితే వెంటనే ఎగ్రిమెంట్‌కు రావటం చాలాకష్టము వారి తరపున ఇద్దరు, వీరి తరపున ఇద్దరు వస్తారు కాబట్టి ఐదవ మనిషిని ఎన్నుకోవటానికి చాలా కష్టము తప్పనిసరిగా ఐదవ మనిషిని ఉంచే పరిస్థితి ఏర్పరచాలి కాబట్టి, మొదట్లోనే డెడ్‌లాక్ వచ్చి అది ఫెయిల్ అయ్యే పరిస్థితి లేకుండాచెయ్యాలి కాబట్టి ఇద్దరిద్దరిని పెట్టటంలోకూడ – మళ్ళీ ప్రభుత్వం ఆలోచించాలని నా అభిప్రాయం. కన్సీలియేషన్ బోర్డు, న్యాయ పంచాయితీ యీ పంచాయితీ – వీటన్నింటికిమాత్రం ఒక రకకంగా, ఒకదానికి ఒకదానికి సంబంధం లేకుండా విడదీసి ఉంచాలి జ్యుడిషియరీపై ఎగ్జిక్యూటివ్ యొక్క ప్రభావం, ఇన్‌ఫ్లుయన్స్ పడే పరిస్థితిలేకుండా దానిని దూరంగా ఉంచాలి కన్సీలియేషన్ బోర్డులో ఉండి, కన్సీలియేషన్‌కు పనిచేసి, పరిశీలనచేసి వచ్చిన వ్యక్తియే జడ్జిగా న్యాయ పంచాయితీలోకి వచ్చే పరిస్థితిలేకుండా చేసుకోవాలి ఇవి ఒకదానితో ఒకటి సంబంధం లేకుండా సెపరేట్ బాడీస్‌గా కాన్స్టిట్యూట్ చేసేపద్ధతి తీసుకురావటానికి ప్రయత్నం చేయా . ఎగ్జిక్యూటివ్ జ్యుడిషియరీమీద ఎట్టి ప్రభావముగాని, ఇన్‌ఫ్లుయన్స్ గాని లేకుండా ఉండేటట్లు చేయాలని నేను మనవి చేస్తున్నాను మా పార్టీకి సంబంధించిన సెలెక్ట్ కమిటీ మెంబర్స్ డిసెంట్ నోట్‌లో పేర్కొన్నట్టు న్యాయ పంచాయితీలకు ఎలక్షన్స్‌మాత్రం లేకుండా చేశారు అదిమాత్రం మంచిదికాదు, అని నా అభిప్రాయము దానికి కారణం పార్టిసిపేటర్స్ ఎగ్రిగేట్ అవుతాయని, కాంప్లికేటెడ్ ఎన్నికన్ మెకానిజమ్ అవసరం అవ్వతుందని, న్యూటబుల్ ఎడ్‌మిక్చర్ ఆఫ్ నామినేషన్ అండ్ ఎలక్షన్ (అప్పుడప్పుడు బ్రహ్మానందరెడ్డిగారు చెబుతున్నది) రావాలని – ఈ విధంగా పరిశీలించటానికి కొంచెం నేరోడవున్ చేసేటటువంటి పద్ధతిలో ఇది అలోచించటం మంచిదికాదు మన వ్యవహారాలు మరింత ప్రజాస్వామిక పద్ధతులలో నిర్వహింప బడాలంటే తప్పకుండా ఎలక్షన్స్ పద్ధతి పెట్టాలని కోరు

తున్నాను కాంగ్రెస్ ఎపాయింట్ చేసిన కమిటీకూడ "Elections as conducive to democratic set up in the village" అని రికమెండ్ చేసింది ఎలక్షన్ సిస్టమ్ న్యాయపంచాయితీలకు పెట్టటంవల్ల న్యాయ పంచాయితీలపైన ప్రజు యొక్క కంట్రోలు ఉంటుంది తామేదైనా పొరపాటుగా చేస్తే మళ్లీ ఎలక్షన్లో ఫేస్ చేయవలసివస్తుంది అన్న భయం ఉంటుంది అందువల్ల వారు జాగ్రత్తగా వ్యవహరించటానికి అవకాశం ఉంటుంది గ్రామసభ సంవత్సరానికి రెండుసార్లు మీట్ ఆవటానికి ఏర్పాటు చేసినపుడు న్యాయ పంచాయితీలకు ఎలక్షన్స్ జరపటానికి అభ్యంతరం ఉండకూడదు జనరల్‌గా పంచాయతీలకు ఎలక్షన్స్ జరిగినప్పుడే న్యాయ పంచాయతీలకు కూడా ఎలక్షన్స్ జరపవచ్చును — న్యాయ పంచాయితీలకు ఎలక్షన్స్ జరిపటానికి పెద్ద సెపరేట్ మెకానిజమ్ అవసరంలేదు మంత్రిగారు ఇది అంగీకరిస్తే, ప్రజాస్వామిక కంటెంట్ పెరగటానికి అవకాశమంటుందని మనవి చేస్తున్నాను ఈబిల్లులో అనేక అనుమానాస్పదమైన అంశాలు ఉన్నాయ్ ఎక్కడయినా న్యాయపంచాయతీ విచారించిన దాంట్లోభాగాలు, కన్‌సీలియేషన్ బోర్డు విచారించిన విషయాలు డిస్‌క్లోజ్ అయినట్లయితే అందుకు పీనల్ క్లాజు దీంట్లో పెట్టారు అది ఒకరకంగా మిస్ యూజ్ అయ్యే ప్రమాదం రావచ్చును గ్రామాలలో కక్షలు ఉన్నప్పుడు కన్‌సీలియేషన్ బోర్డులో ఏ సభ్యుడినైనా యీ పీనల్ క్లాజ్ క్రిందికి తేవటానికి, ఎవరినైనా ఇరుకులో పెట్టటానికి ప్రయత్నం చేయవచ్చును దానిని సేఫ్ గార్డు జేయటానికి తగిన పద్ధతిలో అలోచించాలి పంచాయితీలయొక్క టరమ్ ఆఫ్ ఆఫీసు ఐదు సంవత్సరాలు పెట్టారు న్యాయ పంచాయయితీల యొక్క టరమ్ ఆఫ్ ఆఫీసు మూడు సంవత్సరాలు పెట్టారు ఈ తేడా ఉండడంవల్ల ఎడ్మినిస్ట్రేషన్ కాంప్లికేటెడ్‌గా తయారవుతుంది కాబట్టి ఈ రెండింటి యొక్క టరమ్ ఆఫ్ ఆఫీసు ఒకే విధంగా ఉండే ప్రయత్నం చేస్తే చాల బాగుంటుందని అభిప్రాయం చెబుతున్నాను

పంచాయితి బిల్లును గురించి చర్చలు అయిన తరువాత expert సలహాలు యిచ్చిన తరువాత ప్రజాభిప్రాయం వ్యక్తం అయిన తరువాత Select Committee లో సభ్యులు బాధ్యతగా చురుకుగా పనిజేసినందువల్ల వాళ్ళయొక్క సూచనలను ప్రభుత్వం ఆమేరకు ప్రజాస్వామిక పద్ధతులలో అంగీకరించడానికి సిద్ధమై పంచాయితీ యాక్టులో యిదివరకు ఉన్నటువంటి అభ్యంతరకరమైనవి ప్రజాస్వామిక విరుద్ధమైనవి కొన్ని మార్చినది ఒక రకంగా improvement ఉన్నది అందుకు తప్పకుండా అభినందిస్తున్నాము Territorial wards వల్ల చాల యిబ్బందులు ఉన్నాయి Triple member constituency కూడ single member constituency కంటెనో, double member constituency కంటెనో తక్కువపెట్టి తమ గ్రూపుకు పంచాయితీలలో బలం తెచ్చుకోడానికి చేసినటువంటి ఉదాహరణలు చెప్పాలంటే ఒక్కొక్క జిల్లాలో పదులు సంఖ్యలో చెప్పగలుగుతాము ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా

పంచాయితీలో గ్రూపుల ప్రాబల్యం కోసం ఉపయోగపెట్టు కొన్నటువంటి పద్ధతి ఇదివరకు అట్లాంటిది ఉండడంవల్ల చిక్కువచ్చినది ఇప్పుడు Award system కాకుండా single member constituency పెట్టి, మంత్రిగారు వివరించినట్లు వరస వారీగా ఓటర్ల సంఖ్యను ప్రధానంగా తీసుకొని ఒకటినుంచి 70 అనో, 70 నుంచి 140 అనో, ఆ పద్ధతిలో rules fiame చేస్తాము అని చెప్పినందుకు చాల అభినందిస్తున్నాము. ఈ పద్ధతి పెడితే అలాంటి అవకతవకలు లేకుండా ఉండడానికి అవకాశం వుంటుంది అది ఒక మంచి సూచన As far as possible అని ఉన్నది దానిని వివరించారు ఒక యింట్లో సగం అటు, సగం యిటు ఉంటే మారుస్తాము అన్నారు As far as possible అని ఉండడంవల్ల మళ్ళీ మొదటికి వచ్చి అట్లాంటి ప్రయత్నం చేయడానికి అవకాశం ఉంటుంది అది దృష్టిలో పెట్టుకొని అలాంటిది లేకుండా rules fiame చేసేటప్పుడు చాల జాగ్రత్తగా ఉండాలని మంత్రి గారికి చెపుతున్నాను Secret ballot పెట్టారు బాగానే వుంది దీనికి కొంచెం add చేయాలని అడుగుతున్నాను Marking System పెడితే మంచిది అది లేనందువలన మునిసిపాలిటీలలో వచ్చిన అభ్యంతరం ఏమిటంటే - చాలా చోట్ల To al number of Votes polled కు co int ngలో ఓట్లకు తేడా వస్తోంది లోపలనుంచి vote చేయకుండా బయటకు తెచ్చినవి- మళ్ళీ వేయలేక miss అయినటువంటివి ఉన్నాయి మునిసిపాలిటీస్‌లో అది ఒక రకంగా నష్టం కలిగిస్తున్నది దానిని దృష్టిలో పెట్టుకోవాలి Women కు Scheduled Castes కు Co-option కాకుండా వాళ్ళకు wards యిచ్చి celectiorలో పెట్టడం అనేది చాలా మంచి సూచన Electoral rolls విషయంలో యిప్పుడు జరుగుతున్నటువంటి అక్రమాన్ని సరిచేయటం కూడా సరైనదే Municipalitiesలో 3 రోజులలో election ఉంటే యివ్వాళ voter's listకు లంచాలు యిచ్చుకొని అధికారులను influence చేయగలిగిన మనుష్యులవల్ల మూడురోజుల మందు 100, 200 మందికి vo e చేసేందుకు అవకాశాలు కలుగుతాయి అలాకాకుండా ఒక సారి election date notify అయినతరువాత electorl list freshది మళ్ళీ రాకూడదనేది బాగా ఉన్నది, ఇది ఒక ముఖ్యమైన మార్పు Provision for motion of no confidence పెట్టారు ఇదివరకు లేదు దీనిలో ఒక చిక్కువున్నది Simple majorityతో no confidence motion ఉంటే చీటికి మాటికి మాటేటటువంటి ప్రమాదం ఉన్నదంటున్నారు 2/3rd majority పెట్టిన తరువాత కూడ ఒక చిక్కువున్నది అది కూడ ఎట్లా ove come చేయాలనేది మనం ఆలోచించాలి 2/3 majority ఉంటే గాని no confidence motion పెట్టకూడదు. ఒక vote majority ఉన్నా resolutionనుమాత్రం వ్యతిరేకించి passచేయకుండా చేయవచ్చు అప్పుడు ఒకరకంగా dead-lock create అయితే immediate గా Government దానిని సూపర్‌సెషనో, మరొకటో ఏదోచేయాలి ఇట్లాంటివి చాలా ఎక్కువగా రావడానికి అవకాశం ఉన్నది

2/3rd ఉండడంవల్ల చీటికి మాటికి President ను మార్చే అవకాశం లేకుండా ఉన్న ప్పటికి resolution ను వ్యతిరేకిస్తే complications వస్తే దానిని ఏరకంగా పరిష్కరిం చాలి అనేది కూడ ఆలోచించాలి అందుకు simple majorityవుంటే చాలును నేదిగా మార్చటం అవసరం మొత్తంమీద no confidence motion ఒకరకంగా ఉపయో గంగా ఉన్నదని చెపుతున్నాను Three monthsలో three meetings పిలవక పోతే Presidentship పోతుందని అనినందువల్ల Presidents యిష్టంవచ్చినట్లు ప్రవ ర్తించకుండా జాగ్రత్తగా ఉండేదానికి వీలు ఉన్నది Records hand over చేయక పోతే యిదివరకు చాలా సమస్యలు వస్తున్నాయి లోగడవున్న పంచాయితీ ప్రెసిడెంట్ పోయి కొత్త President వస్తే records ఆవక తవకలుగా ఉంటే hand over చేయనప్పుడు యిందులో శిక్షగాని, రు 1000 లు జరిమానాగాని వేయ డానికి అనుగుణంగా clause పెట్టినందువల్ల record, లో కూడ జాగ్రత్త పడటానికి అవకాశం ఉన్నది రాజస్థాన్ వెళ్ళి వచ్చిన తరువాత Study team యిచ్చిన సూచన అయిఉంటుంది అక్కడ ఒక clause పెట్టి వాళ్ళు చేస్తున్నారు అది మనం కూడ పెట్టుకోవడం చాలమంచిది. Sarpanch కి Administrative control over the Executive Officer చాల అవసరం Dual executive authority ఉండి ఒకరిమీద ఒకరికి అధికారం లేకుండా యిష్టం వచ్చినట్లు ఉండేటట్లయితే సరిగా functioningకు వీలులేనటువంటి పరిస్థితులు వస్తున్నాయి B D O పంచాయితీ సమితి ప్రెసిడెంట్‌కు secretary గా పనిచేసేటట్లుచేసి, ఆవిధంగా Executive Control over the Executive Officer పంచాయితీ ప్రెసిడెంట్‌కు ఇవ్వడంఅనేది ఒకరకంగా ఉపయోగంగా ఉంటుంది Stay order for the election ఉండకుండా చేయడం చాలఅవసరం మాజిల్లాపరిషత్ Chairman elections, సభ్యులు అంతా హాజరైసమా వేశం జరగబోయేటప్పుడు stay orderవచ్చి ఆకస్మికంగా ఆగిపోయింది నల్లపాడు సమితి elections వస్తే అంతా సమావేశానికి వెళ్ళినప్పుడు 10 గంటలకు stay order యిచ్చి, same judge 11 గంటలకు vacate చేశాడు పెదకాకాని సమితి elections జరగవలసియుంటే, ఆరుగురిని co-opt చేసుకొన్న తరువాత President election జరగబోయేముందు 5 నిమిషాలలో stay order వచ్చింది 2nd time election జరిగేటప్పుడు కూడ stay order వచ్చింది. ఈ లోపల ఇతర ప్రాంతాల M L Cs ను తీసుకువచ్చి తమపార్టీని strengthen చేసుకోడానికి చేసినపని ఇట్లాంటి వన్నీజరుగుతున్నప్పుడు stay order యిచ్చే అధికారం లేకుండా election జరిగిన తరు వాత దానిలో ఏమైనా అభ్యంతరం ఉంటే కోర్టుకుపోయి ఏదైనాచేయవచ్చు Stay orders ను avoid చేయడం వల్ల మంచిపని జరిగింది అని చెపుతున్నాను

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య — Government, interfere కాకూడ దని Act pass చేసిన తరువాతనే వారు ఆ order ఇచ్చారు

శ్రీ వి శ్రీకృష్ణ — అది ఉన్నది తనకు jurisdiction లేని దానిమీద stay order యిచ్చారు ఆయనను ఏమిచేస్తారు? High Court కు పోవచ్చు కాని ఆ judge మీద action తీసుకోడానికి అధికారంలేదు Jurisdiction లేకుండా కూడా influence చేసినటువంటివి ఉన్నాయి కనుక యీ మార్పు ఒకరకంగా ఉపయోగమైనది. Budget pproval కు ఒక time limit పెట్టి, ఆ time limit లో approval కాకపోతే "considered as approved" అని పెట్టినది బాగావున్నది పంచాయితీల functioning కు అభ్యంతరకరంగా ఉన్నటువంటి యీ clause లను మార్చటం ఉపయోగకరంగా ఉన్నదని చెప్పదలచుకున్నాను Five years period ఉన్నది ఇంత long period life యిచ్చిన తరువాత right to call పెట్టకపోయినట్లయితే యిది చాలా నష్టకరంగా పరిణమిస్తుంది ఏదో ఒక రకమైన పద్ధతిలో 5 సంవత్సరాలు చిత్తం వచ్చినట్లు ప్రవర్తించే అవకాశం కలుగుతుంది ఇంత long period యిచ్చిన తరువాత right to re-call అనేది పెట్టడం అవసరం ప్రజలు educate అయి, elected members కూడ electorate కి responsible గా వ్యవహరించాలి అని జాగ్రత్త పడడానికి right to recall అనేది పెట్టినట్లయితే ఇది ఇంకా ఎక్కువ democratic గా function చేయడానికి పంచాయితీల మీద ప్రజలయొక్క ఆలోచన, ప్రజలయొక్క ప్రయోజనాల ప్రభావం పడడానికి అవకాశం ఉంటుంది అది ఒకటి introduce చేస్తే ఉపయోగంగా ఉంటుందని చెపుతున్నాను 87, 88 పేజీలలో overriding powers యిచ్చినవి కొన్ని ఉన్నాయి Provided that the Government may direct that such sentence shall not operate as a disqualification, Disqualification అయిన members ను, disqualification కాదు operate అవక్కరలేదు అనేటటువంటిది యివ్వడానికి గవర్నమెంటు ప్రత్యేకమైన అధికారం పొందే clause యిది 88 వ పేజీలో మరొకటి ఉన్నది Provided that the Government may direct that such sentence shall not operate as a disqualification అని కొన్ని provisions పెట్టారు 57 వ పేజీలో అన్ని enumerate చేశారు Supersession, dissolution అవసరమైన కారణాలన్నీ enumerate చేసి చివర of such powers or is considered by the Commissioner to be otherwise undesirable" అని చాల విస్తృతమైన scope పెట్టారు కొన్ని reasons enumerate చేసి అలాంటి పద్ధతిలో యిది తీసుకువచ్చారు ఆ grounds enumerate చేయడమే కాకుండా ఈ general clause పెట్టడంవల్ల నష్టం కలిగేటట్లుగా ఉన్నది

Page 105

"The Government may, either generally or in any particular case, issue such order or give such

directions as they may deem fit, in respect of any action taken or omitted to be taken under section 123, section 124 or section 125 "

ఇలాంటివి ఇంకా కొన్నివున్నాయి వాటిని అమెండుచేసి పంచాయితీలపై departmental interference ఎక్కువగా లేకుండా చేసే పద్ధతి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను

ఇంక పంచాయితీల ఆర్థికవనరుల విషయమున్నది బండి సక్రమంగా నడవాలంటే fuel కావాలి ఈ ఆర్థిక వనరుల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొనవలసి వున్నది Land revenue లో కొంత పర్సంటేజ్ యివ్వండి అంటే– యిస్తున్నాం అంటూ కొన్ని విషయాలు చెబుతున్నారు 25 నయాపైసలు per head పంచాయితీలకు కంట్రిబ్యూట్ చేస్తున్నాం, అలాగే సమితులకు కూడా 25 నయాపైసలు యివ్వడం జరుగుతున్నది అందులో 80, 90% అడ్మినిస్ట్రేషన్ ఖర్చులకు పోయినా తక్కిన 10% గ్రామంకే వస్తుంది, ఇంకొక 25 నయాపైసలు రాష్ట్రం మొత్తం మీద ఈక్వలైజేషన్ ఫండుగా యిస్తున్నాం, అది మాచింగ్ గ్రాంట్, ఇతరంగా aid క్రింద కొంతయిస్తున్నాం, యింకొక 30 నయాపైసలు కమ్యూనికేషన్స్‌కు పంచాయితీ సమితులకు యిస్తున్నాం. ఇదంతా లెక్క వేసినప్పుడు 80% లాండ్ రెవిన్యూవారికే పోతున్నది గదా అని లెక్కలు చెబుతున్నారు అయితే యిదంతా గ్రామాల అభివృద్ధికి సక్రమంగా వెచ్చుతున్నదా అంటే – అదేమీ కన బడడం లేదు ఎస్టిమేట్సు వేయడం, అందులో మిగుల్చుకోవడానికి ప్రయత్నించడం తప్ప contributions అన్నీ వస్తున్నాయనుకోవటం భ్రమతప్ప మరేమీకాదు ఇలా ఫలానాదానిక్రింద, యింత యిస్తున్నాం అని లెక్క చెప్పడంకన్న ఒకే పద్దుగా గ్రామాలలో, టౌనులలో పనులకొరకు ప్రత్యేకంగా వారికిస్తే కొంతవరకు పరిస్థితి బాగుపడుతుందని మనవి చేస్తున్నాను డెవలప్ మెంటు వర్క్సువారు ఎక్కువగా, చురుకుగా చేసుకొనడానికి కూడా అవకాశముంటుంది 9 కోట్ల రెవిన్యూకి లెక్కన్నున్నపుడు పై విధంగా నిర్ణయించారు ఇప్పుడు అదివెరిగింది ఆదామాషాలో పెంచి పీ గ్రామానికిగ్రామం రివెన్యూవసూళ్లు 30% గ్రామానికే కేటాయించటం అవసరం ఇంకా, కంపల్సరీ లేబర్ కంట్రిబ్యూషన్ చాలా చెడ్డఫలితములను యిస్తున్నదని చెప్పాలి దీనిని తొలగించడం మంచిదని నాఉద్దేశం గ్రామసభను ఏర్పాటు చేస్తున్నాం వారిద్వారా గ్రామాలలో చేసుకొనవలసిన పనులనుగూర్చి ఉత్సాహపరచి వాలంటరీగా పెట్టడంమంచిది అంతేగాని, దీనిని కంపల్సరీ చేయడంమాత్రం మంచిది కాదు. I L O (International Labour Organisation) యిది తప్పు అని భావించి, దీనిని వ్యతిరేకించినట్లు తెలుస్తున్నది అలాగే కేంద్రప్రభుత్వం

నియమించిన టాక్సేషన్ ఎంక్వయిరీ కమిటీవారు యీ సూత్రానికి భిన్నంగా రిమార్కు వ్రాసినట్లుగా తెలుస్తున్నది గ్రామసభతో సంప్రదించి వారి పూర్తిఅభిప్రాయాన్ని తీసుకొని చేయాలి దీనిని కంపల్సరీ అని గాకుండా వాలంటరీగా అని ఏర్పాటు చేయడం అవసరమని, ఆవిధంగా మార్పుచేయమని నేను కోరుతున్నాను ఇందులో దాదాపు 237 క్లాజులు వున్నాయి దీనిలోని మెకానిజం కూడా చాలా కాంప్లికేటెడ్‌గా తయారయింది పంచాయితీలు, township, కన్‌సీలియేషన్ బోర్డులు, న్యాయపంచాయితీలు, యివన్నీ నిండి మెకానిజం చాలాకాంప్లికేటెడ్‌గా తయారయింది వీటికి ప్రత్యేకంగా కొన్నిరూల్సు వున్నాయి. ఇదంతా చాలా డిఫికల్ట్ ప్రొసెస్‌గా తయారయింది గ్రామంలోని మామూలు పౌరుడు దీనిని అర్థంచేసుకొనడం చాలాకష్టం అందువలన ప్రభుత్వం వెంటనే యిందులోని కొన్ని salient points తీసి ఒక మాన్యువల్‌గా అచ్చువేయించి ప్రజలకు అందజేయాలి అలాగే పంచాయితీ బిల్లు తెలుగులో అచ్చువేయించి ప్రజలకు అందుబాటులో వుంచాలి అలాగే పంచాయితీబోర్డు ప్రెసిడెంట్సుకు, యితరులకు తగు ట్రెయినింగ్ యిచ్చి వారిని equip చేయవలసిన బాధ్యత కూడా ప్రభుత్వం తీసుకోవాలి లేకపోతే యీ మెకానిజాన్ని వారు అర్థంచేసుకోవడం కష్టం ఇంజినీరింగు డిపార్టుమెంటులో adequate staff లేకపోవడంవల్ల పనులు చాలా ఆలస్యంగా జరుగుతున్నాయి ఉత్సాహంగా పనులు చేయాలనుకుంటే ఏమాత్రం సాధ్యంకావడం లేదు అంతేగాక, వివిధ డిపార్టుమెంటుల ఇంజనీరింగ్ స్టాఫ్ మధ్య కో-ఆర్డినేషన్ లేదు డిస్ట్రిక్ట్ లెవెల్‌లో కొన్ని యింజనీరింగ్ యూనిట్స్‌ను తయారుజేసి, వారికి adequate staff ను యిచ్చి, తగు విధంగా activise చేసి పనులు చేయించవలసిందిగా కోరుతున్నాను. దీనిని పరిశీలించవలసినదిగా మంత్రివర్గాన్ని కోరుతున్నాను

అలాగే, పంచాయితీల ఫంక్షనింగ్‌కు సంబంధించి ఆయాపంచాయితీలలో వారి activities, అనుభవాలపై రిపోర్టులు పంపించమన్నారు బ్లాక్ లెవెల్ నుండి జిల్లాపరిషత్తులకు, పరిషత్తులనుండి ప్రభుత్వానికి యీ రిపోర్టులు పంపించడం జరుగుతుంది వీటిని కన్‌సాలిడేట్ చేసి, పిరియాడికల్‌గా ప్రచురించి సర్క్యులేట్ చేస్తే ఒకరి అనుభవాలు మరొకరికి exchange అయి educate కావడానికి అవకాశముంటుంది ఈ విషయంలో కూడా శ్రద్ధతీసుకొనవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను ఈ పంచాయితీ బిల్లుల్లోవున్న మెలికలను సరిచేసి, నేను యింతకుముందు మనవిజేసిన సూచనలను దృష్టిలో వుంచుకుని అవసరమైన మార్పులుచేస్తే యీ పంచాయితీ బిల్లు ప్రజాతంత్ర పరిపాలనకు కొంతవరకు దోహదకారి అవుతుంది ఈ సందర్భంలో మరొక ముఖ్యవిషయాన్ని తమద్వారా ప్రభుత్వానికి చెప్పదలచుకున్నాను మనం ఎంతగా యీ పంచాయితీలను units of self-government గా అభివృద్ధి చేయాలనుకున్నా, మనమంతా, భారత రాజ్యాంగమనే ఒక పెద్దచట్రములో వున్నామనే విషయం మరచిపోకూడదు అనేక రాష్ట్రప్రభుత్వ చట్టాల పరిధిల్లో వ్యవహ

రించవలసివుంద నేది మరచిపోగూడదు భూసంస్కరణలు అమలు జరిపే బాధ్యత పంచాయితీలు నిర్వహించడానికి అవకాశమున్నదని యిందులో చెబుతున్నారు మీరు చేయడానికి ప్రత్యేకంగా ఏమి వున్నది, కో-ఆపరేటివ్ ఫార్మింగ్, కన్సాలిడేషన్ ఆఫ్ హోల్డింగ్స్ యొక్క లక్ష్యాలు, బాధ్యతలు కూడా యిందులో పెట్టారు నేను యింతకుముందు చెప్పినట్లుగా మనమొక పెద్దచట్టంలో వున్నామని, అందువలన యిందులో చాలా లిమిటేషన్స్‌వున్నాయనే విషయం మరిచిపోకూడదు. అందువలన యింతకుముందు నేను చెప్పినట్లుగా అవసరమైన మార్పులను చేస్తే యిది కొంతవరకు వుపయోగకరం కావచ్చునని మనవిచేశాను క్లాజువారీ చర్చవచ్చినప్పుడు ఆ విషయాలు వివరంగా చెప్పడానికి అవకాశముంటుంది ఆ సవరణలు, మార్పులు చేయడానికి ప్రభుత్వం అంగీకరించడానికి ప్రయత్నిస్తుందని ఆశిస్తున్నాను

మాకు గ్రామాలలో కొన్ని రిపోర్టులు వస్తున్నాయి రేపు ఏప్రిల్ మాసములో పంచాయితీలకు ఎన్నికలు జరుపబోతున్నాం దీనిలో రిగ్రూపింగ్, డిలిమిటేషన్‌కు సంబంధించి ఆఫీసర్సుకు భిన్నమైన instructions వెడుతున్నట్లుగా మాకు information వస్తున్నది. తెలంగాణా ప్రాంతములో 500 జనాభాకు, ఆంధ్రప్రాంతములో వెయ్యి జనాభాకు పంచాయితీలను ఏర్పాటుచేయమని ఆఫీసర్సుకు instructions వెళ్ళినట్లుగా మాకు తెలుస్తున్నది మొత్తం రాష్ట్రానికి సంబంధించి యాక్టును చేస్తూ మధ్యలో యీ విధంగా యిదివరకు సెలెక్టకమిటీ చర్చలలోను, యితర చర్చలలోను ఏవి వద్దు అనుకొన్నామో, ఆ విధానాలనే తిరిగి మరొక మార్గంగుండా అమలుజరిపే ప్రయత్నం చేయడం మంచిదికాదు ఇది ఇంటిగ్రేటెడ్ యాక్టయొక్క ఉద్దేశానికే భిన్నమవుతుంది ప్రజాప్రతినిధులతో సంప్రదించి, అభ్యంతరాలను వివరంగా తెలుసుకని, ఆ విధంగా ఏర్పాటుచేసే నిమిత్తం instructions పంపించవలసివుంటుంది లేకపోతే యిదివరకు అంగీకరించిన విధానాలను overlook చేయడమే అవుతుంది, బైపాస్ చేయడమే అవుతుందని దీనిని గూర్చి తిరిగి ఆలోచించవలసిందిగా మంత్రివర్గాన్ని కోరుతున్నాను

న్యాయపంచాయితీలను ఎన్నికల పద్ధతిలో ఏర్పాటుచేసే సూత్రాలు చాల అవసరం దానికి ప్రభుత్వం అంగీకరించాలి. కన్సీలియేషన్ బోర్డులకు, పంచాయతీలకు, న్యాయపంచాయతీలకు వుండే రిలేషన్స — అవి సెపరేట్‌గా ఫంక్షను చేసేటట్లు, ఒకదాని కొకటి ఓవర్‌లాప్ కాకుండా, ఒకదాని ఇన్‌ఫ్లుయన్స్ మరొక దానిమీద లేకుండా విడదీసే సూత్రాన్ని అమలు చేయాలి కంపల్సరీ లేబర్ కంట్రిబ్యూషనుమాత్రం ప్రభుత్వం ఏ పరిస్థితులలో కూడ అంగీకరించకుండా మార్చి వాలంటరీగా వచ్చేటట్లు చేయాలి అలాంటి సూత్రాలలో తగు మార్పులుచేస్తే పంచాయితీ బిల్లు ఆశించిన లక్ష్యాలను దగ్గరలోవుండి పంచాయతీలు డెమొక్రాటిక్‌గా

ఫంక్షన్ను చేయడానికి అవకాశం వుంటుంది ప్రభుత్వ ఇంటర్ఫెరెన్స్ తగ్గించడం అవసరం పంచాయితి పరిపాలనలో అత్యవసరమైనచోటతప్ప అఫీషియల్స్ యింటర్ఫెరెన్సు లేకుండా ఆ క్లాజులను మార్చడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని మనవిచేస్తూ విరమిస్తున్నాను

శ్రీ జె వెంగళరావు (వేంసూర్) – అధ్యక్షా! మంత్రిగారు ప్రవేశపెట్టిన పంచాయితీబిల్లును నేను బలపరుస్తున్నాను ఈ పంచాయతీబిల్లులో వున్న ప్రతి అంశం కూడ ఎంతో కూలంకషంగా అనేక మార్పులు రెండు జాయింటు సెలక్టుకమిటీలు చర్చించిన తరువాత, వివిధ సభలలో తెలంగాణా ప్రజినలు కమిటీ, కన్సల్టేటివ్ కమిటీ సభ్యులు- అందరూ చర్చించి అత్యధికులు సంతృప్తి ప్రకటించిన తరువాతి ప్రవేశపెట్టబడింది కమ్యూనిస్టుపార్టీ సభ్యులు యిచ్చిన డిస్సెంటింగ్ నోట్ చూస్తే కొద్ది చిన్న విషయాలు తప్ప అన్నీ బాగానేవున్నాయని ఒప్పుకున్నట్లు తెలుస్తుంది ఇప్పుడు ప్రతిపక్ష సభ్యులుమాట్లాడిన దానినిబట్టికూడ ఒకటి రెండు క్లాజులుతప్ప ముఖ్యమైన క్లాజులన్నీ కూడ వారు ఆమోదించినట్లున్నది ఆంధ్ర తెలంగాణా విలీనీకరణ తరువాత ఇంటిగ్రేటెడ్ ఆక్ట్ కావాలని చాల కాలంనుంచి అనుకొంటున్నాము రెండు చట్టాలలోవున్న ముఖ్యమైన మంచివిషయాలు ఇందులో క్రోడీకరించబడినాయి తెలంగాణా ఆక్టులో ఇదివరకు కోరిన్ఫిడెన్సు మోషనుకు అవకాశం వుండేది గ్రామ సభ వుండేది ఆది రాజస్థాన్ ఆక్టునుంచి కొత్తగా తెచ్చుకున్నది కాదు తెలంగాణాలో మైనరు పంచాయితీలకుకూడ సీక్రెట్ బాలెట్ సిస్టం వున్నది ఆంధ్ర ఆక్టులో మేజరు పంచాయితీలకేవున్నది ఈ నాడు తెలంగాణా ఆక్టులో ఇదివరకు అనుకూలంగా వున్నవి ఇప్పుడుకూడ అనుకూలంగావున్నవి యిందులో తెచ్చిపెట్టాము ప్రతిరోజు అనుభవంలోకివచ్చే యిబ్బందులను దృష్టిలో పెట్టుకొని తొలగించడానికి కొన్ని క్లాజులలో వీర్వాటు జరిగింది చాలమంది కావాలని కోరుతున్న సీక్రెట్ బాలట్ సిస్టం కూడ యిందులో పెట్టుకున్నాము సింగిల్ మెంబర్ కాన్స్టిట్యూయన్సీస్—జనరలు ఎలక్షనులలోకూడ పీపుల్స్ రిప్రజెంటేషను ఆక్టుప్రకారం డబుల్ మెంబర్ కాన్స్టిట్యూయన్సీలు తీసేశారు – కూడ పెట్టుకున్నాము. షెడ్యూల్డు కాస్ట్స్‌కు, లేడీస్‌కు కూడ డైరెక్టు ఎలక్షను వుండాలన్నాము కో-ఆప్షనుకాకుండా డైరెక్టు ఎలక్షను వుంటే మంచిదని అట్లాచేశారు ప్రతిపక్ష సభ్యులు నోకాన్ఫిడెన్సు మోషనుకు ⅔ మెజారిటీ వుండాలని తెలంగాణా ఆక్టులోవ్వంది, మామూలు తీర్మానాలకుకూడ ⅔ మెజారిటీ వుండాలని అనడం సమంజసంకాదు సాంప్రదాయం ప్రకారం పార్లమెంటులోగాని, అసెంబ్లిలోగాని ఏతీర్మానం అయినాసరే సింపుల్ మెజారిటీయే తప్ప ⅔ మెజారిటీ అంటే ఫంక్షను కావడం కష్టం దానివల్ల డెడ్‌లాక్స్, యిబ్బందులు వున్నప్పటికీకూడ అదేవుండాలని మనవిచేస్తున్నాను

శ్రీ వి శ్రీకృష్ణ — నా అభిప్రాయం తీర్మానాలకు కూడ ⅔ వుండాలని కాదు మెజారిటీవుండాలని కాని డెడ్‌లాక్ వచ్చిందని చేయడంకాకుండా యింకొకపద్ధతి ఆలోచించాలని నా అభిప్రాయం

శ్రీ జె వెంగళరావు — పంచాయితీల ఆదాయం పెంచుకోడానికి కూడా ఇందులో ఎక్కువ అవకాశాలు ఏర్పాటు చేసుకున్నాము ఇదివరకు కంటె యిప్పుడు పంచాయితీల ఆదాయం పెరగడానికి టాక్సెస్ మాండేటరీగా వేశాము

(Sri P V Sivaiah in the Chair)

కొలగారం టాక్సెస్-జాయింటు సెలక్టుకమిటిస్టేజీలో రెవిన్యూబోర్డు మెంబరులను, చీఫ్ కన్సర్వేటరు ఆఫ్ ఫారెస్టులను పిలిపించి అన్‌రిజర్వ్ ఫారెస్టులను ఏవిధంగా హాండ్ ఓవర్ చేస్తారో కూడ తెలుసుకున్నాము గైరాను, గట్టునంబర్సు, పోరంబోకులాండ్సు ఇటువంటివన్నీ పంచాయతీల స్వాధీనం చేస్తే వాటిద్వారా కొంత ఆదాయం పెంచబడి అవి బాగుపడడానికి తిద్వారా అనేక కార్యక్రమాలు గ్రామాలు చేసుకోడానికి అవకాశం వున్నది ఇది ఒక మంచి అవకాశం జిల్లాపరిషత్తులు, పంచాయతీ సమితుల చట్టను ప్రకారము ఫెర్రీలన్నీ పరిషత్తుల, సమితుల మేనేజిమెంటులో వుండడం, పంచాయతీ బోర్డుకు ఆదాయం రాకపోవడం వల్ల కొన్ని రికాలయిన ఫెర్రీలు పంచాయతీలకు యిస్తే బాగుంటుందని ఆ విధంగా ఈ బిల్లులో తేవడం చాలా సమంజసమైన విషయం పంచాయతి ఒక బేసిక్ యూనిట్ డీసెంట్రలైజేషనులో పంచాయతీని చాగా పటిష్టం చేయకపోతే ఏమి చేసినప్పటికీ లాభంలేదనే ఉద్దేశ్యంతో ఎక్కువ ఆదాయాలు కల్పించడం జరుగుతోంది ఆంధ్రలో ఫిషరీస్ రైట్సు పంచాయతీబోర్డుకు యిచ్చేవారు తెలంగాణాలో లేదు మైనరు యిరిగేషను టాంక్సుగా, ఇతర టాంక్సు గాని పంచాయతీలకు యివ్వాలి ఫిషరీస్ రైట్సు కూడ పంచాయతీలకు యివ్వాలి అని నిర్ణయం తీసుకోవడం చాల మంచిది దానివల్ల పంచాయతీలకు ఎక్కువ లాభములు కలగడానికి అవకాశం వున్నది కాటిల్ పౌండ్సు తెలంగాణాలో వెనుకే పంచాయతీల స్వాధీనం చేయబడ్డాయి ఆంధ్రలో యిప్పటికి స్వాధీనం చేయబడలేదు గాని ఈ బిల్లులో అందుకు ప్రొవిజన్ పెట్టుకున్నాము ఇది చాలాఅవసరం కాటిల్ పౌండ్సును సక్రమంగా మేనేజిమెంటు చేయటం వల్ల పంచాయతీ బోర్డులకు ఆదాయం వస్తుంది ఇవి గ్రామమనసబు స్వాధీనంలో వుంచడం కంటె తెలంగాణాలో మాదిరిగా – మొత్తం పంచాయతీ లన్నిటికీ యివ్వడం మంచిది ఈ నిర్ణయం సమంజసంగా వున్నది మంత్రిగారుచెప్పినట్లు ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని ఇండస్ట్రియల్ ఏరియాస్‌లో గాని, నాగార్జునసాగరు – విజయపురి ప్రాంతంలో గాని, కొత్తగూడెం ప్రాంతంలో గాని, పంచాయతులు, మునిసిపాలిటీలు లేనిచోట్లలో టౌన్ షిప్స్ మాదిరిగా పెట్టుకుంటే

మంచిదే జాయింటు సెలక్టు కమిటి స్టేజిలో బాగా చర్చించిన తరువాత ఎన్నిక మీద కొంతమంది సభ్యులతోను, కొంతమందిని నామినేమనుతోను తెచ్చి ఒక స్టాట్యూటరీ బాడీ పరిపాలన చేస్తే బాగుంటుందనుకున్నాము మునిసిపాలిటీలు, పంచాయతీలు లేకుండా ఎవరి దయా దాక్షిణ్యాల మీదనో వదలడం కంటే యీ పద్ధతి మంచిదని పెట్టుకున్నాము ఇవి వచ్చిన తరువాత ఆ బౌన్సులో యిబ్బందులు తొలగిపోతాయని మనవి చేస్తున్నాను ఉదాహరణకు కొత్తగూడెం బౌనులో ఎమినిటీస్ కావాలంటే– ఏ సింగరేణి కాలరీస్ మేనేజిమెంటు దయ మీదనో ఆధారపడవలసివస్తోంది లోకల్ బాడీ వుండాలనే ఉద్దేశ్యంతో ఈ బౌన్షిప్ ఉండాలని పెట్టడం మంచిది ఇదివరకు ఆక్టులో కొన్ని ఇబ్బందులుఉన్నాయి వార్డుంవిభజన కొంతమంది ఇష్టప్రకారం, పలుకుబడి, అధికారం వున్నవారు చెప్పిన ప్రకారం జరుగుతోందనే దానికి కూడా అవకాశం లేదు ఆగ్రామానికి జనాభాప్రకారం వచ్చిన సభ్యులను – ఓటర్లనుబట్టి వార్డులహద్దులు యేర్పాటు చేసుకోవడంవల్ల యిబ్బందులు లేకుండా వుంటాయి సీక్రెట్ బాలెట్ సిస్టం – అది ఒక మంచి సాంప్రదాయం ఏర్పాటుచేసుకున్నామని చెబుతున్నారు మంత్రి గారు చెప్పినట్లు మనం అందరం కూడా ఏకాభిప్రాయంగా పంచాయతీ బోర్డు అధ్యక్షులను రిమూవ్ చేసే అధికారం రెవిన్యూ డివిజినల్ ఆఫీసర్స్‌కు యివ్వడం మంచిదికాదు అట్లాచేస్తే ఎన్నికైన పంచాయతీ బోర్డు అధ్యక్షుల స్టేటస్ తగ్గిపోతుంది వారు కూడా విలేజ్ ఆఫీసర్స్ స్టేటస్‌లోకి వస్తున్నారనే విషయం చెబుతున్నాము ఈ బిల్లులో ఆ బాధ నివారణ అయిపోతుంది ఇప్పుకు కనీసం కలెక్టరు కంటె తక్కువ హోదా లేనివారికి డెలిగేటు చేయాలనే క్లాజు పెట్టడంవల్ల మంచి సాంప్రదాయం వస్తోంది తెలంగాణా ఆక్టులో ఒక డిఫెక్టు కూడా ఉన్నది

తెలంగాణా యాక్టు ప్రకారం సభ్యుల రాజీనామాను అధ్యక్షుడే ఆమోదించవచ్చును ఎవరైనా సభ్యులుచేరి no-confidence motion తెస్తారనిభయపడితే అధ్యక్షుడే రాజీనామాలు సంతకంపెట్టి అమోదించానని చెప్పవచ్చు అటువంటి సందర్భాలు కూడా ఉంటూవచ్చాయి సభ్యుల రాజీనామాలను బి డి వో ఆమోదించాలి ప్రెసిడెంటు రాజీనామాను డిస్ట్రిక్టు పంచాయితీ ఆఫీసరు ఆమోదించాలి అని పెట్టుకోవడంవల్ల ఇదివరకున్నలోపం, అక్రమాలను తొలగించుకోవటానికి అవకాశం కలుగుతున్నది ఇది చాలా మంచి క్లాజు అని వేరుగా మనవి చేయవలసిన అవసరంలేదు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు అప్పాయింట్ చేయడం విషయంలో మనం తీసుకున్న నిర్ణయం కూడా సరియైనదే ఇదివరకు మేజర్ పంచాయితీలకు మాత్రమే ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు ఉండేవారు మైనర్ పంచాయితీలకు లేకుండిరి గ్రూప్ పంచాయితీలను ఏర్పాటు చేసి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను ఏర్పాటు చేయటంవల్ల మంచి సాంప్రదాయం ఏర్పడుతుంది పంచాయతీ అధ్యక్షుని removeచేయాలన్నా చర్య తీసుకోవాలన్నా దైర

ట్లుగా ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు ఉండడంవల్ల అవకాశాలున్నాయి కొన్ని లోపాలుకూడా ఉన్నాయి పంచాయితీ బోర్డు అధ్యక్షునికి పంచాయితీ సమితి, జిల్లా పరిషత్తుల మాదిరిగా డబ్బు మట్టుకునే అవకాశం లేకపోతే clean administration కు అవకాశం ఉంటుందని ఆలోచన చేయడంవల్ల చిన్న పంచాయితీలకు రెండు మూడింటిని కలిపి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరును వేయాలని నిర్ణయం తీసుకోవడం మంచిది అనుకున్నాము అందువల్ల misappropriation కు వీలుతక్కి పని చక్కగా జరిగే అవకాశం ఉందని మనవి చేస్తున్నాను కొంతమంది సభ్యులు పంచాయతీ బోర్డు ప్రెసిడెంటును సభ్యులను recall చేసే అవకాశం ఉండాలని సూచన చేశారు పార్లమెంటులోను శాసన సభలలోను ఆటువంటి పద్ధతి వచ్చిన తరువాత పంచాయితీలకు తీసుకు వెళ్ళవచ్చును ఆ దశలోనికి మనం ఇంకారాలేదు. Recall చేసి ఎప్పటికపుడు నిర్ణయాలు తీసుకునే stage కి మనంరాలేదు No confidence motion ఒకసారి పెడితే తిరిగి సంవత్సరం వరకు పెట్టడానికి వీలులేదని ఇదేబిల్లులో ప్రొవిజన్ పెట్టుకున్నాము ఎలక్షన్ అయిన తరువాత మంచివారైనా చెడ్డవారైనా అయిదు సంవత్సరాల అవకాశం ఉండాలి అంత చెడ్డగావుంటే no confidence motion తీసుకు రావచ్చును అంతకంటె తీవ్రమైన పరిస్థితులు వస్తే గవర్నమెంటునకు సూపర్‌సీడ్ చేయడానికి dissolve చేయడానికి అధికారాలున్నాయి ఆటువంటి పరిస్థితులలో ఎక్కడనో educated and enlightened countries లో వున్న recall పద్ధతిని చదువురాని పంచాయితీ బోర్డులకు వర్తింప చేయాలనడం సరైన సూచన కాదని మనవి చేస్తున్నాను తరువాత 'నయా' పంచాయితీల విషయంలో కొంత వివరణ వచ్చింది మొదటి అంశం చదివితేనే అర్థంఅవుతుంది ఈ బిల్లు యాక్ట్ కావడంతోనే 'నయా' పంచాయితీలు అమల్లులోనికిరావు పంచాయతీ సక్రమంగా సమర్థవంతంగా నడుస్తున్నదని ప్రభుత్వం అభిప్రాయపడినపుడు కలెక్టరు notify చేయాలి, అపుడే 'నయా' పంచాయితీలు force లోనికి వస్తాయి

(శ్రీ జి బాపనయ్య – న్యాయ పంచాయితీలా, 'నయా' పంచాయితీలా?

(శ్రీ జె వెంగళరావు – న్యాయ పంచాయితీలే, కలెక్టరు notify చేసిన తరువాతనే న్యాయ పంచాయితీలు అమలు అవడానికి అవకాశం ఉన్నది పంచాయితీలలో ఎటువంటి తగాదాలు, కక్షలులేవు, సమర్థవంతంగా నడుపుకుంటున్నారు, అధికారాలు దుర్వినియోగం చేయరు అనుకుంటేనే కలెక్టరు notify చేయడం జరుగుతుంది న్యాయ పంచాయితీలను గురించి ఆందోళన లేకుండానే, పంచాయితీల గురించి సమగ్రంగా లోపాలు లేకుండా మనం చేసుకున్నామనే విషయం ప్రతిపక్ష సభ్యులతోసహా అందరూ ఆమోదించడం సంతోషించవలసిన విషయం మినిస్టరుగారు చెప్పినట్లుగా ఎలక్షన్ అథారిటీ ఆఫ్. డి. పో. కాకుండా జిల్లా పంచాయితీ ఆఫీసరును పెడితే

భాగుంటుందేమో జిల్లా పంచాయితీ ఆఫీసరును కలెక్టరుకు P A గా attach చేసారు ఆర్ డి వో లకంటె జిల్లా పంచాయితీ ఆఫీసరుగానే పెడితే భాగుంటుందని సభ్యుల అభిప్రాయంగా కనుపిస్తున్నది ఆ అభిప్రాయంతో నేనూ ఏకీభవిస్తున్నాను కోర్టుల జూరిస్డిక్షన్ విషయమై శ్రీ కృష్ణగారు చెప్పారు ప్రతి విషయంలోను injunction, stay తెస్తూంటే ప్రతి పని ఆగిపోతూంటుంది, ఏ encroachment ను పంచాయితీబోర్డు తీసిపారవేయాలన్నా stay జరుగుతూంటే అభివృద్ధి కార్యక్రమాలన్ని ఆగిపోతూంటాయి ఇందుకు సంబంధించి ప్రొవిజన్ ఉండడం అవసరం అనుకున్నాము ప్రతిఎక్టం కూడా దీనిని ఒప్పుకున్నందుకు సంతోషింపవలసిన విషయం అని మనవి చేస్తున్నాను Functional sub-committees కు ప్రొవిజన్ పెట్టుకున్నాము దాని వల్ల ప్రతి సభ్యునికి ఎక్కువ బాధ్యత కలిగి ఎక్కువ పనిచేయడానికి అవకాశం కలుగుతుంది ప్రస్తుతం food production కు ఎక్కువ ప్రాముఖ్యత ఉంటున్నది అగ్రికల్చర్, హెల్తు, శానిటేషన్, కమ్యూనికేషన్స్ - ఇవి నాలుగు ప్రతి గ్రామానికి కావలసిన అవసరాలు ఈ నాలుగు అంశాలకు functional committees ను పెట్టుకున్నాము సభ్యులు బాధ్యతతో కార్యక్రమం తీసుకుని పనిచేయడానికి వీలుంటుందని మనవి చేస్తున్నాను ఈ బిల్లుపై ఎక్కువగా మాట్లాడవలసిన అవసరం లేకుండానే మంత్రిగారు చాలా శ్రమతీసుకుని అన్ని stages లోను బాగా చర్చించిన తరువాత బిల్లును ప్రవేశపెట్టినందువల్ల ఎక్కువగా controversy లేదు. మనం ఆరురోజులు చర్చ అవసరం లేకుండానే ఆమోదించే అవకాశం ఉంది ఈ బిల్లును ఆమోదించాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను

శ్రీ ఎ వెంకటేశ్వరరావు —అధ్యక్షా,ఈపంచాయతీబిల్లును చదవాలంటేనే చాలా రోజులు పట్టేట్లున్నది చాలా bulkyగా వున్నది సెక్షన్లు ఎక్కువ చేశారు, వివరాలు ఎక్కువ చేశారు అయితే ఇవన్నీ ఆచరణలో ఎంతవరకు పాటించబడతాయనేది అనుమానాస్పదంగా ఉంది తెలంగాణాయాక్టులోని అనుభవాలను దృష్టిలో పెట్టుకొని కొన్నిమార్పులుచేశారు We congratulate the Minister చాల విషయాలున్నాయి వాటి నన్నింటిని పరిశీలించేముందు గ్రామాలలో ఈ నాడు పంచాయతీ కమిటీలు ఎట్లా పనిచేస్తున్నాయో సింహావలోకనం చేస్తే ఎంత Act చేసుకున్నా, ఎన్ని safeguards పెట్టుకున్నా ఉపయోగ పడుతుందా అనే అనుమానం వస్తుంది జిల్లా పరిషత్తుల మీటింగులలో పంచాయతీ కమిటీలు ఎట్లా పనిచేస్తున్నాయో, చూస్తున్నప్పుడు అన్ని పక్షాలవారు గ్రామ పంచాయతీలలో funds తినేస్తున్నారు, గ్రామ కార్యక్రమాలు ఏపీ ఆమలు జరగడం లేదు అని చెబుతూనే ఉన్నారు గ్రామ పంచాయతీలు కక్షలకు, తగాదాలకు పక్షపాతానికి ఆలవాలమైపోయాయని జిల్లా పరిషత్తుల మీటింగులలోను ఇతరత్రా వినబడుతూనే ఉంది వీట్లను ఎట్లా పోగొట్టాల నేది ముఖ్యమయిన

విషయం లేకపోతే ఈ బిల్లు పాస్ చేసి అధికమయిన అధికారాలను ఇచ్చి వనరులను ఏర్పాటు చేయడంవల్ల వెనుకటి అనుభవం దృష్ట్యా ఇంకా తినడానికే ఉపయోగపడుతుందేమో అనే అనుమానం వస్తుంది గత శాసనసభా సమావేశంలో ఒక ప్రశ్నసందర్భంలో మంత్రిగారు సమాధానం ఇచ్చారు

1961-62 సంవత్సరంలో ఎంతమంది గ్రామపంచాయతీ బోర్డు ప్రెసిడెంట్లు తీసివేయబడ్డారు, ఎంతమంది no confidence motion వల్ల తొలగింపబడ్డారని అడిగితే మంత్రిగారు 50, 60 పేర్లను గ్రామాలతో సహా ఇచ్చారు. అందుకు కారకాలను కూడా చెప్పారు దాదాపు అన్ని కేసులలోను misappropriation వల్లనే తొలగింపబడ్డారని తెలిసింది ఆది కూడా దృష్టికి వచ్చినంతవరకే అన్నమాట దృష్టికిరాని వృత్తాంతాలు ఎన్నో వున్నవి వాటన్నింటిని చూస్తే పంచాయత్ రాజ్ successఅవుతుందా అనే అనుమానం కలుగుతున్నది గ్రామ సభకు సంబంధించిన క్లాజు వుంది ఇదివరకు తెలంగాణా ఆక్టులోవుంది ఆంధ్రప్రాంతములో లేకపోవడమువల్ల ఈ integrated billలో పొందుపరచడం జరిగినది తెలంగాణాలో గ్రామసభ చేసిన పనులు ఏమిటి? ఎప్పుడయినా పంచాయతీ ప్రెసిడెంటు ఆ గ్రామ సభను పిలిచారా? పిలచిన వార్తలు ప్రభుత్వము వద్ద వున్నవా? అలా గ్రామ సభను పిలవకపోయినటయితే ఆ సర్పంచ్‌కి వ్యతిరేకముగా చేయవలసిన పని ఏమిటి? తెలంగాణా ఆక్ట్ అనుభవము మనకు వుంది అదే క్లాజును ఇక్కడ కూడా పెట్టారు అదే యిక్కడ పొందుపరచినంత మాత్రాన వచ్చిన ప్రయోజన మేమిటి? Administrative reportను, ఆయ వ్యయ అంచనాలను గ్రామ సభముందు పెడతారు కాని గ్రామసభవారిచ్చే సలహాలు ఏమి? వాటిని పంచాయతీ కమిటీ పాటించాలని ఈ క్లాజులో ఎక్కడా పొందుపరచబడి వుండలేదు గ్రామ సభను సంవత్సరానికి 2 సార్లు పిలవాలని వ్రాశారు పిలవకపోయినట్లయితే వచ్చే disqualification ఏమనేది తెలియపరచ బడలేదు గ్రామసభను ఎవరు preside చేస్తారు సర్‌పంచ్ ఆయన లేకపోతే ఉప సర్‌పంచ్ ఈ ఇద్దరూ లేకపోయినట్లయితే గ్రామసభ పరిస్థితి ఏమిటనేది ఇందులోలేదు

(Mr Deputy Speaker in the Chair)

కాబట్టి ఈ గ్రామసభకు సంబంధించిన క్లాజు నిరుపయోగమని మనవిచేస్తున్నాను

In clause 6 (4) The Grama Sabha shall observe such rules of procedure at its meetings as may be prescribed

(5) Every meeting of the Grama Sabha shall be presided over by the Sarpanch or in his absence by the Upa-

Sarpanch of the Panchayat అని అన్నారు ఏమి రూల్స్ వస్తాయో చూడవలసివుంది

Every meeting of the Grama Sabha shall be presided over by the Sarpanch or in his absence by the Upa-Sarpanch of the panchayat

In the absence of both, who will preside over the meeting? అప్పుడు dissolve అయిపోతుందా ఏమి అనేది ఎక్కడాలేదు సంవత్సరానికి 2 సార్లు గ్రామసభను పిలవకపోయినట్లయితే అది సర్పంచ్‌కి ఒక disqualification అని పెట్టినట్లయితే గ్రామసభయిచ్చే సలహాలు, చర్చలు ప్రజలకు ఉపయోగపడతాయని ఆ విధముగా క్లాజును తీసుకొనిరావడము మంచిదని నేను అభిప్రాయ పడుతున్నాను. Employed as paid legal practitioner on behalf of the panchayat or as legal practitioner against the panchayat అనే disqualification లో ఇంకొక క్లాజు కలిపారు. దీనివల్ల పంచాయతీ కమిటీ పక్షానగాని వ్యతిరేకముగాగాని పనిచేసిన legal practitioners కే వర్తిస్తుందని చెప్పారు ఏదయినా కేసులో పంచాయతీ కమిటీ పక్షాన పనిచేసినంత మాత్రాన ఆయన పంచాయతీ కమిటీకి సభ్యుడుకాడు అని చెప్పడం ఏమాత్రం సమంజసముకాదు. ఏ మెంబరయినా పంచాయతీ కమిటీకి వ్యతిరేకముగా పనిచేస్తే disqualification పెట్టండి పంచాయతీ కమిటీ పక్షాన పని చేస్తున్న వారికి disqualification పెట్టడములో ప్రభుత్వము ఇచ్చిన reason సరిగా లేదు కాబట్టి ఇది ఆలోచించాలని మనవి చేస్తున్నాను. ఈ disqualification ను తొలగించడానికి ఒక అవకాశాన్ని ప్రభుత్వము తన చేతులలో పెట్టుకొన్నది అటు వంటి అవకాశము ఉంచకూడదు. Misuse కావడానికి అవకాశము ఉంటుంది ఒక వైపున disqualification అని ప్రభుత్వమే ప్రకటిస్తూ రెండవ వైపున అధికారం ఉంటుందని 2, 3 సందర్భములలో చెప్పారు అది తీసివేయాలని మనవి చేస్తున్నాను. 'Ceases to reside in the village' అన్నారు అంటే 2, 3 వెలలు బయటకు పోయి వచ్చిన వారికి అవకాశము కల్పిస్తారా? లేక ఆ గ్రామమునుంచి వెళ్ళిపోయినట్లేనా? అది స్పష్ట పరచాలని మనవి చేస్తున్నాను. No confidence Motion ఈ resolution ను R D O కి ఇవ్వాలని చెప్పారు ఈ R D O 2, 3 తాలూకాలు కలసిన సెంటరులో వుంటాడు అక్కడకు పోవడము చాలాకష్టము. రెవెన్యూ ఆఫీసర్ని స్పెషలు పంచాయతీ ఆఫీసర్ని స్పెషలు కొన్ని సందర్భాలలో coordination లేక పోవడమువల్ల సక్రమముగా నిర్వహించబడ్డములేదు. కాబట్టి ఈ అధికారము డిప్టీకి పంచాయతీ ఆఫీసరుకు ఇవ్వండి ఆ ఆఫీసరువచ్చి ఏదయినా పరిస్థితులలో no confidence motion కొరకు విచారణను conduct చేయని పరిస్థితులలో కమిషనరు వేరే ఆఫీసరును పేర్నాటు చేస్తారని ఆ ఆఫీసరు conduct చేస్తారని అన్నారు.

For any reason he is unable to function or conduct the meeting

ఏ సందర్భాలలో అనేది చెప్పలేదు డిస్ట్రిక్ట్ పంచాయతీ ఆఫీసరుకు ఈ అధికారం యిస్తున్నప్పుడు అతడు చేయకపోయినట్లయితే ఈ పవర్సును కలెక్టరు ద్వారా ఇంకొక డిస్ట్రిక్ట్ ఆఫీసరుకో, బి డి ఓ కో, entrust చేయడము మంచిది కాని ఈ విషయాన్ని కమీషనరుకు refer చేయడం కమీషనరు మరల ఇంకొక ఆఫీసరుకు refer చేయటం జరుగుతుంది ఆ ఆఫీసరు ఎంతకాలానికి వస్తాడనేది స్పష్టముగా లేదు The Government shall by a notification in the Andhra Pradesh Gazette, appoint another officer to discharge the functions specified in sub sections 4 to 10 if for any reason the said officer is unable to discharge those functions The said officer shall forward to such other officer a copy of the notice of motion referred to in sub-section (2) and a copy of the notice of the meeting issued under sub-section (3) and such other officer shall attend the meeting convened for the consideration of the motion If for any reason the said officer is unable to preside at the meeting, such other officer shall preside at the meeting and in such a case all the provisions of this section applicable to the said officer shall apply to such other officer" అని చెప్పారు. ఇది no confidence motion ని పూర్తిగా వమ్ము చేయడానికి ఏర్పాటు. చేయబడినట్లు అర్థమవుతోంది

"Tax on the village produce sold in the village by weight, measurement or number

గ్రామాలలో agricultural labour కూడ ధాన్యము కొనుక్కొనడం పరిపాటి వ్రేళ్ళు కొనుక్కొనడం అలవాటుగా వుంటుంది ఏ పొలుకారో, ధాన్యముగాని, ఇతర produces గాని కొనుక్కొంటే tax వేయడము బాగుంటుంది కాని produce అమ్మినపుడల్లా tax వేయడము బాగుండదని మనవి చేస్తున్నాము Agricultural labour పైన పడి వేరేమార్గాలకు దారి తీస్తుంది

"A land cess at the rate of two naya paise in the rupee on the annual rental value of all occupied lands which are not occupied by, or adjacent and appurtenant to, buildings. . . ."

అన్ని భూములపైన కి.స. పైసా చొప్పున tax వేయడానికి అధికారం వుంది. Other than agricultural lands అని పెట్టండి.

Fees for use of porambokes or communal lands under the control of panchayat,

poramboke lands useful for agricultural purposes

తెలంగాణాలో వున్న పోరంబోక్ లాండ్స్‌కి ఆంధ్రలో వున్న పోరంబోక్ లాండ్స్‌కి భేదము ఉన్న సంగతి మంత్రిగారికి తెలుసు కాబట్టి communal lands అని పేరుపెడితే సరిపోతుంది ఇక్కడ పోరంబోకులాండ్స్ agricultural purposesకు ఉపయోగపడతాయి అలాంటపుడు మరీ గందరగోళానికి దారి తీస్తుందని మనవి చేస్తున్నాను.

అంతేకాకుండా house tax సందర్భంలో కనీసం 100, 200 రూపాయలు విలువగల గుడిసెలయినా మినహాయించటానికి పంచాయితి సమితికి అధికారంవుండాలి. గవర్నమెంట్ rules provide చేసి exempt చేయవచ్చునే provision ఇచ్చారు. కాని అది సరిపోదని మనవిచేస్తున్నాను Gairan and bancharai lands shall vest in the panchayat samithis అని అన్నారు అది సమంజసంగా వుండదు Fees, penalties వేసే అధికారాలు వున్నాయి ఇదివరకు లాండ్ ఎన్‌క్రోచ్‌మెంట్ యాక్ట్ క్రింద రెవెన్యు అధికారులే ఈ చర్యలు తీసికొనేవారు అలా జరుగుతున్న సందర్భంలో పెనాల్టివేసే, ఎవిక్ట్‌చేసే అధికారం మళ్ళీ పంచాయితీ సమితికి ఇవ్వటం సరైనదికాదు కనుక కనీసం బంచరాయి భూములనైనా మినహాయించాలని మనవి చేస్తున్నాను

(శ్రీ) పి వెంకటరెడ్డి (ఉదయగిరి) — అధ్యక్షా, పంచాయితి రాజ్యవ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తు మంత్రిగారు ఈ బిల్లును ప్రవేశపెట్టినందుకు వారిని అభినందిస్తూబిల్లునుబలపరుస్తున్నాను గ్రామసభలగురించి మిత్రులుచాలామందిచెప్పారు. తగాదాలు లేని గ్రామాలలో ఏబాధలూ లేక వ్యవహారాలు చక్కగా నడుస్తాయి. పంచాయితీలలో ఎటువంటి objections లేక పనులు జరుగుతున్నాయి స్పర్ధలు వున్నచోట భేదాభిప్రాయాలు వచ్చి law & order చిన్నాభిన్న మయ్యే పరిస్థితులు కూడ కల్గగలవనే భయం కల్గుతూవుంటుంది వాటిని కూడా గ్రామసభ విచారించేటట్లు మంత్రిగారు పరిశీలించాలని కోరుతున్నాను ఎన్నికలను ఎలా conduct చేసేదీ మంత్రిగారు చెప్పలేదు పేర్లు print చేసి mark చేయటం అంటే ఇబ్బంది కల్గుతుంది. Symbols లేక పేర్లు మాత్రమేవుంటే చదువురానివారు గ్రామాలలో ఎక్కువ మందివుంటారు కనుక వారికి ఇబ్బంది కల్గుతుంది ఎక్కువ ఖర్చు, కష్టము అయినా symbols చుండే పద్ధతిని ప్రవేశపెడితే బాగుంటుందని మనవి చేస్తున్నాను ఇటువంటి బిల్లు తేవటం నిజంగా డెమోక్రసీలో చాలామంచిది కాని ఒకేసారి ఇన్ని మార్పులు తీసుకువస్తే ప్రమాదంవస్తుందేమో no confidence motion పద్ధతి ప్రవేశపెట్టటంవల్ల 7, 8, 9 మంది సభ్యులగల మైనర్ పంచాయితీ

లలో దినదినం చిన్న చిన్న తగాదాలవల్ల కూడా ఆ ప్రెసిడెంటుమ దించటానికి ప్రయత్నాలు జరుగుతాయేమో, అందువల్ల దీనిని కొంతకాలం పిదప ప్రవేశపెడితే బాగుంటుందేమో ఆలోచించవలసిందిగా కోరుతున్నాము ప్రెసిడెంట్ కంట్రాక్ట్ తీసికొంటే అతనిని disqualify చేయటం బాగానేవుంది స్పాన్సర్ గావుండి పంచాయితీ పనులుచేస్తే disqualify కాదని ప్రభుత్వం clarify చేయాలని మనవిచేస్తున్నాను ప్రెసిడెంటును remove చేసే power R. D O కు ఇచ్చారు. అలాగాక కలెక్టరుకు ఇస్తే బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను పంచాయితీలు సక్రమంగా నడవాలంటే, పన్నులు సరిగా వసూలుకావాలంటే ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను వేయటం చాలాఅవసరం గ్రూప్ అసిస్టెంట్స్‌ను వేయాలని ఆలోచిస్తున్నాం కాని ఆర్థికమైన ఇబ్బందులు వుంటే village level workers చేత పనులు చేయించుకోవచ్చు వారికి పని తక్కువగావుంది కనుక వారికి పంచాయితీల పని కొంతఇస్తే బాగావుంటుంది Registration of births and deaths పంచాయితీలకు ఇవ్వటం అనవసరం అది గ్రామాధికారులకు ఇస్తేనే బాగుంటుంది డొంక పోరంబోకులు, వాగు పోరంబోకులు పంచాయితీలకు ఇవ్వలేదు. రోడ్డువేయడానికి ఒక చెట్టు అడ్డం వస్తే దానిని remove చేయడానికి కలెక్టరు పర్మిషన్ పొందాలంటే కొన్ని వేలు ఆలస్యం అవుతుంది అలాగే వాగుపోరంబోకులవల్ల పశువులకు మేతలభ్యమై ఆదాయం రావటానికి వీలుంది. అందుచేత వాటిని పంచాయితీలకు ఇవ్వాలని కోరుతున్నాను Cattle pounds ను పంచాయితీలకు ఇవ్వాలని జాయింట్ సెలక్ట్ కమిటి సూచించినందుకు సంతోషం. అవి పంచాయితీలక్రింద వుండడంవల్ల పంచాయితీలకు ఎక్కువ ఆదాయం వస్తుంది

ఇక, న్యాయ పంచాయితీల విషయంలో మనం ముందడుగు వేశాము మారుమూల ప్రాంతాలలో అవి సక్రమంగా పని చేస్తాయా లేదా అనే అనుమానం వున్నా అనుభవంమీద వాటిని సర్దుకోవచ్చు. కాని దానికయ్యే ఖర్చులు సగం పంచాయితీలు భరించాలని ఆ బిల్లులో ఏర్పాటు చేశారు వాటి ఖర్చులు అవే భరించలేని పరిస్థితిలో ఉన్నాయి అందువల్ల ఈ ఖర్చును ప్రభుత్వమే పూర్తిగా భరించాలని మనవి చేస్తున్నాను. పోరంబోకులపై గవర్నమెంటుకు అధికారంలేకుండా పంచాయితీలకు ఇచ్చి గవర్నమెంటుకు అవసరమైనప్పుడు తీసికొనేటట్లు ఉంటే బాగుంటుంది కాని పంచాయితీలకు అవసరమైనప్పుడు ఇస్తామంటే వాటిని పంచాయితీలు తీసికోవడం చాలా కష్టము. ఆలస్యము అవుతుంది. అదికూడా పరిశీలించాలని కోరుతున్నాను. Delimitation of blocks కు సంబంధించి ఒక High power commission ను వేశారు. దానిగురించి క్వశ్చనీర్ కూడా సరఫరా చేశారు. Delimitation చేయడంలో కొన్ని areas విస్తారం కావడంవల్ల కమ్యూనిటి డెవలప్‌మెంట్ కార్యక్రమములు, కాని, తోడ్పడు వేయడానికి కాని అవకాశములు లేకుండావున్నాయి. ఇవ్వన్నీ దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం పంచాయితీలు సక్రమంగా నడిచేటట్లు చేయాలని కోరుతూ సెలవు తీసికొంటున్నాను.

श्री रामचन्द्र राव देशपाडे (नारायणखेड) : अध्यक्ष महोदय। इस विलेज पचायत विधेयक के संबन्ध मे बोलते समय मै सब से पहले यह बात आपकी दृष्टी में लाना चाहता हूँ कि मुझे इस बिल से सबधित सेलेक्ट कमेटी में सदस्य के नाते रहने का सौभगय प्राप्त हुआ है और मै ने वहा कुछ सूचनाओ रखी थी, जिन्हें समाननीय मत्रीजी ने स्वीकार किया, मै इसके लिये उन्हें धन्यवाद देता हूँ। किन्तु दुर्भाग्यवश मैं कमेटी की कुछ बैठकों में उपस्थित न हो सका। इस प्रकार उस समय जो संशोधन मुझे देना चाहिये था वह नही देसका। यदि मैं उन्हें देता तो मुमकिन था कि वे भी स्वीकार होते। आज जब कि मुझे समय मिला है मै कुछ सूचनाअे संमाननीय मत्रीजी के सामने रखने का प्रयत्न करूँगा। मुझे आशा है कि वे इनपर उसी दृष्टी से विचार करते हुअे उनको इस कानून में जगह देने का प्रयत्न करेगे।

मै इस विधेयक पर जनरल न बोलते हुये कुछ विशेष धाराओ की ओर ही ध्यान आकर्षित करना चाहता हूँ। हम ग्राम पचायत बना रहे है जिनके द्वारा हम ग्राम राज लारहे हैं, विकेन्द्रीकरण कर रहे है, डीसेनट्रलाइजेशन (decentralisation) कर रहे है। इसका उद्देश्य यह है कि हम ग्रामों की आर्थिक और नान प्रकार की परिस्थिति सुधारना चाहते हैं। इसके लिये यह आवश्यक होजाता है कि हम उनको औसी सुविधायें भी दें। लेकिन हम इसपर अधिक ध्यान नहीं दे रहे हैं। क्लाज़ 74 (2) a के बारे में मै यह कहूँगा कि यदि इस क्लाज़ का दुरुपयोग किया जाये तो मुझे संदेह है कि सह गुलामगीरी प्रथा यानी सिलेवरी का रिपिटेशन होगा। इस लिये मै कहूँगा कि इस धारा ही को निकाल दियाजाना चाहिये। इसके साथ ही साथ धारा (१४७) (१) में यह कहा गया है कि एलेक्शन के कार्य के लिये यदि किसी बिलडिग या काम्पाउड की आवश्यकता हो तो उसको लेने का अधिकार रहेगा। इसपर मै यह सूचना करना आवश्यक समझता हूँ कि इस प्राविज़न को उसी समय इस्तेमाल करने का अधिकार रखन चाहिये जब कि ग्राम पचायत की बिलडिंग न हो।

धारा ६८ (२) में ट्रांसफ़र आफ़ प्रापरटी पर टेक्स लगाने का अधिकार रखा गया है। इस में ५ प्रतिशत टेक्स का इज़ाफ़ा भी हो सकता है। लेकिन हमारा ग्रामों का अनुभव बतलाता है कि आजकल प्रापरटी पर नाना प्रकार के लोन (Loan) मिल रहे है। यदि इस तरह ट्रासफ़र आफ़ प्रापरटी पर टेक्स रखा जाये तो लोन लेने में असुविधा होगी। और परिणामत: मनीलेन्डर्स जो सूद चार्ज करते है यह टेक्सेस उससे भी बढ़ जावेंगे। और ग्रामों के लोग इन लोन्स से कोयी लाभ न उठा सकेंगे। इसपर विचार करतेहुए कोई योग्य योजना रखीजाये तो अच्छा होगा।

इसके साथ धारा ७३ (१) (ए) में यह बतलाया गया है कि पंचायतों को ग्रामों में जो वाहन रहेंगे उनपर टेक्स लगाने का अधिकार रहेगा। हम ग्रामों की अभिवृद्धी करना चाहते हैं और यह भी जानते हैं कि हमारा देश कृषीप्रधान देश है। जब ऐसी बात है तो कम से कम कृषी करनेवालों के वाहन और कृषी से संबन्ध रखनेवाले वाहनों के लिये इस टेक्स से छूट रखीजाना अच्छा होगा। मै कहूँगा कि यदि आफीशल तौर पर ही ऐसा कोई सशोधन लाया जाये तो बहुत अच्छा होगा। मैं आपकी दृष्टी में हैदराबाद टाउन कमेटीज़ एक्ट १९५१ लाना चाहता हूँ। जो इस समय रिपील होचुका हैं। इस में यह रखा गया था कि :

Section 90 (1) (b) of the Hyderabad Municipal and Town Committees Act, 1951 : "The following vehicles and animals shall be exempt from this tax Carts and draught animals belonging to agriculturists and used in agricultural work."

इसके साथ ही साथ यह बतलाया गया है कि :

Section 91 (2) (d) "Those belonging to agriculturists and kept within the municipal limits and used for their own agricultural work."

इसी तरह यहाँ भी किसानों की जो बडिया होती है उनको छूट देने के लिये कोयी संशोधन लाया जाये तो किसानों को सुविधा होजायेगी।

इसके बाद में कुछ और बाते कहना जरूरी समझता हूँ। न्याय पचायतों के द्वारा हमारे पास न्याय के सबन्ध में एक तरह का प्रयोग होरहा है। क्यों कि देश भर में कहीं ऐसा अमल नहीं है। अगर है भी तो वह सिर्फ कानून बनाने की हद तक होना, एक कागजी अमल होगा। हमारे सामने इसका कोअी अनुभव नही है। अब हम इसके लिये आंध्रप्रदेश को एक पोलिटिकल प्रयोगशाला बना रहे हैं। देश की उन्नती के लिये प्रयोग करना अच्छी बात है। लेकिन इसके लिये भी सामने कुछ अनुभव हो तो उसके प्रकाश में आगे बढना ठीक होता है। मै यह इस लिये कह रहा हूँ कि हमारे पास न्याय पचायतों को आप सिविल और क्रिमिनल दोनों जूरिसडिकशन दे रहे हैं और यह एक्सक्लुजिव जूरिसडिकशन (exclusive jurisdiction) रहेगा। इस बारे में मेरी एक छोटी सी सूचना है कि उसको एक्सक्लुजिव जूरिसडिकशन की बजाये सैमलटेनियस और कनकरेंट जूरिसडिकशन (simultaneous and concurrent jurisdiction) रखाजाना अच्छा होगा। क्योंकि यहाँ यह गुनजाइश रखी गई है कि जब कोई केस कोर्ट को जाएगा तो इसके अधीन वह केस न्याय पचायत को भेज दियाजायेगा। इससे और असुविधा होजायेगी क्योकि वहाँ तो लोग कानून से वाकिफ नही होते। इस लिये मै समझता हूँ कि उनको एक्सक्लुसिव की बजाये सैमलटेनियस जूरिसडिकसन देना चाहिये। और हमें जब उनके काम का अनुभव होजाये और हम यह महसूस करें कि वे सफलतापूर्वक काम करसकते हैं तो उस वक्त उनको एक्सक्लुजिव जूरिसडिकशन देने के लिये कोई संशोधन लासकते हैं।

सिविल जूरिसडिकशन में उन्हें ५०० रुपये का दावो को सुनने का अधिकार दिया गया है। हमारे पास तेलगाने में जो डिसट्रिक्ट मुनिसिफ़ मेजिस्ट्रेट कोर्ट हैं उनको भी ५०० का अधिकार नही है, केवल ३०० रुपये तक के दावो को सुनने का अधिकार

है। और यहाँ पचायतों को ५०० रुपये तक के दावों को सुनने का अधिकार दिया जारहा है जिनके सामने न सिविल प्रोसीजर कोड रहेगा, न ला आफ़ एवीडेंस रहेगा, न क्रिमिनल प्रोसीज़र कोड रहेगा। इससे नाना प्रकार की तृटियां पैदा होंगी। और विशेषकर जब कि हम अभी प्रयोग हो कर रहे हैं तो उनको इतना अधिक अधिकार न दीजिये, केवल १०० रुपये तक के दावों का अधिकार रखये और जब आपको उनका मनुभव होजाये और आप उन्हें समाधानकारक समझें ता आप उनके अधिकार को बढा सकते हैं।

मै इस बिल में कुछ ऐसी भी बाते पाता हूँ जिन्हें मै समझ न सका। मै समझता हूँ कि यदि यह विलेज पंचायत बिल विधान बन गया तो इससे ग्रामों में एक प्रकार की डिकटेटरशिप (dictatorship) उत्पन्न होगी। क्लाज़ १५० और २५२ (२) (३) (४) में ग्राम पंचायतों को टेक्स एसेसमेंट का अधिकार दिया गया है। लेकिन यह ठीक है या नहीं, सही है या गलत, इस बात की जांच करने का अधिकार किसी को भी नहीं। किसी कोर्ट में इस प्रश्न को नहीं उठाया जासकता। यह परिस्थिति हमें कहाँ लेजायेगी यह सोचने की बात है। इस लिये इस सबन्ध में कोई योग्य सशोधन किया जाये तो अच्छा होगा।

मत्री महोदय ने धारा १७१,३ से ताल्लुक से क्रिमिनल प्रोसीजर कोड और ला आफ़ एविडेंस का सबन्ध बताया। लेकिन मुझे इस बारे में सदेह है। आप कानून तो पास कर रहे हैं लेकिन यह समझने की बात है कि ग्राम पंचायतों में कानून जाननेवाले नहीं रहेंगे और इस प्रकार कानून सफल न हो सकेगा। यह ठीक बात नहीं है। इस लिये मेरा विचार है कि पचायत के कार्य से सबंधित जो महत्वपूर्ण कानून है उनका एक नोट, मेनुअल या रिपोर्ट के तौर पर उनको देदियाजाये ताकि वे उसको फालो (follow) करते हुये अपने काम को ठीक तौर पर चलासके। क्यों कि उनके सामने कोयी मूलभूत कानून नहीं रहेगा और वे "हम करे सो कायेदा" वाली बात चलायें तो यह एक तरह की डिकटेटरशिप होजायेगी। इस लिये इस विधेयक में इस प्रकार की सुधारना होनी चाहिये।

धारा १८१ मे न्याय पचायती के लिये ५०० रूपये तक का अधिकार रखा गया है। टैटल टू प्रापरटी के संबन्ध में उन्हें जो अधिकार दिया गया है उसमें कोयी बन्धन नहीं है। इस जूरिसडिकशन पर पुनर्विचार किये जाने की आवश्यकता है।

धारा १८२ और १६४ (५) को देखा जाये तो मालूम होगा कि सिविल केसेस में कोओी वकील नहीं जासकता और दूसरे कलाज़ में बतलाया गया है कि क्रिमिनल केसेस में वकील नहीं जासकेगा। में समझता हूँ प्रत्येक नागरिक को यह मूलभूत अधिकार है कि वह अपना केस किसी न्यायालय के सामने अच्छी ढग पेश करे, आप किसी को भी इस अधिकार से वचित नही कर सकते। ऐसा किया जाना किसी प्रकार ठीक नहीं होगा। १६४, (५) में जो कहागया है कि किसी क्रिमिनल केस में वकील नही जासकेगा तो यह सोचने की बात है कि केस की कानूनी बाते किस तरह सामने आसकेगी और वहां क्या न्याय होसकेगा। मै समझता हूँ ऐसी सूरत में तो श्री. एस. के. डे. के उनकी किताब में बताये हुये विचारों के अनुसार यह न्याय पचायत नही रहेंगे बल्कि अन्याय पंचायतें बन जायेंगी। मै उनकी उस किताब के प्रष्ठ ४१ का कुछ भाग बढकर सुनाता हूँ।

"Nyaya Panchayats as indicated earlier are ridden with factions and fueds In the absence of supervision, firm and organic connection with institutions above, they act instead as Anyaya Panchayats and spread further the virus of communal disharmony in the community."

मुझे सदेह है कि कहीं यह न्याय पचायतें, अन्याय पंचायतें न बन जायें। इस लिये इस में सशोधन लाना ठीक होगा।

क्लाज़ १४६ के सबन्ध में मैंने अपने मिनिट आफ डीसेंट में भी कहा है और यहाँ फिर एक बार कहूगा कि इस प्रकार समझना गलत है कि कोर्ट को अधिकार

देने से गडबड होती हैं, कोर्ट में जाने से केसेस खराब होजाते हैं। हम यह भी देखते हैं कि हर चुनाव में नाना प्रकार की धान्दलिया होती हैं। किडनेपिंग होती हैं। केनडीडेट, प्रोपोजर, सेकन्डर सब को किडनेप (Kidnap) किया जाता है। सगारेड्डी जिले मेदक में म्युनिस्पल एलेक्शन में क्या हुआ यह सब जानते हैं। यह सब देखते हुये भी कोर्ट मे जाने का अधिकार न देना और "हम बोले सो कायेदा" वाली बात चलाना चाहें तो फिर मुझे कुछ कहता नहीं हैं।

क्लाज़ ४४ को जब मैं देखता हूँ तो मेरी समझमें नहीं आता कि आजकल हमारे लेजिसलेशन (legislation) का ट्रेंड (trend) क्या है। जब कोयी कानून बनता है तो उसपर अमल करवाना और करना एकजिक्युटिव का फ़र्ज होजाता है। लेकिन आप हम यहाँ यह देखते हैं कि एक सेक्शन में कोयी काम करना अनिवार्य कियाजाता है। और फिर दूसरे सेक्शन में यह कहा जाता है कि यदि किसी कारण वैसा न हो या इस कानून के अधीन अमल न हो तो पंचायत का कोयी काम अवध न समझा जायेगा मैं समझता हूँ यह कानून में परस्परविरोधी चीजें रखी गई हैं। इसी लिये यह धारा ४४ निकालदेने योग्य है। इसपर विचार करने की आवश्यकता है।

धारा १४१ में यह बतलाया गया है कि:

"Prosecutions and compositions to be reported to the panchayat."

आप पंचायत को उच्चतर अधिकार देना चाहते हैं तो केवल एकजिक्युटिव एथारिटी आकर यह कहदेने से कि हमने फला को प्राजिक्युट किया है, फला को काम्पाउड करदिया है इस प्रकार केवल रिपोर्ट करदेने से कुछ नहीं होना।

यह होना चाहिये कि:

With the previous approval of the Panchayat only prosecutions and compositions should be made applicable.

एकजिक्युटिव अथारिटी कूछ भी करदे और बाद में आकर रिपोर्ट करदे तो इसका कोई अर्थ नहीं रहेगा।

धारा ८१ (३) में आडिटर्स के सबन्ध में बहुत सी चीजें रखी गयी हैं। लेकिन कही भी यह नही बतलाया गया है कि आडिट कब होगी कितने समय में एक बार होगी। हम यह देखते है कि अकसर पचायतों के हिसाबात में गडबड होती है। लेकिन उनकी समयपर आडिट नही होती। उनकी अवधी पाँच साल की रखी गई है। इस पाँच साल मे कमसे कम एक बार तो आडिट होनी चाहिये ताकि उस आडिट के प्रकाश में सरकार को मालूम हो और साथ ही साथ एलेक्टोरेट को भी, पता चले कि कैसा काम चल रहा है और वे उसके प्रकाश में आइदा के लिये सोचसके। मेरे विचार मे हर दो वर्ष मे एक बार आडिट का प्राविज़न रखाजाना ठीक होगा।

इस विधेयक पर यह मेरी कुछ सूचनायें हैं। यदि इनपर विचार किया जाये तो ठीक होगा। आप ने मुझे अपने विचार प्रकट करने के लिये जो समय दिया है उसके लिये में आपका धन्यवाद अपर्ण करता हूँ। मै आशा करता हूँ कि मेरी सूचनाओ पर गवर्नमेट सहानुभूतिपूर्वक विचार करेगी, केवल इस दृष्टि से नहीं देखा जायेगा कि यह अपोजिशन से आये हुये विचार हैं। बल्कि इनपर रचनात्मक दृष्टि से विचार करते हुये उनके लिये आफीशल अमेंडमेंट ही आये जाये तो मै आभारी होगा।

శ్రీ జె మల్లారెడ్డి – అధ్యక్షా, గౌరవనీయ ప్రణాళిక, పంచాయతీరాజ్య అమాత్యులు ప్రవేశపెట్టినటువంటి ఈ బిల్లును నేను సమర్థిస్తున్నాను అంతేగాకుండా వారు ఈబిల్లును ప్రవేశ పెట్టేముందు అనేక స్థాయిలలో Informal Committee లలో అయితేనేమి Formal Committee ల ద్వారా అయితేనేమి సమగ్రంగా ప్రతి విషయాన్ని చర్చించి ప్రతి సభ్యునకు అవకాశం యిచ్చి చాలా చర్చలు జరిపిన తర్వాతనే ప్రతి విషయాన్ని ఇందులో వచ్చేట్లు చూచినారు వారు శ్రద్ధగా సభ్యుల యందు చూపిన ఆదరణకు వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతున్నాను ముఖ్యమైనటువంటి 3, 4 సూచనలను నేను Joint Select Committee level లో చేసినాను అవి అప్పుడు మన్నింప బడలేదు అందులో ముఖ్యమైనటువంటి సూచన ఏమిటంటే – స్త్రీ సభ్యురాండ్ర సభ్యత్వం గురించి మంత్రిగారు ఒక స్త్రీ సభ్యురాలు ఆయినా సరే ఒక చిన్న పంచాయతీలో ఉండేట్లు చూడాలని చెప్పినారు నాకు పంచాయతీలలో ఉన్నఅనుభవాన్నిబట్టి, అక్కడ సభ్యత్వం కలిగినటువంటి వ్యక్తుల అనుభవాన్ని బట్టి పంచాయతీలలో ఒక స్త్రీ సభ్యురాలు ఉంటే బాగుండదని ఇద్దరు స్త్రీసభ్యురాండ్రు ఉండేటట్లు చూడాలని మనవి చేశాను అందుకు గాను, 9 మంది సభ్యులు ఉండేచోట్ల తప్పక ఇద్దరు సభ్యురాండ్రు ఉంటున్నారని, మిగతా పంచాయతీలలో ఒక సభ్యురాలు తప్పక ఉంటుందని శలవు యిచ్చారు నేను చెప్పేది ఏమిటంటే ఒక స్త్రీ సభ్యురాలు మగవారు ఉండే కమిటీలో ఒకే ఒక ఆమె అక్కడ కూర్చుండి వారితో మాటాడటం, ఇంటినుంచి రావడం, వారు మాటాడుతున్నప్పుడు ఆమె ప్రత్యేకంగా వేరుగా కూర్చోవటం ఇది అనుభవ రీత్యా అంతబాగుండదని భావిస్తున్నాను మన శాసనసభలో కూడా స్త్రీ సభ్యురాండ్రు అంతాకూడా ఒకేచోటున కూర్చొంటున్నారు పురుషులం అందరం వయసులో వేరువేరుగా కూర్చొన్నప్పటికి వారికి అటువంటి అవకాశం ఉన్నది కమ్యూనిస్టు సభ్యురాండ్రు అయిన ఇద్దరూ కూడా ఒకేచోట కూర్చుంటారు అందువల్ల ఈ పల్లెటూరు ప్రతి పంచాయతీలో కూడా ఇద్దరు సభ్యురాండ్రు ఉండేటట్లు చూస్తే చాలా బాగుంటుందని ఈ సందర్భంలో నేమి సూచనచేస్తున్నాను ఒక స్త్రీసభ్యురాలుకి, ఒక reserva ion seat, 2సీట్లు పోయిన తరువాత మిగిలేది 2,3 సీట్లే ఉంటాయి స్త్రీసభ్యురాండ్రు మీటింగులలో ఎక్కువగా పాల్గొనరు కాబట్టి అటువంటి అవకాశంలేదని మంత్రిగారు అనవచ్చు అటువంటప్పుడు చిన్న పంచాయతీలో స్త్రీ సభ్యురాలినే తీసివేయండి ఇద్దరు వచ్చేటట్లు చూస్తే బాగుంటుందని మరొకసారి మనవి చేస్తున్నాను మరొక విషయం ఏమిటంటే మనం దేశంలో న్యాయపంచాయతీలను నెలకొల్పాం దాని అవసరం ఉంది కూడా. మన దేశంలో ఈ న్యాయాన్ని సంపాదించుట కొరకు కోర్టులకు పోవటం, చాలా డబ్బు నష్టపడటం మరల గ్రామాదులకు తిరిగి రావడం మనం అనేకసందర్భాలలో చూస్తున్నాం పంచాయతీ రాజ్యం అంటే వెనుకటినుంచి కూడా మనం ఏ పంచాయితీ వచ్చినా వీ

కలతలు వచ్చినా ఏ అభివృద్ధి కార్యక్రమాలుగాని ఏ గ్రామానికి చెందినవి ఆ గ్రామాల్లోనే చేసుకొనేవాళ్ళం కాని యిప్పుడు కోర్టులకు అప్పగించిన తర్వాత న్యాయాన్ని కొనుక్కొంటున్నాం బీద గ్రామస్థులు ఈ కోర్టుల వెంబడి తిరగలేని పరిస్థితిలో ఉన్నారు కాబట్టి మనం ఈ న్యాయపంచాయతీలను నెలకొల్పా లనుకొన్నాం పరిశీలనలు జరిపిన తరువాత న్యాయ పంచాయితీలు నెలకొల్పాలని ఈ బిల్లులో provi ion కూడా ఏర్పాటు చేసినాం అయితే మన శాసన సభ్యులలో చాలామందికి న్యాయపంచాయతీలు నెలకొల్పితే చాల చిక్కులు ఏర్పడుతాయి, గ్రూపులు ఏర్పడుతాయనే అనుమానం ఉన్నది అటువంటి గ్రూపులు ఇప్పుడు మాత్రం లేవా అని అడుగుతున్నాను దీని వల్ల ప్రత్యేకంగా గ్రూపులు ఏ ఏడటం అంటూ ఏమీ ఉండదు

పల్లెటూళ్ళలో నా అనుభవం దృష్ట్యా చెప్పే విషయం ఏమిటంటే, భార్యలు, పిల్లలు, ముసలి తల్లిదండ్రుల గురించిన షికాయితీలు వస్తుంటాయి అత్త కోడళ్ళ తగాదాలు, కొడుకులు, తల్లిదండ్రుల చిక్కులు ఉంటాయి ఈ పిల్లల, భార్యలు, ముసలి తల్లిదండ్రులు పెట్టే షికాయితీలు ముఖ్యంగా బట్టకు తిండికొరకే అని మనవిచేస్తున్నాను. కాబట్టి wife and children అనేదానిలో old parents అనికూడా చేర్చాలని మనవి చేస్తున్నాను

మరొక విషయం ఈ బిల్లు గురించి సమగ్రంగా పరిశీలించడం ప్రతిస్థాయిలో జరుపబడ్డది.

పంచాయితీలతోబాటు న్యాయ పంచాయితీలుకూడ నెలకొల్ప బడాలని సూచిస్తున్నాను అంతేకాకుండా ఈ లిటిగేషన్ తక్కువ అయ్యేకొరకు డైవొర్సెస్ గురించి కూడ చెప్పివుంటే చిన్న చిన్న కులాలవారు, మధ్యతరగతులలో కూడ ఈ డైవొర్సెస్ పద్ధతులు చాలకాలంనుంచి ఉన్నాయి ఈ డైవొర్సెస్ క్రమబద్ధం చేయాలంటే ఒక్క జిల్లా మేజిస్ట్రేటుకే తప్ప ఎవరికీ చేసే అధికారములేదు మినిష్టర్ గారికి ప్రత్యేకంగా మనవిచేస్తే ఈ విషయం నాకు బాగాతెలుసు, కాని అటువంటి ప్రొవిజన్ ఇక్కడచేర్చే అవకాశంలేదని వారు అన్నారు వారు కోర్టుచుట్టు తిరిగి వేసారి, వేసారి నష్టపడుతున్నారు పల్లెటూళ్ళలో గ్రామపెద్దలున్నారుగనుక గ్రామాలలోనే ఈ తగాదాలు తీర్చడానికి ఇప్పటికైనా ఏవైనా ఆలోచనలుచేసి ఆ ప్రొవిజన్ పెట్టాలని నేను మనవి చేస్తున్నాను

అంతేకాకుండా మనము అభివృద్ధికరమైనటువంటి అనేకమైన శాసనాలు చేస్తున్నాము చిన్న చిన్న శాసనాలు ఎపిడమిక్ డిసీజెస్ గురించి కానివ్వండి, సక్సెషన్ గురించి కానివ్వండి, లాండ్ ఎక్విజిషన్ గురించి కానివ్వండి చేసినాము మన శాసన

సభ్యుల కందరకు చాల బాధ, గందరగోళము గావున్న సంగతి ఏమిటంటే ఈ ఆబాది భూముల పంపకం అని అందరకు తెలుసును ఆబాదుల గురించి చాలమంది మాకు భూమిలేదు, భూమిలేదు అని అడుగుతున్నారు మనము ప్రత్యేకంగా ప్రొవిజన్ పెట్టి నాము సంక్షేమ కార్యక్రమముద్వారా దానిని తీసుకొన్నాము కాని ఆ సమస్య మాత్రము పరిష్కారము కాలేదు ఇప్పుడు మాత్రము మన బిల్లు చాల అభివృద్ధి కరముగ ఉన్నది సెక్షన్ 67 లో మనము గ్రామానికి అవసరం అయినటువంటి భూమిని గ్రామ పంచాయతీ గ్రామసభతో ఆలోచించి లాండ్ ఆక్విజిషన్ ఆక్టును అనుసరించి ఆ భూమిని తీసుకోవచ్చునని అన్నారు ఈ విజ్ఞానము మన గ్రామ పంచాయితీలకు కల్గిన దా అనేది ఇంకొక సమస్య. కాబట్టి ఎన్ని అభివృద్ధికరమైన చిన్న చిన్న ఆక్టులు ఉన్నాయో వాటిని ఈ గ్రామ పంచాయితీలకు మనము సప్లైచేయాలి. గ్రామ పంచాయతీ గ్రామసభలు జరిపినపుడు ఈ ఆక్టును గురించి ఇన్ఫర్మేషన్ వీధైనా వాళ్ళకు చెబుతూవుండాలి దానిద్వారా మనదేశములో చేసినటువంటి శాసనముల గురించి ప్రజలకుగూడ బాగా తెలుస్తుంది దానివల్ల బాధ్యతకూడా ఎక్కువ అవుతుందని నేను మనని చేస్తున్నాను అనేకమైనటువంటి విషయాలు జాయింటు సెలక్టకమిటీలో ఇతర స్థాయిలలో చర్చింప బడ్డాయి కాబట్టి నేను ఆ సమస్యలు మనవి చేయుటలేదు. కాని ఆ పేరెంట్స్ అనే పదము ఎక్కువ చేయాలని, తప్పనిసరిగా ఈ చిన్న చిన్న ఆక్టును అన్నీ గ్రామ కమిటీల ద్వారా ప్రచారము లోనికి తేవాలని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ సి మల్లికార్జున (ఎల్లమం) – అధ్యక్ష మహోదయా, ఇంటెగ్రేటెడ్ పంచాయితి కోడ్ ఇప్పుడు గౌరవనీయ మంత్రివర్యులు తీసుకువచ్చినందుకు చాల సంతోషము ప్రజలకు అన్నివిధాల సౌకర్యాలు చేసేటటువంటి కోడ్ను ఏర్పాటు చేసి ఇక్కడ పెట్టినందుకు దానిని సమర్థిస్తూ నాకు తెలిసిన కొన్నివిషయాలు, మా ప్రాంతములో ఉన్న కొన్ని విషయాలు ఈ సభద్వారా ప్రభుత్వానికి తెలియజేసుకొంటున్నాను ఏజెన్సీప్రాంతాలలో, రిజర్వ్ప్రాంతాలలోని పంచాయితీ సమితులకు, కనీసం విలేజ్ పంచాయితీలకు కాకపోయినా ఈ పంచాయతీ సమితులలో ఎలెక్షన్స్ జరిగినప్పుడు ఇంచుమించు మాటికి 62 లెక్క ప్రకారంగా గిరిజనులు వచ్చినప్పుడు ఆయాపంచాయితీలకు తప్పకుండా ప్రెసిడెంట్లకు రిజర్వేషన్ సీట్లుకూడా ఉండడం అత్యవసరమని నాఉద్దేశము విలేజ్ పంచాయితీలకు లేకపోవచ్చు, అయితే సమితులకు మాత్రం అన్ని పంచాయితీలు చేర్చి సంయుక్తంగా ఎలెక్షన్ జరుపుతారు కాబట్టి 23, 30, 40 ఆ లెక్క పూర్వకంగా ఉంటాయి కాబట్టి సదరు పంచాయితీలను లెక్క జేస్తే తాలూకా మొత్తముమీద మాటికి 62 వరకైనా ఏజన్సీవాళ్లు ఉంటారు. అట్టి సందర్భాలలో రిజర్వు ఏరియాలనుంచి ఎలెక్టుకాబడి వచ్చిన ఆ కొండ ప్రజలకు

ప్రభుత్వం న్యాయం చేకూర్చవలసి వచ్చినప్పుడు తప్పనిసరిగా రిజర్వుడ్ కాన్‌స్టిట్యూయన్సీ ఏర్పాటు చేయాలని నాఉద్దేశం

ఏజన్సీలో ఈక్వలైజేషన్ స్కీమ్స్‌కాని, విలేజ్ డెవలప్‌మెంట్ స్కీమ్స్‌గాని, కొంత ప్రజల ఆర్థికసహకారముతోను జిల్లాపరిషత్తు చేసే ఆర్థిక సహాయంద్వారాను నడుస్తున్నాయి కాని వాటికి సరిపోయే డబ్బు ఈ స్టైప్సన్స్‌తో సరిసమానమైనటువంటి ప్రాతిపదికమీద ఈయాలి అభివృద్ధి లేక ఉన్నటువంటి ఏజన్సీప్రాంతములలో ఉండే కొండజాతివారి సౌకర్యార్థం, ఈ పంచాయితీ ఫండ్స్ ఎక్కువగా ఏజన్సీకి ఇవ్వాలి తరువాత కొన్నిప్రాంతాలలో రోడ్లు, ఇతరమైనటువంటి పెద్దపెద్ద పనులు సమితి లెవెల్‌లో చేయాలంటే చాలకష్టముగా ఉన్నది. అన్నివిధాలైన పనులకు సమితి ఫండ్స్‌నుంచి ఖర్చుపెట్టాలంటే ఏమీ ఉండదు వాళ్లకు సరైన ఇండ్లు ఉండవు ఇళ్ళపన్నులులేవు పెద్దపెద్ద వ్యాపారాలులేవు వ్యాపారరీత్యా ఆదాయాలులేవు ఏజన్సీ అనే ప్రత్యేకనామము ప్రభుత్వంవారు నిర్ణయించినది కాబట్టి ఈ ప్రాంతమును డెవలప్ చేయాలంటే ప్రభుత్వమే డబ్బు ఎక్కువగా ఇవ్వాలని ఆపంచాయితీను అభివృద్ధిచేయాలని నేను కోరుతున్నాను

ఏజన్సీలలో ఈ పంచాయితీ ప్రెసిడెంట్లు ఒక్కొక్కప్పుడు కారణాంతరాలచేత సెలవుపెట్టవలసి వస్తుందని ప్రభుత్వానికి తెలుసును కానివారు 3 మాసముకన్న ఎక్కువ సెలవుపెట్టకూడదు అయితే ఏదైనా అవసరం వచ్చినపుడు సంవత్సరములో 6 మాసములు, పవర్స్ వైస్ ప్రెసిడెంటుకు డెలిగేట్ చేస్తే, సెలవు పెట్టడానికి ఏదైనా అవకాశం కలుగజేయడం మంచిదని నాఅభిలాష తెలియజేస్తున్నాను అలా చేస్తే మంచిదేమోనని నానూచన

1962 లో ఏజన్సీలో కొన్ని గోట్ల పంచాయతీ ఎలెక్షన్స్ జరిగినాయి అది రీజన్‌గా మళ్లీ సమితుల ఎలెక్షన్స్ చేస్తారు, పంచాయితీలకు చెయ్యరు అనేరూమర్ వున్నది అది ఎంతవరకు నిజమో నాకు పూర్తిగా తెలియదుకాని, ప్రజలలో ఉండే స్వేచ్ఛ, వారి అవసరాలు, వారి ప్రాతినిధ్యం రుజువుచేసుకోవాలంటే, 1964 లో జరిగేటటువంటి ఎన్నికలు యావత్ రాష్ట్రపంచాయితీలతో సమానముగా ఏజన్సీ పంచాయితీలకు కూడ ఎన్నికలు జరపడం చాల అవసరమని నేను మనవిచేస్తున్నాను తప్పనిసరిగా ఎలెక్షన్ జరిగితీరాలి ఏదైనా డబ్బు అవుతుందేమోనన్నే ఉద్దేశము ఉండినట్లైతే ఏజన్సీలలో డబ్బు ఖర్చు పెట్టరని మనవిచేస్తున్నాను అప్పుడు జరిగినటువంటి ఎలెక్షన్స్ నామకః మాత్రమే మీ జరిగినటువంటివి కాబట్టి వాటిగురించి ప్రజలకు పూర్తిగా అర్థముకాలేదు ఎవరైతే ఏమి అన్నట్లుగా వెళ్లిపోయింది ఇప్పుడైతే అలాగు ఉండదు కాబట్టి తప్పకుండా ఏజన్సీప్రాంతములలో కూడ విలేజ్ పంచాయితీల ఎన్నికలు

జరుపవలెనని తెలియజేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు అర్పిస్తూ విరమిస్తున్నాను

(Sri P V Sivaiah in the Chair)

శ్రీ సి శ్యామసుందరరావు – అధ్యక్షా, ఈ పంచాయితీ బిల్లు ఎంత మంచిదని చెప్పుకొన్నా, ఇటువంటి బిల్సు ఇంకెన్ని వచ్చినప్పటికి, వీటిని అమలు జరిపే టటువంటి విషయంలో ముఖ్యంగా బాధ్యత వహిస్తూన్నటువంటివారు గ్రూపు తత్వంతో వారి ఆలోచనలు కట్టిపెట్టి, ఇవి సక్రమంగా సాయిన పద్ధతులలో అమలు జరపాలనే టటువంటి స్వభావము లేనంతవరకు, ఇది సక్రమంగా అమలు జరగదు రెండవది, ఇదేదో ప్రజాస్వామికమని, ప్రజలకు హక్కులు ఇస్తామని చెప్పుకొంటునప్పుడు గ్రూపు తత్వంతో పనిచేయకుండా, సరిఅయిన ఆలోచన ధోరణిలో దీనిని అమలు జరిపేదానికి ప్రారంభించినప్పుడే, దాని ఫలితాలు మనకు కనపడతాయి లేకపోయినట్లయితే, కొన్నాళ్లుపోయిన తరువాత, ఈ అధికారాలు దుర్వినియోగం చేయబడుతున్నాయని మనకు మళ్ళీ శాసన సభలలో చెప్పుకోవలసినటువంటి పరిస్థితి ఏర్పడుతుంది అందుచేత ప్రధానంగా పాలిస్తున్నటువంటి ప్రభుత్వ వర్గీయులు చట్టాన్ని సక్రమమైన పద్ధతులలో అమలు జరిపేటట్లు చూడవలసియుంటుంది దాన్ని దుర్వినియోగం చేయకుండా, ఆదర్శంగా ఉండవలసినటువంటి బాధ్యత ప్రభుత్వంమీద, ప్రభుత్వ పార్టీమీద ఉన్నదని మనవి చేస్తున్నాను ఉదాహరణకు కాకవరం అనే పంచాయితీలో, మూడు terms నుండి ఒక పంచాయితీ ప్రెసిడెంటు ఏకగ్రీవంగా ఎన్నిక కాబడుతున్నాడు అక్కడ సమితి ఎన్నికలు వచ్చినప్పుడు, ఇరువురిమధ్య పోటీ జరిగింది – ఒక తృతీయునికి, కాపు కులస్తునికి పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు తృతీయుడు – తృతీయుడు తృతీయునికి వోటు చేయలేదనే ఆలోచనతో అక్కడ ఒక group ను ఏర్పాటుచేసి మూడు దఫాలుగా ఏకగ్రీవంగా ఎన్నిక అవుతూ ఎంతో ఆదర్శంగా ఉన్నటువంటి ఆ పంచాయితీ బోర్డు ప్రెసిడెంటును దించాలని అతనికి వ్యతిరేకంగా వోటు చేయించి పట్టుబట్టి చేయించినటువంటి ఘటన జరిగింది అది మంత్రిగారి దృష్టికి రావడంకూడా జరిగింది అది చూచినట్లయితే ఆ పంచాయితీ ప్రెసిడెంటుది ఏ తప్పులేదని, అతని మీద కక్షకట్టి, పనులు జరగకుండా ఇవతల గ్రూపువారు చేసినట్లుగా అర్థమైనందున ఆయనకూడా ఏమి చేయలేక పోయినారని నాకు తెలుసును తరువాత, కలెక్టరుకు అధికారం వచ్చిన తరువాత, కలెక్టరుకు పంపిస్తే, అతను దానిని సమగ్రంగా ఆలోచించకుండా, తప్పు ఎవరిది, ఏమి అని చూడకుండా ఆ పంచాయితీని రద్దు చేయడం జరిగింది ఈ విధమైనటువంటి పరిస్థితులు ఉన్నాయి అక్కడ జరిగిందేమిటి, అక్కడ ఒక school buildingయొక్క roof పాడైంది పంచాయితీ బోర్డువారికి జిల్లాపరిషత్తు వారిచే కొంత grant ఇవ్వబడింది దానిని సరిచేయించుకొనుటకు, ఆ పంచాయితీ వారిని

ఆడిగారు మీరు దగ్గరవుండి చేయించుకొంటారా అని ఆజిల్లా పరిషత్తు ఇచ్చినటువంటి grant ను ఖర్చు పెట్టుకొని ఆ school building రూఫ్ ను బాగుచేసుకోడానికి తీర్మానం పెట్టితే దానినికూడా వ్యతిరేకించారు. అలాగునే ఆ పంచాయితీలో open latrine ఉంటే, దాంట్లో మొక్కలు మొలిచినాయి ఆ మొక్కలు పీకివేయడానికి మహా అయితే 1, 2 రూపాయలు అవుతుంది రు 2 లు పెట్టి బాగుచేయించుకొందామని అంటే ఆ తీర్మానాన్నికూడా వ్యతిరేకించారు అందుచేత ఆ పంచాయితీలను రద్దుచేసినా సమగ్రమైన enquiry జరగాలి అసలు తప్పు వారిదా, లేక వెడు భావముతో వ్యతిరేకిస్తున్నటువంటి వారిదా అనేటటువంటి ఆలోచన చేయకుండా, కేవలం ఏ పని జరగకుండా ప్రతిష్టంభన ఏర్పడింది కాబట్టి పంచాయితీని రద్దు చేయాలనే థోరణిలో చేసినట్లయితే పంచాయితీలు నడవడానికి వీలుకాదు అన్ని విషయాలను కూడా rules తోనో చట్టాలతోనో కట్టుచాటు చేయలేము సమగ్రమైన ఆలోచనా భావన ఉన్నవాడే విస్తృతమైనటువంటి అధికారాన్ని ఇస్తున్నటువంటి ఈ చట్టాలు సక్రమంగా అమలుజరుగుతాయి, లేకపోతే దుర్వినియోగం అవుతాయి దుర్వినియోగమైందని రేపుప్రొద్దున మళ్ళీ మనం ఇక్కడ అనుకోవలసిన అవసరం ఏర్పడుతుంది అది జరుగకుండా చేయవలసిందని ప్రభుత్వాన్ని ముఖ్యంగా కోరుతున్నాను

రెండవది, ఈ పంచాయితీ ఎన్నికలు దామాషా పద్ధతి ప్రకారంగా జరగాలని మేము సూచన కూడా చేశాము అయితే మంత్రిగారు అది ఒక సూత్రానికి సంబంధించిన వ్యవహారమని దానిని ఆలోచించలేదు కాని దానిని కూడా ఆలోచించవలెనని కోరుతున్నాను ఇతర రాష్ట్రాలకంటే, మనరాష్ట్రములో పంచాయితీ పరిపాలనలో ప్రజలకు మనము ఎక్కువగా అధికారాలు ఇస్తున్నాము ఆదర్శవంతంగా మనము ముందుకు వెళ్లుతున్నాము అని అనుకొంటున్నప్పుడు ఆదామాషా పద్ధతిని ఎన్నికలు వెంటనే ఇచ్చట అమలుజరిపి ఆవిషయంలో కూడా ఆదర్శవంతముగా మనము ముందుకు ఎందుకు వెళ్ళకూడదని నేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను కనుక దానిని గురించి ఆలోచించాలని కోరుతున్నాను ఆలాగునే, పంచాయితీ నిర్మాణానికి 500 జనాభా ఉండాలా, వెయ్యి జనాభా ఉండాలా అన్నప్పుడు, 500 జనాభాకు, 500 రూ లు ఆదాయం వచ్చేటటువంటి దానికి ఒక పంచాయితీ ఏర్పడాలని అనుకొన్నాము అయితే వెయ్యి జనాభా ఉండాలనేటటువంటి సూచన కూడా వచ్చినదనుకోండి అసలు 500జనాభాకు ఉండాలనే సూచన రావడానికి కారణం, చాలా పెద్దపెద్ద గ్రామాలలో, వాటి hamlets మరీదూరంగా ఉంటే అక్కడ పంచాయితీ works జరగక అన్నీ main villageలలో జరుగుతూ ఉండడం వలన, hamlets కు అన్యాయం జరుగుతుంది గనుక hamlets కు కూడా న్యాయం చేయాలనే దృష్టితో 500 జనాభాను తీసుకొన్నాము ఇప్పుడు తెలిసిన విషయమేమంటే, సర్కారు ప్రాంతాలలో వెయ్యి జనాభా కలిగినటువంటి దానికి పంచాయితీ ఏర్పాటు చేయాలనే

టటువంటి సూచన పంపించినట్లుగా మాకు తెలుస్తూవున్నది తెలంగాణా ప్రాంతానికి 500 జనాభా కలిగినటువంటి ప్రాంతానికి పంచాయితీ ఏర్పాటుచేయాలని వున్నట్లుగా తెలుస్తున్నది కాని, సర్కారు ప్రాంతాలలో 300 జనాభాకును, తెలంగాణా ప్రాంతములో వెయ్యి జనాభాకును పంచాయితీలు ఏర్పాటు చేయడం సక్రమంగా ఉంటుంది కాబట్టి, ఆసూచన ఏమైన కారుమారు అయిందేమో అనుకొంటాను ఆ సూచన చేయడంలోగాని, ఉత్తరువులు పంపించడంలోగాని, ఆది కారుమారు అయిందేమో చూచి దానిని ప్రభుత్వము సరిచేయాలని విజ్ఞప్తిచేస్తున్నాను అలాగే న్యాయపంచాయితీ ఎన్నికలు ప్రత్యక్ష ఎన్నికల ద్వారా జరగాలనే సూచనఉన్నది దానికి మంత్రిగారు తమసమాధానములో చెప్పినది అంత సమర్థనీయంగాలేదు మనము కొత్తగా వీటిని ప్రవేశ పెడుతున్నాము కాబట్టి ప్రత్యక్ష ఎన్నికలు కాకుండా ఈ రూపములోపెట్టిచూద్దామని చెప్పారు మనము న్యాయపంచాయితీలకు ఇన్ని అధికారాలు ఇస్తున్నప్పుడు, ఆ ఎన్నికలు ప్రత్యక్ష ఎన్నికలద్వారా జరిపడమే సక్రమంగా ఉంటుం దని మనవి చేస్తున్నాను దేశ్‌పాండేగారు చెప్పుతూ, ఆ rules గాని ఏమిగాని లేవు, మరి ఇవి ఎట్లా జరుగుతాయని అన్నారు కాని మనము అన్నిటిని rules తో బంధించ లేము, వాళ్ళకు సరిఅయిన ఆలోచనాధోరణి ఉన్నప్పుడు, వారికి నిష్పక్షపాతమైన ఆలోచనాధోరణి ఉన్నప్పుడే వాటిని, సక్రమంగా అమలు జరుపగలుగుతాము అందుచేత, మొత్తము ప్రజాస్వామికమంతా కూడా తమకు నచ్చినటువంటి వ్యక్తిని ఎన్నిక జేసేదానికి వీలుగా ఉండేటట్లుగా చేసుకోవాలి దానికి ప్రత్యక్ష ఎన్నికలు ఎక్కువగా తోడ్పడతాయి కనుక ఈ ప్రత్యక్ష ఎన్నికల పద్ధతిని అమలుజరపాలని నేను అభిప్రాయపడుతున్నాను

తరువాత ఈ పంచాయితీలలో, voters list యొక్క serial number ను బట్టి నియోజకవర్గాలను విడదీయాలనే సూచన వచ్చించి ఆ serial number ను బట్టి అయితే, కొత్తగా చేరినటువంటి వాళ్ళ విషయంలో 1 వ నియోజకవర్గములోను, 2 వ నియోజకవర్గములోను ఉండేటటువంటి వ్యక్తి మరీ ఆఖరుకుపోయి అక్కడ తనకు సంబంధం లేనటువంటి మరొకచోట వోటు చేయవలసిన పరిస్థితి ఏర్పడవచ్చు అందు చేత serial numbers ఎట్టి కాకుండా ఇంటినంబరును దృష్టిలో పెట్టుకొన్నట్లయితే, ఆ వ్యక్తియొక్క Serial No ఎక్కడ వచ్చినప్పటికిని, ఆ voters list లో ఆ వ్యక్తి ఏయింటిలోని వ్యక్తో అర్థంఅవుతుంది అందుచేత ఇంటినంబరును ముఖ్యంగా దృష్టిలో పెట్టుకొని ఈ నియోజకవర్గాలను విడదీసేటప్పుడు, ఆది చూడవలెనని కోరుతున్నాను.

ఆలాగునసే, జమీందారీ, ఇనాందారీ, మెఖాసాదారీ ఈ పద్ధతులన్నీ రద్దు అయిన తరువాత, వాళ్ళక్రింద ఉండేటటువంటి markes ఇప్పుడు ప్రభుత్వము క్రిందికి వచ్చేశాయి వాటిని పంచాయితీకి ఇవ్వాలని మనమందరము అంగీకరిస్తు

న్నాము కాని వాటికి ఇవ్వవలసినటువంటి నష్టపరిహారం సమస్యపరిష్కారం కాక ముందే వీటినిపంచాయితీలకు అప్పజెప్పడమా?అనేటటువంటి ఒక వాదనరివిన్యూడిపార్ట్ మెంటునుంచి వస్తూఉన్నది ఆ నష్టపరిహారము విషయము ఎప్పుడో మనకు తోచినప్పుడు, వీలైనప్పుడు తేల్చవచ్చును ఈ లోపలనే ప్రభుత్వము ఏలాగు తమక్రింద వాటిని పెట్టుకొన్నది, గనుక ఆ అధికారము పంచాయితీలకే ఇచ్చి వాటిని పంచాయితీలకు అప్పగించాలని, నష్టపరిహారము సమస్యతో దీనిని ముడిపెట్టకూడదని తెలియజేస్తున్నాను ఈ works కు సంబంధించి, ఎస్టిమేట్సు, మెజర్ మెంట్స్ సమితుల చేతుల్లో పెట్టడంజరిగింది ఈ సమితులు తొందరగా తేల్చకుండ కాలయాపన చేయుట జరుగుతోంది మట్టిరోడ్డు వేసినప్పుడు తొందరగా చూడకపోతే వర్షమువచ్చిన తరువాత కొట్టుకపోవడం, తరువాత మెజర్ మెంట్సు తేలకపోవడం, ఇటువంటి చిక్కులు ఏర్పడుతున్నాయి ఆది తొందరగా మూడేట్లు ఇంత పైములో అని హద్దు ఏర్పాటుచేసి ఆలోపల కొలతలు మొదలైనవి జరిగేట్లు సూచనలు పంపాలని కోరుతున్నాను – మిగతాపనులు ఒక నెలరోజులలో తేల్చేట్లు హద్దు ఏర్పాటుచేయాలని సూచిస్తున్నాను

చెక్కులు సబ్-ట్రెజరీలో మార్పుకొంటూ రనేది అందరికీ తెలుసు. ట్రెజరీకి వెళ్లినప్పుడు అక్కడివారు డబ్బుకోసం ఆశపడి వెంటనే కేష్ ఇవ్వకుండ ఆలస్యం చేస్తూ మూడు నాలుగు రోజులు వరుసన తిప్పడంజరుగుతోంది లంచగొండితనం ఉన్నదనేది అందరూ వప్పుకుంటున్నారు ఇదివరకు ట్రెజరీపై అక్కడి తాసిల్దారుకు అజమాయిషీ అధికారం ఉండేది ఇప్పుడు ఆ అజమ్మాయిషీ లేక పోవటంవల్ల రోజుల తరబడి తిప్పటం జరుగుతోంది కనుక తొందరలో ట్రెజరీలో పనులు జరిగేట్లు instructions పంపాలి

Executive Officers ఉన్నారు ఇప్పుడు మ్యునిసిపాలిటీస్ బిల్లు వస్తోంది అందులో కమిషనరుని సెక్రెటరీగా ఏర్పాటు చేశారు అలాగే ఈ పంచాయితీ బిల్లు సెలెక్టు కమిటీలోకూడ, ఆయనను సెక్రెటరీగా ఉంచాలని సూచనలు వచ్చాయి Executive officer హోదా ఉండతూ సర్పంచ్ క్రింద ఉండేట్లు చేస్తామనిచెప్పారు అలాకాకుండా administrative control అంతా సర్పంచ్ కు ఉండేట్లు executive officer హోదా తగ్గించి సెక్రెటరీగా ఉండేట్లు చేయుటకు ప్రభుత్వం ఆలోచించాలని కోరుతున్నాను

గ్రామసభలు సంవత్సరానికి రెండుసార్లు ఏర్పాటు చేయాలని ఉన్నది చేయకపోతే ఏమిటి? అనేదిలేదు అ ప్రకారం చేయకపోతే పరిస్థితి దానికి disqualification గా ఈ బిల్లులో చేర్చాలని కోరుతున్నాను

శ్రీ యం రాంగోపాల్ రెడ్డి – అధ్యక్షా, ఒకానొక కృషి చేయాలని నిశ్చయించుకొన్నప్పుడు ఆ లక్ష్యాలను సాధించుకోదలచినప్పుడు ఒక శాసనం ఆవసరం ఆ లక్ష్య సిద్ధికోసం 223 పేజీలుగల బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టారు అయితే ఈ శాసనంలో మార్పులు కావాలని వాదించే వారున్నారు, వాదిస్తున్నారు,ఇకముందుకూడ వాదనలు ఉంటాయి శాసనం ప్రవేశపెట్టారు శాసనాన్ని సక్రమంగా అమలులో పెట్టుటకు ఎక్కువశ్రద్ధ తీసుకోవాలి ఈ శాసనం చేసేది గ్రామాలు అభివృద్ధి చెందా లనే ఉద్దేశంతోగాని కేవలం ఎన్నికలకోసం కాదు అయితే మనం సాధించదలచు కొన్న లక్ష్యాలు ఏమిటి ? అవి ఏవిధంగా సాధించాలనేది – ముఖ్యం గ్రూపు తత్వం మీద రాజకీయాలు నడుస్తున్నాయంటారు అది పెద్ద విషయంకాదు కాంగ్రెస్ వారు గ్రామ పంచాయితీ సర్పంచ్ లనుంచి జిల్లా పరిషత్తు వరకు అన్నీ స్వాధీనపరచు కొన్నా ఏమీ ఇబ్బందిలేదు కాని ఒకటే ఇబ్బంది మేము కాంక్షించే లక్ష్యాలను సాధించకపోతే చింతలేదు కాంగ్రెసు ఎలక్షను మేనిఫెస్టోలో ఉదహరించిన ఏపనులు చేస్తామని ప్రతినిత్యం మంత్రులు వాగ్దానాలు చేస్తూ స్టేటు మెంట్సు ఇస్తున్నారో, ఆ మేరకైనా పనులు జరిగితే సంతోషం ప్రతిపక్షాలుకోరే లక్ష్యాలు ప్రతిపక్షాలు అధి కారంలోకి వచ్చినప్పుడు సాధించబడగలవు ఇప్పుడు కాంగ్రెసుచెప్పే మాటలు జరుగు చున్నవా, లేదా అనే పరిశీలించాలి రెండు బ్లాకులను ఒకటిగా మార్చాలని మంత్రి గారు అంటున్నారు రెండు మూడు కలిపి పెద్ద బ్లాక్సు ఏర్పాటు చేయాలనే ఉద్దేశం ఉన్నది హైపవర్ కమిటీ పెట్టారు My feeling is that it will simply spell disaster ఇప్పుడు 60 వేల జనాభావున్న బ్లాక్సు మేనేజ్ చేయలేక పోతున్నాము; క్లాస్ రూములో 60 మందికంటె ఎక్కువ విద్యార్థులుండకూడదని వాదిస్తున్నాము ఎక్కువమంది ఉంటే టీచర్సు తగుశ్రద్ధ చూపలేక పోతున్నారనే భయంతో క్లాసులో విద్యార్థుల సంఖ్య 60 కి పరిమితంచేశాము If the Blocks are too big, they will become unwieldy సక్రమంగా పనిజరుగదు అధికార వికేంద్రకరణను scrap చేసి పాతపద్ధతికి పోతేనేమంచిది కనుక గ్రామపంచాయితీరాజ్ స్థాపన చేసి సాధించేలక్ష్యాలు ఏమిటోగుర్తించాలి గ్రామాలలో మంచినీరు సరఫరా ముఖ్యమైనది గ్రామానికి గ్రామానికి రోడ్సుఉండాలి. దోమలు, ఈగలు, ఉండ కూడదు ఇవన్నీ కాంగ్రెసు ఆశయాలే కాంగ్రెసు ఎన్నికలలో అన్నమాటలకే విలువ ఇక్కడపోతే ప్రజలకు నాయకత్వంమీద విశ్వాసం సన్నగిల్లిపోతుంది నెహ్రూగారి దేశంలో సంజీవరెడ్డి ప్రదేశంలో ఈవిధంగా గవర్నమెంటు వాగ్దానాలమీద నమ్మకం పోతుంటే, నాయకులమీదనే విశ్వాసం సడలితే, దేశంలో ఇకమిగిలేది ఏమున్నది? కనుక నాయకులు చెప్పినది తు చ. తప్పకుండ ఆచరణలో పెట్టాలి. ఉద్దేశాల కన్న పనిచేసేవారు చాలముఖ్యం మహాత్మాగాంధి గ్రామరాజ్యంకావాలని, పంచా యితీరాజ్ కావాలని, గ్రామ అభివృద్ధికావాలని ఆశించారు గాంధీజీ కాంక్షమూర్తి

ఈ మంత్రి గారు కూడా శాంత స్వభావుడే వారిని తిలకించిన ఉత్సాహము వస్తుంది. డాక్టరు రోగికి మందు ఇవ్వవలసిన తరుణంలో ఆ రోగికి మంచిమాటలు చేప్పి ఇస్తే రోగం తొందరగా నయం అవుతుంది అదేవిధంగా మంచిపని చేస్తున్నామని ఆగ్రహానికి లోనుఐతే ఆపని సాధించటం కష్టం కనుక ఆగ్రహాన్ని మంత్రి గారు అణగ దొక్కుట మంచిది మనం పెట్టుకొన్న లక్ష్యాలు ఏమిటి? ఆహార ధాన్యాలు 6 శాతం పెంచాలని నిర్ణయించు కున్నాము మూడవ ప్రణాళిక పూర్తి కావడానికి 2½ సంవత్సరాలు మాత్రమే మిగిలింది 80 లక్షల టన్నులు పండిస్తున్నాము, 1కోటి టన్నుల మేరకు ఉత్పత్తి పెరగాలంటున్నాము పాల ఉత్పత్తి మూడింతలు పెరగాలన్నాము యింకా ఎప్పుడు పెరగాలి ? కోడిగుడ్లు ప్రతిమనిషికి సంవత్సరానికి 6 మాత్రమే లభ్యమౌతున్నాయి ఇతరదేశాలలో ఒక్కొక్క మనిషికి సంవత్సరానికి 360 గుడ్లు అందుబాటులో ఉన్నవి కూరగాయలు ప్రతిమనిషికి 10 oz ప్రతినిత్యం కావలిస్తే వున్నవిఇచ్చేది 3 oz కూడా దొరకటంలేదు ప్రతిగ్రామానికి మంచినీరు, రోడ్లు కావాలంటున్నాము అయితే గ్రామాలకు ఎంత ఖర్చు ఆవుతున్నదోచూడాలి పైకము నీరువలె ఖర్చుఅవుతోంది పోయిన పదిసంవత్సరాలలో 27 కోట్ల రూపాయలు 26 వేల గ్రామాలమీద ఖర్చుపెట్టారు ఆంధ్ర ప్రదేశ్‌లో 26 వేల గ్రామాలు, 20 వేల పంచాయితీలు, 450 బ్లాక్సు, 20 జిల్లా పరిషత్తులు ఉన్నవి 10 సంవత్సరాలలో 27 కోట్లు ఖర్చుపెట్టామంటే ప్రతిగ్రామానికి కనీసం లక్షరూపాయలు ఖర్చుపెట్టాము కాని అక్కడచూస్తే లక్షరూపాయల పనికనబడుట లేదు ఈరూపాయలు ఏమైనట్లు ? కొద్దోగొప్పో తప్పక అభివృద్ధి జరిగింది కాలంబరిగిన కొద్ది అభివృద్ధి తనంతటదే జరుగుతుంది ఆ 27కోట్ల రూపాయల ఖర్చులో గ్రామాలకు 10 కోట్లు 5 కోట్ల ఖర్చు ఫలితం అందలేదు అది విచారకరమయిన విషయం. ఈమంత్రిగారున్నా, ఇంకొక మంత్రిగారున్నా అది వేరేవిషయం ఆక్కడనుంచి ఇక్కడవరకు ఒకటే పార్టీ, ఒకటే గవర్నమెంటు, ఎవరు తప్పుచేసినా ప్రభుత్వం బాధ్యతవహించాలి మూడవ పంచవర్ష ప్రణాళికలో ఒక్కొక్క గ్రామానికి ఒక లక్షరూపాయలు ఖర్చు పెట్టనిశ్చయించి ప్లానులు వేశారు కాని ఎక్కడ లక్ష రూపాయల మేరకు అభివృద్ధి కనబడింది? మూడవ పంచవర్ష ప్రణాళిక కాలంలో 805 కోట్ల రూపాయలు ఖర్చు అంచనా వేశారు అనగా ఒక నియోజక వర్గానికి ఒక కోటి రూపాయలన్నమాట మనం ఎన్ని రూపాయలు ఖర్చుపెట్టితే అంత అభివృద్ధి కనపడాలి గ్లాసులో ఎంతనీరు పోస్తే అంతనీరు మీదికి రావాలి అదికూడ సమానంగా మీదికి రావాలి. అలా జరుగుటలేదు ఇసుకలో పోసిన నీరులా మన ధనం అదృశ్యమౌతువ్వది ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉన్నట్లున్నది తాబేలు నడకలా నడుస్తోంది. రెండు శాతం ఉత్పత్తి పెరిగింది, రెండు శాతం జనాభా పెరిగింది, అందువల్ల దారిద్ర్యం పెరగలేదని సంతృప్తిపడుట సరైదికాదు దారిద్ర్యం తగ్గించు

టకు ప్రయత్నం జరుగుటలేదు, వ్యత్యాసాలు తగ్గించటానికి ప్రయత్నం జరుగుటలేదు అభూతం ఎక్కువైపోతుంది ఎంత ఖర్చుచేస్తే అంతా అభివృద్ధి జరగాలి అంత సత్ఫలితం రావాలి ఎకానమీ ఎక్కడాలేదు "ఎకానమీ" అనిచెప్పి మే నేజర్స్‌ను S E Cs ను తీసివేయాలని ఆలోచిస్తున్నారు ఏనుగులు వెళ్ళిపోతుంటే చూసి దోమలను వేటాడినట్లు ఉన్నది ఈ డిట్రించ్‌మెంట్, యీ బ్లాకుల ఎమల్గమేషన్ ఇవన్నీ ఒకసారి తెచ్చి ఇదంతా కలగూరగంపగా చేయకుండా ఇప్పుడున్నవర్థతి అట్లాగేవుంచి, ఇంకా సమర్థవంతంగా పని జరిగేటట్లు చూడాలి గ్రామాలలో రైతులకు విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు సరిగా సరఫరా అయ్యేటట్లు చూడాలా లేదా? అన్నది చూడాలి మంగలికత్తి డాక్టర్‌కిచ్చి ఆపరేషన్ చేయమన్నట్లు, ఏదో పాత కాలపు నాగలి రైతుకిచ్చి భూమి దున్ని ఎక్కువ పంట పండించమంటే సాధ్యంకాదు ఆప్పటికన్నా ఇప్పుడు జనాభా రెట్టింపు అయింది ఇంకో 30 ఏళ్ళలో యీ జనాభా ఇప్పటికంటే రెట్టింపు కాగలదు కాబట్టి పెరుగుతున్న జనాభా కనుగుణంగా మనం శ్రమచేసి అభివృద్ధి సాధించకపోతే మన పథకాలు, ప్లాను పూర్తిగా వ్యర్థమవుతుందని చెబుతున్నాను కాబట్టి ప్రభుత్వం ఇప్పుడున్న ఆర్గనైజేషన్ సెటప్ మార్చే విషయంలోకి పోవద్దని నేను కోరుతూ విరమిస్తున్నాను

శ్రీ బి హెచ్. నాగభూషణరావు – అధ్యక్షా, ప్రణాళికా మంత్రిగారు ప్రవేశపెట్టిన పంచాయితీ బిల్లును కొంతవరకు సమర్థిస్తూ కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను మంత్రిగారు వాటిపై విచారణ చేస్తారని ఆశిస్తున్నాను ఈ ప్రజాస్వామ్యంలో యీ గ్రామ పంచాయితీల బిల్లుయొక్క ప్రాముఖ్యత ఎంత ఉన్నదో అందరికీ తెలిసిన విషయమే గ్రామ పంచాయితీరాజ్యం ఏర్పాటు కావాలనే ఉద్దేశం, అభిప్రాయం, మన కాన్‌స్టిట్యూషన్‌లోకూడ చేర్చబడింది ఆ ఉద్దేశ్యాన్ని యీ నాడు మనం సాధించుకొంటున్నాము దానిలో యీనాడు పీలైనంతవరకు ప్రజాస్వామ్య సూత్రాలను ప్రవేశపెట్టాలని చూస్తున్నాము కాని గ్రామపంచాయితీ ఏర్పడటంతో ప్రతి గ్రామంలో "డ్యూయల్" ప్రభుత్వం ఏర్పడుతున్న సంగతి మంత్రిగారికి కూడా తెలుసు గ్రామాలలో ఒక వైపు రివెన్యూ పరిపాలన ఉంటుంది, ఇంకోవైపు పంచాయితీ పరిపాలన ఉంటుంది ఈ రెండింటి మధ్య కోఆర్డినేషనుకు ఈ బిల్లులో కొంత ప్రయత్నం జరుపబడింది కాని అది ఇంకా తీవ్రతరం చేయబడాలి పంచాయితీ సభ్యులు, పటేల్ పట్వారీలు, కలిసి గ్రామ పరిపాలన చేసే అవకాశాన్ని మరింత ఎక్కువగా కల్పిస్తూ, అందుకు తగుమార్పులు చేసే విషయంపై మంత్రిగారు గట్టిగా ఆలోచిస్తే బాగుంటుంది పట్వారీ, పోలీసు పటేల్ ఎక్స్ ఆఫిషియో మెంబర్స్‌గా గాని, కో-ఆప్టెడ్ మెంబర్స్‌గా కాని పంచాయితీ సభలలో ఉంటే అదికొంత సత్ఫలితాలనిస్తుందని ఆశిస్తున్నాను గ్రామపంచాయితీ ప్రెసిడెంట్, న్యాయ పంచాయితీ ప్రెసిడెంట్ ఎలెక్టెడ్ మెంబర్స్ నుండి ఎన్నుకొనే దానికన్నా – వారికి "డైరెక్ట

ఎన్నిక" జరిపితే మన ప్రజాస్వామ్య అభివృద్ధికి గాని, వారు ప్రజలయొక్క కష్ట నష్టము లను ఆలకించడానికి గాని, ఎక్కువ అవకాశం ఉంటుంది అని మనవిజేస్తున్నాను లేక పోతే పంచాయతీ మెంబర్స్‌గా ఎన్నుకోబడిన ఆ 5గురి యొక్క లేదా 7గురి యొక్క లేక 9మ్మిదిమంది యొక్క అభిప్రాయమే ఆ పంచాయతీ అభిప్రాయంగా నూచించ బడుతుంది అది ప్రజలయొక్క అభిప్రాయంగా నూచించబడే అవకాశం ఇప్పుడున్న ఎలక్షన్సువల్ల కనుబడదు కాబట్టి యీ క్రింది లెవెల్‌లో - పంచాయితీలలో డైరెక్ట్ ఎలెక్షన్సుపద్ధతి ప్రవేశపెడితే పంచాయితీరాజ్యంలో ఇంకా సత్ఫలితాలు అందుతాయని నేను ఆశిస్తున్నాను గ్రామాలలో ఎవరూ కూడా గ్రామపంచాయతీ అనుమతి లేనిదే నివేశన స్థలాలు అమ్మకూడదని ఈ బిల్లులో ఒక షరతుపెట్టారు - కక్షలు, పార్టీ రాజకీయాలు ఉన్న గ్రామాలలో యీ షరతువల్ల - ఆ పంచాయితీలలోని ప్రజలకు కొన్ని యిబ్బందులు కలుగుతాయి ఇటీవల ఒక గ్రామంలో ఒక వ్యక్తి తనకు చెందిన నివేశన స్థలాన్ని అమ్ముకోటానికి ప్రయత్నం చేసినపుడు ఆ గ్రామ పంచాయితీ అధ్యక్షుడు ఆ స్థలం ప్రజల ఉపయోగానికి కావాలని, పబ్లిక్ వర్క్సుకి కావాలని చెప్పి, అమ్మటానికి వీలులేకుండా ఆటంక పెట్టటం జరిగింది ఇప్పుడు ఈ బిల్లులో గ్రామపంచాయితీ అధ్యక్షులకు యీ విషయంలో ఇంకా విస్తృతాధికారాలు కలుగ జేస్తున్నాము పంచాయితీ అధ్యక్షులు ఎవరయినా తమ స్వంతఆస్థి అమ్ముకొంటున్నప్పటికీ ఆటంక పరిచేఅవకాశాలు ఉన్నాయి. వారికి అటువంటి అధికారాలు తగ్గిస్తే బాగుంటుందని నూచిస్తున్నాను కన్సీలియేషన్ బోర్డులో ఇద్దరిద్దరు ఉండాలని ఏదైతే నూచన ఇవ్వబడిందో అది సరిగానే ఉంది. అది ఆచరణలో పెట్టించమని కోరుతున్నాను లేడీస్ రిప్రజెంటేషన్ ఒకరికన్నా హెచ్చు ఉండటంవల్ల యిబ్బంది ఉంటుంది లేడీస్ యిద్దరు కూడ మెంబర్సుగా రావచ్చును అన్నారు - అందువల్ల కోరమ్ నిర్వహించటంలో కొంత యిబ్బంది ఉంటుంది కాబట్టి లేడీస్ రిప్రజెంటేషను ఒకరిని (5గురు సభ్యులుగల పంచాయతీలో అయినా, 9మందిగల పంచాయితీలో అయినా) ఉంచితే బాగుంటుంది వోటర్స్ లిస్టు (ఎలక్షన్సు) చివరి క్షణంలో తయారు చేస్తే దానివల్ల ఎలెక్షన్సులో పాల్గొనే సభ్యులకు, ఇతరులకు కూడా చాలా ఇన్ కన్వీనియన్సుగా ఉంటుంది కాబట్టి ఎలెక్షన్సుకు పది రోజులు పూర్వమే యీ ఓటర్స్‌లిస్టు తయారుచేసే పద్ధతి ఏర్పాటుచేస్తే సక్రమంగా ఉంటుంది దానిని గురించి విచారించాలని కోరుతున్నాను నోకాన్ఫిడెన్సుమోషను విషయంలో 2/3rd మెజారిటీ ఉండాలని పేర్కొనబడింది అది చాలా ఎక్కువని అనిపిస్తున్నది ఈ పార్టీ రాజకీయాలలో 2/3rd మెజారిటీ రావడం చాలా కష్టము గ్రామాలలో శాంతి ఉండాలన్నా, పరిపాలన చక్కగా చేయబడాలన్నా - సింపుల్ మెజారిటీతో నో-కాన్ఫిడెన్సు మోషను పాస్ చేసే అవకాశం ఇచ్చినట్లయితే - అది చాలా మంచి ఫలితాల నిస్తుందని నేను మనవి చేస్తున్నాను పంచాయితీలలో హైకు కూలీలకు రిప్రజెంటేషను ఒకటి ఉంటే బాగుంటుంది స్త్రీలకు ఎట్లాగైతే రిప్రజెంటేషన్ ఇస్తు

న్నామో అదే పద్ధతిలో గైతుకూలీ సంఘాలనుండి రిప్రజెంటేషను గ్రామ లెవెల్‌లో యిస్తే బీదప్రజల పరిస్థితులు గమనించడానికి, పంచాయితీలనుండి పెట్టటానికి, వారి ఆర్థిక, సాంఘిక పరిస్థితులు విచారించడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది కాబట్టి ఈ కొత్త బిల్లులో అందుకు అవసరమైన ప్రొవిజన్ రూపొందిస్తే బాగుంటుందని మనవిజేస్తున్నాను హరిజనులకు నివాసస్థలాలు ఏర్పాటు చేయటానికి గ్రామ పంచాయితీలకు అధికారం ఉన్నా, సమితియొక్క పర్మిషన్ లేనిదే జిల్లాపరిషత్తువారు హరిజనులకు ఇళ్ళస్థలాలు ఇవ్వటంలేదు అలా కాక గ్రామ పంచాయితీ ప్రెసిడెంటు చేసిన రికమెండేషను జిల్లా పరిషత్ వారు అంగీకరించేటట్లుగా చేస్తే గ్రామాలలో ఈ అభివృద్ధి తొందరగా జరుగుతుంది లేకపోతే సమితి ప్రెసిడెంటు ఆపంచాయితీ ప్రెసిడెంటుకు వ్యతిరేకంగాఉంటే రాజకీయ అభిప్రాయాలుకలవకపోతే-వారిద్దరు ఒకే పార్టీవారు కాకపోతే-అటువంటి పంచాయతీలలోని హరిజనులకు ఇళ్ళస్థలాల సౌకర్యాలు ఎక్కువగా లభించటంలేదు హరిజనులకు ఇచ్చే సబ్సిడీలు, సౌకర్యాలు-అవి పంచాయతీలనుండి డైరెక్టుగా జిల్లా పరిషత్‌లకు పోయేటట్లు చేయాలని, జిల్లాపరిషత్ లెవెల్‌లో అవి విచారించి, సౌకర్యాలు హరిజనులకు కలిగేటట్లు చేయాలని కోరుతున్నాను ఇందుకు అవసరమైన మార్పులు ఈ బిల్లులో తీసుకురావాలని కోరుతున్నాను తెలంగాణాలోగాని, ఆంధ్రలోగాని-మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో-500 జనాభా ఉన్న (అంతకన్నా తక్కువ ఉన్నవాటికి కాకుండా) ప్రతి గ్రామానికీ పంచాయితీ ఏర్పాటు చేసినట్లయితే మనది మంచి ప్రజాస్వామ్యం అనిపించుకొంటుంది

Profession tax ప్రతి పల్లెటూరులో వసూలు చేయవచ్చునని మనం ఈ బిల్లులో పేర్కొన్నాము ఈ profession tax నెలకు 20, 30 రూపాయలు సంపాదించుకునే వాళ్ళదగ్గర కూడ వసూలు చేయవలెనా? Minimum income అనేది ఏర్పాటు చేయాలి లేదా యింత maximum income ఉంటే వసూలు చేయాలని చెప్పినట్లయితే బాగుండేది అదిలేకుండా profession tax అని అన్నాము 10, 15 రూపాయలు ఆదాయం ఉన్నవాళ్ళమీద మనం tax వసూలు చేసినట్లయితే అన్యాయం చేసిన వాళ్ళం అవుతాము ఆ maximum fix చేస్తే బాగా ఉంటుందని నా సలహా క్లాజ్స్ పెద్దవి చేయాలనే వాదన ఉన్నది అది సమర్థనీయమైనదికాదు మనం decentralization method ఉపయోగిస్తున్నాము అధికారం చాలావరకు పెంచి కొద్ది కొద్ది areas లో పరిపాలన యివ్వాలని అనుకొన్నాము అటువంటి చిన్న చిన్న సమితులు ఉన్నట్లయితే సౌకర్యాలు ఎక్కువగా ఉంటాయని ఆ పద్ధతి ఆచరణలో పెట్టాలని మనవి చేస్తున్నాను పన్నులు కట్టకపోయినట్లయితే నష్టపరిహారం చెల్లించాలి అయితే యిది వాళ్ళమీద ఎట్లా వేయాలి? ప్రతి గ్రామ పంచాయితీ ప్రెసిడెంట్ పంచాయితీ సమితి ప్రెసిడెంట్స్‌కు ఒక target fix చేసి, ఆ సంవత్సరం ఆ డబ్బు ఖర్చుపెట్టి కార్యక్రమాలు చేయకపోయినట్లయితే ఆ అధికారుల వద్దగాని ఆ పంచాయితీయొక్క-

elected members వద్దగాని కొంత రుసుము తీసుకొనే పద్ధతి ఏర్పాటు చేసినట్లయితే వాళ్ళు ఆ target తప్పకుండా ఖర్చుపెట్టి lapse కాకుండా గ్రామాలలో అభివృద్ధి చేయడానికి వాళ్ళకు అవకాశం ఉంటుంది Tax యివ్వకపోయినట్లయితే మనం ఏ విధంగా నష్టపరిహారం తీసుకుంటామో అదేవిధంగా పని చేయకపోతే వాళ్ళ దగ్గర కూడ నష్టపరిహారం తీసుకున్నట్లయితే గ్రామ పంచాయితీలు అభివృద్ధికి వస్తాయని మనవి చేస్తూ ఈ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను

శ్రీ వై పాపిరెడ్డి (నల్లమడ) అధ్యక్షా, ఈ బిల్లులో ఓటర్లు Secret ballot ద్వారా మెంబర్లను ఎన్నుకొనడం హర్షించదగిన విషయం అలాగే President ను కూడ ఓటర్లు నేరుగా ఎన్నుకొని ఉంటే చాల బాగుండేది బిల్లులో చాల లోటుపాట్లు కన్పిస్తున్నవి ఈనాడు పంచాయితీలలో చాల కక్షలు ఉన్నాయి చాల మంది పెత్తందారులు ఈ కక్షలలో పాల్గొని గ్రామాభివృద్ధికి ఆటకం కలిగిస్తున్నారు పంచాయితీలో కక్షలు మాన్పి అభివృద్ధి కార్యక్రమాలు చేయించడానికిగాను క్రొత్త B D O లను గాని లేదా పంచాయితీ అధికారులను గాని వినియోగించి గ్రామాలలో కక్షలు పోగొట్టి గ్రామాభివృద్ధికి పాటుపడేటట్లు చేస్తారని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను పన్నుల వసూళ్ళలో executive officer, bill collectors ను పెట్టి ఆ పంచాయితీ ఆ డబ్బును చాల దుబారా ఖర్చులు చేస్తున్నారు అని అర్థం అవుతున్నది పంచాయితీలను వాటిమానాన అవి అభివృద్ధి కాకుండా ప్రభుత్వం చాల దుబారా ఖర్చులు చేయిస్తున్నట్లు అర్థం అవుతున్నది గ్రామంలో రు 400 లు, రు 500 లు బీదవాళ్ళ దగ్గర రూపాయి అర్ధరూపాయి వసూలుచేసి జమ కట్టిన పంచాయితీ డబ్బును, మెంబరు పేరిట కొంత, revenue inspector కు కొంత, audit ఖర్చులకు కొంత, ఎన్నిక ఖర్చులకు కొంత ఈ విధంగా మొత్తం రు 400 లు, రు 500 లు ఖర్చు అయిపోతే బీద ప్రజలకు, ఓటర్లకు ఏమి సమాధానం చెప్పాలో ఆ ప్రెసిడెంటుకు అర్థం కాని సమస్యగా పరిణమిస్తోంది ఈ పంచాయితీలలో ప్రభుత్వం కర్యం పుచ్చుకొని ఆదంతా ఖర్చు పెట్టకుండా వాటంతకు అవి అభివృద్ధి అయ్యేమార్గం ఆలోచిస్తారని కోరుతున్నాను జిల్లా బోర్డులు ఉన్నప్పుడు ప్రాథమిక విద్య చాల అధ్వాన్నంగా ఉన్నది ఈనాడు సమితుల ఆధీనం అయిన తరువాత ప్రాథమిక విద్య కొంత మెరుగు అయింది స్థానికంగా ఉండే పంచాయితీ కూడ ఆ ప్రాథమిక విద్యపైన కొంత అధికారం ఉపయోగించి ప్రతి సంవత్సరం కొంత grant రూపంగానో bonus రూపంగానో చక్కగా విద్యచెప్పిన ఉపాధ్యాయులకు యిచ్చే ఏర్పాటు ఈ బిల్లులో చేయాలని నేను కోరుతున్నాను Minor irrigation repairs విషయంలో గ్రామాలలో చాల చిన్న చిన్న కార్యక్రమాలు మురిగిపోతున్నాయి చిన్నకాలవ repair చేయించుటకు రు 100 లు, రు 200 లు ఖర్చు పెట్టాల్సివచ్చినా ప్రభుత్వంకొరకు ఎదురు చూడ

కుండా పంచాయితీని సమావేశపరిచి లేదా ఆయకట్టుదారులను సమావేశపరచి నిర్బంధంగా కొంతడబ్బు వసూలుచేసి కాలవలు, చిన్న చిన్న minor irrigation repairs చేయడానికి president కు అధికారం యివ్వాలని కోరుతున్నాను గ్రామాలలో నీరా అంగళ్ళు వేలంపెట్టారు ఇవి పెత్తందార్ల చేతికి పోయినాయి ఒక్కొక్కరు రు 4000, 5000 దినిలో లాభం సంపాదిస్తున్నారు నీరా అంగళ్ళు పంచాయితీకి అప్పజెప్పినట్లయితే అభివృద్ధి కనుగునేమో బాగా ఆలోచించి నీరా అంగళ్ళను, కల్లుకు ఉపయోగించే చెట్లను పంచాయితీకి అప్పజెప్పాలని కోరుతున్నాను గ్రామ కంరాలలో గ్రామ నిట్రపు జాగాలను గ్రామ ఉద్యోగులు, ఫిర్కా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు రు 100, రు 80, రు 50 లకు అమ్మి ఆ గ్రామ బీదలకు అన్యాయం చేస్తున్నారు అలాకాకుండా పంచాయితీ ప్రెసిడెంటుకే అధికారాలు యిచ్చి బీదలకు ఉచితంగా యివ్వడం గాని లేదా వాటిని వేలంపెట్టి ఆ డబ్బును పంచాయితీకి జమ కట్టడానికి గాని అవకాశం కలిగించాలని కోరుతున్నాను ఒక గ్రామ సరిహద్దులలోగల జలాధారం మరో గ్రామం సరిహద్దులలోకి ప్రవేశించినప్పుడు మొదటిగ్రామ సరిహద్దే ఆ ఆక్రమణలో ఉన్నటువంటి నీటిలోవున్న చేపల వేలం పెడుతున్నది ఇది మరొక పంచాయితీకి నష్టం అవుతున్నది కాబట్టి ఆ యా గ్రామ సరిహద్దులలోగల జలాధారాలనుండి వచ్చు వరంబడిని ఆ గ్రామమే అనుభవించేట్లు చట్టంలో రూపొందించాలని కోరుతున్నాను ప్రతి నెల ఒక తారీఖు నిర్ణయించి ఆ తేదీకి తప్పనిసరిగా పంచాయితీబోర్డు ప్రెసిడెంటు సమావేశానికి హాజరుకావాలి ఆ దినం పంచాయితీ ఆఫీసరుకూడ ఆ సమావేశానికి హాజరు కావలెనని ఉండడం సబబేమోనని నా ఆలోచన చాలా పంచాయితీలలో president not ce పంపక, సంతకాలు పెట్టించుకొని పోవడం పంచాయితీ ప్రెసిడెంటుకు వాడుక అయింది కాబట్టి ఒక తేదీ నిర్ణయించడం, ఆ బాధ్యత పంచాయితీ ప్రెసిడెంటుమీద కాకుండా ఆ మెంబర్లమీదనే ఉంటుంది కాబట్టి ఆ విధానం ఏర్పాటుచేస్తే బాగుంటుందని నా ఆలోచన ఓటర్ల మహాసభలు 6 మాసాల కొకతూరి జరపడానికి ఈ బిల్లులో ఏర్పాటు చేశారు ఓటర్ల మహాసభలు జరపడమే కాకుండా ప్రతి సంవత్సరం జమాఖర్చులు కరపత్రంద్వారా ప్రకటించటం మంచిది కరపత్రమే కాకుండా జిల్లా level లో గాని సమితి level లో గాని పంచాయితీ జమాఖర్చులు పుస్తకరూపంగా ప్రకటించి ప్రతి పంచాయితీకి పంపించడం మంచిది ఈ విషయం ఈ బిల్లులో చేయాలని కోరుతూ నేను యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ యన్ వెంకటరావు (పూర్ణూర్) – అధ్యక్షా, లోగడ ఉన్నటువంటి పంచాయితీలను మార్చి నూతనమైన మార్పులతో పంచాయితీ బిల్లు ప్రవేశపెట్టబడింది. న్యాయపంచాయితీ, గ్రామసభ అనేటటువంటి వ్యవస్థలను కూడ మనం గ్రామాలలో జొప్పించడం జరిగింది అయితే అధికార వికేంద్రీకరణతో కూడిన పంచాయితీ రాజ్యంలో ఒక భాగంగా పంచాయితీ చట్టం ఉన్నదా అంటే పూర్తిగా ఉన్నదని

అనడానికి వీలులేదు ఏ పంచాయితీ యూనిట్‌ను చూచినా ఆ గ్రామస్థులకు ఆ పంచాయితీ బోర్డుకు సరైనటువంటి ఆదాయం పొందుపరచబడ్డదా, ప్రభుత్వ సౌకర్యం ఏమైనా ఉన్నదా అని ఆలోచిస్తే - మొత్తంమీద కొంతవరకు ఇంకా ప్రభుత్వ సౌకర్యం ఉండడం,ఆదాయాలు సరిగా లేకపోవడం గ్రామస్థులకు సరైనటువంటి అధికారాలు లేకపోవడం ఉన్నాయి ఆలోపాలు ఉన్నప్పటికీ మొత్తంమీద మంచిమార్పులతో వచ్చిన ఈ బిల్లును తీసుకువచ్చిన మంత్రిగారిని, Select Committee ని కూడ హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను Voters list divide చేసి constituencies గా ఉంచాలనే దానివల్ల కొన్ని లోపాలు తగ్గుతాయి అయితే notification dateతోనే ఈ voters list finalise చేయడంమంచిదని నేను అనుకొంటున్నాను Nomination date అయితే copy దొంకకపోవడం, ఎప్పుడు ప్రకటిస్తారు ఎక్కడ ప్రకటిస్తారు అనే యిబ్బంది లేకుండా notification date నే voters list ప్రకటించడం మంచిది ఏమనిషిఅయినా తనపేరు enrol కాకపోయినా, తీసివేసినప్పుడు పొరపాటున చూడకపోయినా, క్రొత్త voters listలో పేరు లేనప్పుడు 10రూపాయలు feeకట్టి contest చేయడానికి మాత్రం అధికారం యిచ్చి enrole చేసుకోవడానికి అవకాశం యిచ్చి బిల్లులో సవరణ చేసినట్లయితే బాగా ఉంటుంది Voting right యిస్తే 100 పేర్లు చేర్చటానికి ప్రయత్నాలు చేస్తారు కనుక contest చేయడానికి అధికారం ఉంటే మాత్రం అది తప్పకుండా ఉపయోగపడుతుందని నేను అనుకుంటున్నాను

Di qualification of a candidate లో పంచాయితీకి వ్యతిరేకంగా గాని, ఆమకూలంగాగాని పనిచేసిన లాయరు వుంటే వారు సభ్యుడుగా పోటీచేయ కూడదన్నారు ఎందువలన ఈవిధంగా అంటున్నారో నాకు అర్థం కావడం లేదు Disqualification of a Member లో ఆవిధంగా అనవచ్చును గాని, disqualification of a candidateలో యిది వుండనక్కరలేదు దాని ప్రకారం పంచాయతీకి ఆయన కంటెస్టు చేయదలచుకుంటే చాలారోజులకు ముందునుండి prepare కావలయును నన్నమాట. తను అంతకు ముందు ఏకేసులోనయినా హాజరు అయ్యాడో లేదో చూసుకొని ఆయాకేసులలో తనులేనని కోర్టువారినుండి సర్టిఫికేట్ పొందాలి అంటే దానిలో ఎంత ట్రిపరేషన్ ఉందో తాము యోచించండి ఒక్కొక్కప్పుడు కంటెస్టు చేయడం చివరి క్షణంలో నిశ్చయమవుతూ ఉంటుంది. మిత్రులెవరయినా వచ్చి 'నువ్వు తప్పకుండా కంటెస్టు చేయాలి' అని బలవంతం చేస్తే ఆకను సిద్ధమైనా ఈనిబంధన అందుకు అభ్యంతరకరంగా తయారవుతుంది మొబగుగా ఉండి పంచాయితీకి వ్యతిరేకంగా గాని, అనుకూలంగాగాని కోర్టుకు వెళ్లకూడ దనవచ్చునుగాని disqualification of a candidate లో దీనిని పొందుపరచటం న్యాయం కాదని మనవి చేస్తున్నాను

ఇంక రిజర్వేషన్ ఆఫ్ సీట్సు విషయమున్నది స్త్రీలకు రెండు సీట్లు వుండాలనే విషయం నేను కూడా ఒప్పుకుంటాను అయితే ప్రత్యేకంగా ఒక వార్డులో అని

కాకుండా రొటేషన్ ప్రకారం నియమిస్తే బాగుంటుంది ఒకసారి 1, 4 వార్డులలోను, రెండవసారి 2, 6 వార్డులలోను, మరొకసారి మరొక నంబరు వార్డులలోను రొటేషన్ ప్రకారం వారికి అవకాశం యిస్తే బాగుంటుంది

సీక్రెట్ బాలెట్ ఉండడం మంచిది ఆ బేలెట్ పేపర్‌పై పేర్లే కాకుండా వీలయినట్లయితే ఫొటోలను కూడా అచ్చువేయించినట్లయితే ఆ ఫోటోల ప్రక్కన వారు సులభంగా మార్కు చేయడానికి వీలవుతుంది ఈ సలహాను కూడా ప్రభుత్వం ఆమోదిస్తుందని ఆశిస్తున్నాను ఎలక్షన్ పెటిషన్ ప్రొసీడింగ్సును ఏకోర్టు కూడా ఆపకూడదని యాక్టులో ఒక సూత్రం పెట్టాము అది ఒక్క కోర్టుకేకాకుండా ప్రభుత్వం కూడా యింజక్షన్ ఏమీ యివ్వ కూడదనే నిబంధన పెడితే మంచిదని మనవి జేస్తున్నాను

'Disqualification of a voter' క్రింద ఏ ఓటరు ఆయినా disqualify చేసినట్లు చెబితే, దానిపై ఆ పంచాయితీగాని, కమిషనర్ గాని డైరెక్టు చేస్తే ఆ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డిస్ట్రిక్టు మునిసిఫ్‌కి అప్లయ్ చేసి కనుక్కోవాలని ఉన్నది కాని అక్కడి పంచాయితీగాని, కమిషనర్ గాని ఆ వోటర్‌ను డైరెక్టు చేయడానికి రెఫ్యూజ్ చేసినట్లయితే అప్పుడు తనేంచేయాలి? అయితే ఆ పంచాయితీ మెజారిటీతో ఆ disqualified person ను ఉంచుకోవాలని తాపత్రయ పడినట్లయితే ఏకారణము చేతనయినా కమిషనర్ డైరెక్షన్ యివ్వక పోయినట్లయితే, 15 రోజులలో దానిపై ఒక నిర్ణయం కాకపోయినట్లయితే మునిసిఫ్ కోర్టులో రిప్రజెంట్ చేసుకొనడానికి అవకాశం ఇవ్వాలి సాధారణ ఎన్నికలలోపాల్గొనే వోటరయొక్క సంగతి నాకు తెలియదుగాని, యిక్కడమాత్రం ఆ విధమైన అవకాశాన్ని యివ్వడం అవసరమని మనవి చేస్తున్నాను

రిజల్యూషన్స్ అమలు జరపడం విషయంలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రెస్పాన్సిబుల్ అన్నారు ఒకప్రక్కన 25 వ సెక్షనులో యీ రిజల్యూషన్స్ అమలు జరపడంలో ప్రెసిడెంటు సర్ పంచ్‌కు పరిసాలనాధికారం ఉన్నదని చెబుతున్నారు మరొక ప్రక్కన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆ రిజల్యూషన్స్ అమలు జరిపే సందర్భంలో అధికారాలకో మితిమీరి చేస్తున్నారా లేక చేయవలసివచ్చిందా అనే విషయంవుంది ఆలాగే human loss గాని property loss గాని జరిగితే ఆయన కమిషనర్‌కి రిఫర్ చేయవచ్చునన్నారు అయితే వాటిపై నిర్ణయాలకు సంవత్సరముల తరబడి పట్టడం, వాటి అతీగతీ తెలీకుండా పోవడం, చివరకు వాటి ప్రయోజనంకూడా లేకుండాపోవడం జరుగుతూవుంటుంది అందువలన ఏదైతే అధ్యక్షునికి administrative control ఇవ్వమని చెబుతున్నారో అది చట్టవిరుద్ధంగా ఉన్నదని మనవి చేస్తున్నాను

రిజల్యూషన్సు కనుక అమలు జరిపినట్లయితే పంచాయతీకి నష్టం వస్తుందని తలచి ప్రెసిడెంటు ఎగ్జిక్యూటివ్ అధారిటీకి రిఫర్ చేయడం, 'చాలా ప్రమాదకరమయిన నష్టం సంభవిస్తుందని ఎగ్జిక్యూటివు ఆఫీసరు కూడా అనుకుంటే కమిషనర్ కుగాని, యింకొక ఎగ్జిక్యూటివ్ అధారిటీకి గాని రిఫర్ చేస్తే ఆయన 15 రోజులలోపల ఒక డెసిషన్ యివ్వడం మంచిది. లేకపోయినట్లయితే అనేక కారణాల వల్ల, అనేక ముఖ్యమయిన జల్యూషన్సు అమలు జరపబడకుండా పోవటం, ఈ లోపల పంచాయతీ బోర్డు రద్దు అయిపోయి కొత్త ఎన్నికలు రావడం దానివల్ల ఆ రిజల్యూషన్స్ యొక్క ఎఫెక్ట్సే పోవడం ఒకగుతుంది అందువలన యిందుకు అవసరమైన క్లాజులను యిందులో చేర్చ వలసిందిగా కోరుతున్నాను ఆ తర్వాతి యిప్పుడు రిమూవల్ అఫ్ సర్ పంచ్, మెంబర్ ఉప సర్ పంచ్ -యివన్నీ కమిషనరు చేతిలో వున్నవి తహసీల్ దారుకో, D P Osకో ఈ అధికారం ఇవ్వడమో లేక రాష్ట్రం మొత్తంమీద ట్రిబ్యూనల్స్ ఏర్పాటుచెసి వీరు ఎవరయినా తప్పుచేశారనుకుంటే వారి ద్వారా విచారించి వార్న్ చేసి వారిని తొలగించే పద్ధతి ఉండాలి తప్ప ప్రభుత్వమే డైరెక్టుగా వారిని తొలగించే పద్ధతి తమ చేతిలో పెట్టుకొనడం మంచిది కాదేమో ఆలోచించమని, అందు కవసరమయిన విధంగా దీనిని మాన్పుచేయమని కోరుతున్నాను ఇంక నో-కాన్ఫిడెన్సు మోషను విషయమున్నది 2/3 వంతు మెజారిటీ కావాలన్నారు 2/3వంతు మెజారిటీ లేక కనీసం మెజారిటీ కూడా లేకుండా అనేక పంచాయితీ బోర్డులు ఆ టర్మ్ను అలాగే పోనిస్తూ ఆతీగతీ లేకుండా, ఆడ్మినిస్ట్రేషన్ ఏమీజరగకుండా వుండడంవలన పంచాయతీలలో డెడ్ లాక్ ఏర్పడుతున్నది మెజారిటీతో గనుక నో-కాన్ఫిడెన్సు మోషన్ పాస్ అయితే రోజూ యిలాంటివి వస్తాయనుకుంటున్నారేమో ఎన్నిక అయిన తర్వాత సంవత్సరానికి ఒక సారి తప్ప తీసుకురాకూడదంటున్నాం దీనివల్ల అరాచకం వస్తుందేమోనని భయపడ వలసిన అవసరమేమీ లేదు మెజారిటీతో నో-కాన్ఫిడెన్సు మోషన్ పాస్ చేసుకొనే అవకాశం యిస్తే పరిపాలనలో డెడ్ లాక్ ఏర్పడకుండా వుంటుంది సరియైన పద్ధతిలో పరిపాలన జరగటానికి అవకాశమంటుంది Recall power కూడా గ్రామస్థులకు ఇస్తే మంచిది ఆది ఒకవేళ ఏ పరిస్థితులలోనైనా యివ్వలేకపోతే మెజారిటీతో నేనో కాన్ఫి డెన్సు మోషన్ పాస్ చేయాలని వుంచండి ఆది కూడా సాధ్యం కాదనుకుంటే కనీసం బడ్జెట్ పాస్ చేయనప్పుడైనా స్పెసిఫిక్ గా యీ పంచాయతీబోర్డు ప్రెసిడెంటు, ఈ ఉప సర్ పంచ్ మీద నాకు విశ్వాసంలేదు' అని ఒక పార్టీ తీర్మానం చేస్తే ఆ తీర్మానం ప్రకారం - ఆ ప్రెసిడెంటును, ఉప సర్ పంచ్ను రిమూవ్ చేయడానికి ప్రభుత్వం దీనిలో సవరణచేస్తే దీనివల్లనైనా పరిపాలనలో డెడ్ లాక్ లేకుండా పోతుంది అలా చేసినట్లయితే మంచి మార్పు చేసినట్లు అవుతుందని మనవిచేస్తున్నాను

మూడు మీటింగులకు గనుక హాజరు కాకపోతే disqualify అవుతారన్నారు ఆర్డెంటు మీటింగులకు గనుక హాజరు అయితే అది మీటింగుకు హాజరు అయినట్లుగా

భావించేట్లు సవరణ చేయడం మంచిదని చెబుతున్నాను ఇక యీ మీటింగులయొక్క ప్రొసీడింగ్సు సక్రమంగా రికార్డు చేయబడాలి అక్కడ ఎక్కువ చదువుకోని వాళ్ళు వుంటారు వారికి చక్కగా విషయాలు అర్థంఅయ్యే నిమిత్తం ఆప్రొసీడింగ్సు చక్కగా రికార్డు కావాలి మరో ముఖ్య విషయం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు పనిఉన్నదని సెలవు పెట్టి మీటింగు జరగకుండా చేసే పద్ధతి కూడా యిందులో ఉన్నది అలా కాకుండా కోరినప్పుడు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, డివిజనల్ పంచాయితీ ఆఫీసర్, డిప్యూటీ డివిజనల్ పంచాయితీ ఆఫీసర్, సమితి ఎక్స్టెన్షన్ ఆఫీసరు, వీరు మీటింగుకు హాజరయి ఆ ప్రొసీడింగ్సు విట్నెస్ చేసే అవకాశం ఉండాలి

గ్రామసభలు ఉన్నాయి వీటికి చాలా స్వల్పమైన అధికారాలు యిచ్చారు మిత్రులు చెప్పారు గ్రామసభ మీటింగు ఏర్పాటుచేస్తే ఆ సమావేశం తగాదాలు, కోట్లాటలతో అంతం కావచ్చునని కనుక యీ గ్రామసభ మీటింగులను పంచాయితీ సమితి అధ్యక్షులతో ప్రిసైడ్ చేయిస్తే బాగుంటుందేమో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను ఎందుకంటే పంచాయితీ సమితికి, గ్రామసభకి ఎక్కడా link ఉన్నట్లు కనబడడంలేదు అందువలన పంచాయితీ సమితి ప్రెసిడెంటుతో consult చేసి ఆ మీటింగులయొక్క dates fix up చేస్తే బాగుంటుంది వారు నచ్చజెప్పలేని విషయాలను పంచాయితీ సమితి అధ్యక్షులు అక్కడవుండి చెప్పడానికి అవకాశ ముంటుంది అంతగా అవసరమైతే వారు పోలీసుయొక్క సహాయాన్నికూడా తీసుకొన వచ్చును అలాగే స్పెషల్ టాక్సులు ఏవైనా విధించవలసి వచ్చినప్పుడు గ్రామసభ యొక్క ఆమోదంకూడా ఉండాలని యిందులో ఏర్పాటుచేస్తే బాగుంటుంది ఆ ప్రెసిడెంటు చేసేపనులు గ్రామంయొక్క అభివృద్ధికి తోడ్పడేవిధంగా ఉన్నాయో, అందుకు డబ్బు యివ్వవచ్చునా అనేవిషయం వారుకూడా ఆలోచించడానికి అవకాశ ముంటుంది. అంతేగాక దీనివలన పంచాయితీ సమితికి, వీటికిమధ్య ఒక link ఏర్పడు తుంది వారు పూరికేవుండడం గాకుండా పరిపాలనలో పాల్గొనడానికి అవకాశం కలుగుతుంది అంతేగాక స్పెషల్ టాక్సులవల్ల వారు ఎంత డబ్బునయితే సంపాదిస్తారో అంత ప్రభుత్వంకూడా యిస్తుంది గ్రామంలో అభివృద్ధి పనులు జరిపే నిమిత్తం అని చెబితే దానివలన వారికి incentive ఉంటుందని, ఉత్సాహంగా పనులు చేసుకొన డానికి అవకాశం ఉంటుందని, దీనిని యిందులో ఏర్పాటుచేసే విషయం ఆలోచించ వలసిందిగా కోరుతున్నాను

చెంపరరీ చైర్మన్ —రేపు సాయంత్రం 3 గంటలకు తిరిగి సమావేశ మవు దాము

1-30 p m **The House then adjourned till Three of the clock on Wednesday, the 20th November 1963.**